


సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com
# అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 03 సంచిక : 292 , పేజిలు : 12, వెల రూ. 5/- గురువారం - 18 - డిసెంబర్ - 2025

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD
CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA

## తిరుమల శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్ల విడుదల

మార్చి నెల శ్రీవారి ఆర్జిత సేవల టికెట్లు 18న విడుదల

ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ వరకు నమోదుకు అవకాశం




22న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ టికెట్ల జారీ

ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు 24న అందుబాటులోకి

అదే రోజున తిరుమల, తిరుపతి గదుల కోటా విడుదల

## న్యాయం గెలిచింది..
## మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి: ఖర్గే




- గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీని అపఖ్యాతిపాలుచేయడానికే ఈ కేసు నమోదు చేశారు
- బీజేపీ ప్రభుత్వం పీఎంఎల్ఏ (మనీ లాండరింగ్ నిరోధక చట్టం)ను ఆయుధంగా మార్చుకుని రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తోంది

## ఢిల్లీ వాయు కాలుష్యం..
## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




. ఢిల్లీలో వాయు కాలుష్యానికి ట్రాఫిక్ సమస్య కూడా ప్రధాన కారణమని కోర్టు తెలిపింది

రాజధాని ప్రాంతంలో ఉన్న తొమ్మిది టోల్‌ప్లాజాలను వేరే చోటుకు మార్చాలని

ఎన్‌హెచ్‌ఏఐకు నోటీసులు జారీ




### ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత
## పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

- ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారు
- అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు
- మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించి విచారణ పూర్తి

హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ తీర్పు వెలువరించారు. తెల్లం వెంకట్రావు, మిగతా..2లో




## తయారీ రంగంపై దృష్టి పెట్టాలి

- కేంద్రానికి రాహుల్ కీలక సూచన
- టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారు
- భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉంది
- డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది

న్యూఢిల్లీ: జర్మనీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన బిజీబిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మ్యూనిచ్‌లోని బీఎండబ్ల్యూ ప్లాంట్‌ను రాహుల్ గాంధీ సందర్శించారు. అందులోని తాజా మోడల్ కార్లు, మిగతా..2లో

# హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేయండి..

### 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించాం

- హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలి
- దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయి
- ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉంది



హైదరాబాద్: హైదరాబాద్‌కు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశమయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను పార్లమెంట్ లోని ఆయన ఛాంబర్ లో కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు ఐఐఎం మంజూరు చేయాలని కోరారు. మిగతా..2లో

# ప్రజాధనం దోపిడీ

### అడ్డాగా మారిన కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్?







కాకినాడ:అరుణ ప్రభ: ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ జిజిహెచ్ ప్రస్తుతం కొందరు కాంట్రాక్టర్లు – అధికారుల అక్రమ సంపాదనకు అడ్డాగా మారిందా? అన్న అనుమానాలు బలపడుతున్నాయి. సెక్యూరిటీ సబ్‌కాంట్రాక్టు వ్యవహారంలో నెలలుగా జరుగుతున్న పరిణామాలు, ఇది కేవలం పరిపాలనా వైఫల్యం కాదని, పద్ధతి ప్రకారమైన అవినీతి వ్యవస్థేనని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత దశాబ్దకాలంగా స్థానిక రాజకీయ పలుకుబడిని ఆధారంగా చేసుకుని శానిటేషన్, సెక్యూరిటీ పనులపై పట్టు సాధించిన ఓ శానిటేషన్ కాంట్రాక్టర్, ప్రస్తుతం నిబంధనలను ఉల్లంఘిస్తూ సెక్యూరిటీ సబ్‌కాంట్రాక్టును దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత లక్ష్యంగా టెండర్లు పిలిచి అర్హులైన ఏజెన్సీలకు పనులు అప్పగించినప్పటికీ, ఆ ప్రక్రియను నిర్వీర్యం చేయడానికి తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. టెండర్ నిబంధనల్లో స్పష్టంగా “సబ్‌కాంట్రాక్టులు నిషేధం”

అని పేర్కొన్నప్పటికీ, శానిటేషన్ కాంట్రాక్టులో మాత్రం యథేచ్ఛగా సబ్‌కాంట్రాక్టర్లను పెట్టి పనులు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుండటంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు నిబంధనల ప్రకారమే పనిచేస్తున్న కొత్త సెక్యూరిటీ ఏజెన్సీపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. సెక్యూరిటీ సిబ్బందిలో తగాదాలు రెచ్చగొట్టడం, రాజకీయ ఒత్తిళ్లు సృష్టించడం, చివరకు హాస్పిటల్‌లోని ఓ ఉన్నతాధికారిని ముందు పెట్టి ఏజెన్సీని బెదిరించడమే కాకుండా పనుల నుంచి తప్పించేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే సదరు ఏజెన్సీ వెనక్కి తగ్గకపోవడంతో, అవినీతి వ్యవహారం బహిరంగంగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒక ఉన్నతాధికారికి భారీ మొత్తంలో ముడుపులు, విలాసవంతమైన కారు, దానికి సంబంధించిన నెలవారీ బ్యాంకు వాయిదాల చెల్లింపులుఇవన్నీ సెక్యూరిటీ కాంట్రాక్టును అక్రమంగా దక్కించుకునేందుకు చెల్లిస్తున్న ధరలేనన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రజాధనంతో నడిచే ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఆరోపణలు వెల్లువెత్తడం తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఈ అధికారిపై ఇప్పటికే మంత్రి స్థాయి వరకు ఫిర్యాదులు వెళ్లి మందలింపులు జరిగినప్పటికీ, వ్యవహారశైలిలో మార్పు కనిపించకపోవడం వెనుక పైస్థాయి ఆశీర్వాదాలున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు స్వలాభాల కోసం వ్యవస్థను బందీగా మార్చడం ఇక సహించబోమని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్, ఏసీబీతో పాటు రాష్ట్ర స్థాయి స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా సమగ్ర విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన కాంట్రాక్టర్లు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు, పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేదంటే ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీసే మరో ఉదాహరణగా నిలుస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

## శీతాకాల విడిది కోసం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



హైదరాబాద్: శీతాకాలం విడిది కోసం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేటలోని ఎయిర్‌ఫోర్స్ శిక్షణ కేంద్రానికి ప్రత్యేక విమానం ద్వారా చేరుకున్న ఆమెకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క తదితరులు స్వాగతం పలికారు. 18న నిలయంలో విశ్రాంతి తీసుకుంటారు. 19న రామోజీ ఫిల్మ్‌సిటీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు హాజరవుతారు. 20న గచ్చిబౌలిలో బ్రహ్మకుమారీస్ శాంతిసరోవర్ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో పాల్గొంటారు. 21న నిలయంలో నిర్వహించే పౌరుల భేటీ, ఎట్ హోమ్‌లో పాల్గొంటారు. 22న సాయంత్రం ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు.

### భద్రతా ఏర్పాట్లు

రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డిసెంబర్ 17 నుంచి 22 వరకు పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముఖ్యంగా హకీంపేట, బోలారం, అల్వాల్, తిరుమలగిరి, కార్ఖానా ప్రాంతాల్లో వాహనాల డైవర్షన్ ఉండనుంది. కాగా, డిసెంబర్19 ఉదయం 11.00 గంటలకు జరగనున్న ఆల్ ఇండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించనున్నారు.






సమాజ హితం - మా అభిమతం www.arunaprabha.com
అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక



# రుషికొండ ప్యాలెస్‌పై రూ.500 కోట్లు వృధా చేశారు

అమరావతి: రాష్ట్రంలో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో నిర్మించే వైద్య కళాశాలలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటాయని, వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారంటూ వస్తున్న విమర్శలలో ఎలాంటి వాస్తవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో ప్రారంభమైన ఐదవ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పీపీపీ విధానంపై పూర్తి స్థాయి స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన వైద్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. "పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే కొనసాగుతాయి. వాటి నిర్వహణ, నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది. ఈ కళాశాలల్లో 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవల కింద చికిత్స అందుతుంది. సీట్లు కూడా పెరిగాయి. కేంద్ర ప్రభుత్వం సైతం అనేక ప్రాజెక్టులను పీపీపీ పద్ధతిలోనే చేపడుతోంది. రోడ్లను పీపీపీ ద్వారా నిర్మిస్తే అవి ప్రైవేటు వ్యక్తులవి అయిపోతాయా? కేవలం విమర్శల కోసం మాట్లాడితే భయపడేది లేదు. వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉంది" అని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు విమర్శించారు. "రూ.500 కోట్లతో రుషికొండలో ప్యాలెస్ నిర్మించి ప్రజాధనాన్ని వృధా చేశారు. ఆ డబ్బుతో రెండు అత్యాధునిక మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయ్యేది. ఇప్పుడు ఆ ప్యాలెస్ నిర్వహణ ప్రభుత్వానికి పెను భారంగా మారింది. గత ప్రభుత్వంలో జీతాలు కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితులు ఉండేవి. 13 నుంచి 14 శాతం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అనవసరపు ఖర్చులతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేశారు" అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో ఆ అప్పులను రీ-షెడ్యూల్ చేస్తోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు నిర్మిస్తున్నామని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలైన 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "పేదలకు ఆర్థికంగా అండగా నిలవాలనే లక్ష్యంతోనే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను ప్రతినెలా ఒకటో తేదీనే అందిస్తున్నాం. 'తల్లికి వందనం' ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ లబ్ధి చేకూరుస్తున్నాం. 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు రెండు విడతల్లో రూ.14 వేలు అందించాం. దీపం-2.0, స్త్రీశక్తి పథకాలతో పాటు మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేశాం. డ్వాక్రా, మెప్మా సంఘాలను అనుసంధానం చేసి మహిళలను బలోపేతం చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపట్టి అందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నాం" అని ఆయన వివరించారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలని, ప్రజలకు ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో వైద్యారోగ్యం అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

అమరావతి: కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

# హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేయండి..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. ఈ మేరకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తో పార్లమెంట్ లోని ఆయన ఛాంబర్ లో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో, 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్ కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్ కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపరుస్తుందని సీఎం వివరించారు. మరోవైపు తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రికి తెలిపారు.

## ఐదుగురు ఎమ్మెల్యేల అనర్హత

# పిటిషన్లను తోసిపుచ్చిన స్పీకర్

మొదటి పేజి తరువాయి

తెల్లం వెంకట్రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, గూడెం మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టి వేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు ఆధారాలు చూపలేకపోయారని తీర్పులో పేర్కొన్నారు. అనర్హత వేటుకు తగిన ఆధారాలు లేవని, సాంకేతికంగా ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నట్టు స్పష్టం చేశారు. మొత్తం 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలు చేయగా.. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరిపై దాఖలైన పిటిషన్లకు సంబంధించిన విచారణ ఇంకా పూర్తి కాలేదు. అనర్హత పిటిషన్లపై సభాపతి త్వరగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 19న మరోమారు విచారణ జరగనుంది. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి చేసిన సభాపతి.. ఐదుగురికి సంబంధించిన తీర్పు ఇచ్చారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్‌కు సంబంధించిన గురువారం తీర్పు వెలువడనుంది.

# ఇథియోపియాలో 'వందేమాతరం'..

15 ఏళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటిస్తున్న భారత ప్రధానికి గౌరవ సూచకంగా ఇథియోపియా గాయకులు భారత జాతీయ గీతం 'వందేమాతరం' ఆలపించారు. ఈ అద్భుత ప్రదర్శనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇథియోపియా ప్రధాని అబీ అహ్మద్.. ప్రధాని మోదీ గౌరవార్థం ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక గాయకులు 'వందేమాతరం' గీతాన్ని ఎంతో శ్రావ్యంగా ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. తమ దేశానికి వచ్చిన భారత ప్రధానికి ఈ విధంగా స్వాగతం పలికారు. ఈ పరిణామంతో పులకించిపోయిన ప్రధాని మోదీ.. గాయకుల ప్రదర్శనను చప్పట్లతో అభినందించారు. భారతదేశానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతరం గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో విదేశీ గడ్డపై ఈ గీతాన్ని ఆలపించడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ అరుదైన ఘట్టం ఇరు దేశాల మధ్య సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలిచింది.

## ఒక్క క్యాన్సర్ కణం వున్నా కూడా పసిగట్టే టెక్నాలజీ..

# అందుబాటులోకి కొత్త బ్లడ్ టెస్ట్

ఢిల్లీ: ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణలో యూకే పరిశోధకులు ఒక విప్లవాత్మక ముందడుగు వేశారు. కేవలం రక్త పరీక్ష ద్వారా క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించే ఒక సరికొత్త విధానాన్ని అభివృద్ధి చేశారు. ఈ టెక్నాలజీ క్యాన్సర్ కణాలను ముందుగానే పసిగట్టి, రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు మార్గం సుగమం అవుతుంది. యూనివర్సిటీ హాస్పిటల్స్ ఆఫ్ నార్త్ మిడ్‌లాండ్స్ , కీలే, లాఫ్‌బరో యూనివర్సిటీలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేపట్టారు. వీరు "ఫోరియర్ ట్రాన్స్‌ఫార్మ్ ఇన్‌ఫ్రారెడ్ మైక్రోస్కోపీ" అనే టెక్నిక్‌ను ఉపయోగించి రక్తంలో ఒక్క క్యాన్సర్ కణం వున్నా కూడా దానిని విజయవంతంగా గుర్తించారు. రక్తంలో తిరుగుతూ ఉండే క్యాన్సర్ కణాలను (సర్క్యులేటింగ్ ట్యూమర్ సెల్స్ -) ఈ పద్ధతి పసిగడుతుంది. ఈ కణాలు కణితి నుంచి విడిపోయి రక్తంలో ప్రయాణిస్తూ ఇతర భాగాలకు వ్యాధిని వ్యాపింపజేస్తాయి. ఈ టెక్నాలజీలో రక్త నమూనాపై శక్తిమంతమైన ఇన్‌ఫ్రారెడ్ కిరణాలను ప్రసరింపజేస్తారు. క్యాన్సర్ కణాలు ఈ కాంతిని ప్రత్యేకమైన రీతిలో గ్రహిస్తాయి. దీనివల్ల వాటికంటూ ఒక "కెమికల్ ఫింగర్‌ప్రింట్" ఏర్పడుతుంది. కంప్యూటర్ విశ్లేషణ ద్వారా ఈ ఫింగర్‌ప్రింట్‌ను గుర్తించి రక్తంలో క్యాన్సర్ కణాల ఉనికిని నిర్ధారిస్తారు. ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పోలిస్తే ఇది చాలా సులభం, వేగవంతమైనది, ఖర్చు కూడా తక్కువ. "ఈ విధానం వల్ల రోగులకు క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం, వారికి తగ్గట్టుగా చికిత్స అందించడం సాధ్యమవుతుంది. భవిష్యత్తులో ఈ టెక్నిక్‌ను ఊపిరితిత్తుల క్యాన్సర్‌కే కాకుండా ఇతర రకాల క్యాన్సర్ల నిర్ధారణకు కూడా విస్తరించే అవకాశం ఉంది" అని పరిశోధన బృందానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ జోసెప్ సులే-సుసో తెలిపారు. ఈ పరిశోధన వివరాలు "అప్లైడ్ స్పెక్ట్రోస్కోపీ" జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం మరిన్ని క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, ఈ పరీక్షను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని పరిశోధకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఇథియోపియా అత్యున్నత పురస్కారం

# అందుకున్న తొలి ప్రపంచ నేతగా మోదీ

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. ఆఫ్రికా దేశమైన ఇథియోపియా అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను ఆయనకు ప్రదానం చేసింది. మంగళవారం అడ్డిస్ అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఇథియోపియా ప్రధాని అబే అహ్మద్ అలీ చేతుల మీదుగా మోదీ ఈ అవార్డును అందుకున్నారు. భారత్-ఇథియోపియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన విశేష కృషికి, ప్రపంచ నేతగా ఆయన దార్శనిక నాయకత్వానికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందించినట్లు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్న తొలి ప్రపంచ దేశాధినేత లేదా ప్రభుత్వాధినేత ప్రధాని మోదీ కావడం విశేషం. ఈ గౌరవాన్ని తాను 140 కోట్ల మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. "ప్రపంచంలోని పురాతన నాగరికతలలో ఒకటైన ఇథియోపియా నుంచి ఈ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉంది. ఈ గౌరవాన్ని 140 కోట్ల మంది భారత ప్రజలకు అంకితం చేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. స్నేహితుడు, సోదరుడు అయిన ప్రధాని అబే అహ్మద్ ఆహ్వానం మేరకు తాను ఇథియోపియా పర్యటనకు వచ్చానని మోదీ గుర్తు చేసుకున్నారు. ఈ పర్యటన సందర్భంగా భారత్-ఇథియోపియా ద్వైపాక్షిక సంబంధాలను 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుతున్నట్లు ఇరు దేశాలు ప్రకటించాయి. వందేళ్లకు పైగా భారతీయ ఉపాధ్యాయులు ఇథియోపియా అభివృద్ధిలో భాగమయ్యారని, ఇరు దేశాల మధ్య బలమైన బంధానికి విద్య పునాది వేసిందని మోదీ అన్నారు. కాగా, ప్రధాని మోదీకి లభించిన 28వ అత్యున్నత విదేశీ పురస్కారం ఇది.

## మరో 7 దేశాలపై అమెరికా పూర్తి నిషేధం..

# జాబితాలో పాలస్తీనియన్లు

ఢిల్లీ: అమెరికా తన ప్రయాణ ఆంక్షల జాబితాను మరింత విస్తరించింది. జాతీయ భద్రత, వీసా నిబంధనల ఉల్లంఘనలను కారణంగా చూపుతూ మరో 7 దేశాలతో పాటు, పాలస్తీనియన్లపై పూర్తిస్థాయి ప్రయాణ నిషేధం విధించింది. మరో 15 దేశాలపై పాక్షిక ఆంక్షలు విధిస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం కీలక ప్రకటనపై సంతకం చేశారు. ఈ కొత్త నిబంధనలు జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ తాజా నిర్ణయంతో అమెరికా ప్రయాణ ఆంక్షలు విధించిన దేశాల సంఖ్య మొత్తం 39కి చేరింది. కొత్తగా పూర్తి నిషేధం ఎదుర్కొంటున్న దేశాల్లో బుర్కినా ఫాసో, మాలి, నైగర్, దక్షిణ సూడాన్, సిరియా ఉన్నాయి. వీటితో పాటు పాలస్తీనా అథారిటీ జారీ చేసిన ప్రయాణ పత్రాలు ఉన్నవారిని కూడా ఈ జాబితాలో చేర్చారు. గతంలో పాక్షిక ఆంక్షలు ఎదుర్కొన్న లావోస్, సియెర్రా లియోన్‌లపై ఇప్పుడు పూర్తి నిషేధం విధించారు. ఇటీవల వాషింగ్టన్ డీసీలో ఇద్దరు నేషనల్ గార్డ్ సభ్యులను ఆఫ్ఘన్ జాతీయుడు హత్య చేయడం, సిరియాలో ఇస్లామిక్ స్టేట్ జరిపిన దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు, ఒక పౌర ఉద్యోగి మరణించడం వంటి ఘటనల నేపథ్యంలో ట్రంప్ సర్కార్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వలస విధానాలను కఠినతరం చేయాలనే తమ వాదనకు ఈ ఘటనలు బలం చేకూర్చాయని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఇక పాక్షిక ఆంక్షలు విధించిన 15 దేశాల జాబితాలో అంగోలా, నైజీరియా, సెనగల్, టాంజానియా, జింబాబ్వే వంటి దేశాలు ఉన్నాయి. క్రియాశీల ఉగ్రవాద ముప్పు, అంతర్గత ఘర్షణలు, వీసా గడువు ముగిసినా దేశం విడిచి వెళ్లని వారి సంఖ్య ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైట్‌హౌస్ ఒక ప్రకటనలో వెల్లడించింది. అయితే, ఇప్పటికే చట్టబద్ధంగా అమెరికాలో నివసిస్తున్న వారికి, వీసాలు కలిగి ఉన్నవారికి, దౌత్యవేత్తలకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంటుందని స్పష్టం చేసింది.

# పాలనలో ఇక 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్'..

అమరావతి: రాష్ట్ర పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు 'స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' అనే సరికొత్త విధానాన్ని అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' తరహాలోనే ఈ విధానం ఉంటుందని, ప్రభుత్వ పాలనకు జిల్లా కలెక్టర్లే బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలోని సచివాలయంలో ఇవాళ జరిగిన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారుల పనితీరుకు ఇకపై ఇదే కొలమానం అవుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను (గ్రీవెన్సులు) త్వరితగతిన పరిష్కరించి, ఆ వివరాలను పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచాలని ఆదేశించారు. ప్రజల్లో ప్రభుత్వం పట్ల సంతృప్తి స్థాయిని పెంచాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని సీఎం అన్నారు. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, యువత వంటి అన్ని వర్గాలకు మేలు చేయడం ద్వారా ప్రభుత్వానికి సానుకూలత వస్తుందన్నారు. పాలనలో ప్రజాప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని, వారి సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. ఒక జిల్లాలో అమలవుతున్న ఉత్తమ విధానాలను (బెస్ట్ ప్రాక్టీసెస్) ఇతర జిల్లాల్లోనూ అమలు చేయాలన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పది సూత్రాలను పటిష్టంగా అమలు చేసి 15 శాతం వృద్ధి రేటు సాధనలో భాగస్వాములు కావాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు.

# సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం తేదీలో మార్పు

హైదరాబాద్: తెలంగాణలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం వాయిదా పడింది. తొలుత కొత్త సర్పంచ్ లు ఈ నెల 20న బాధ్యతలు చేపడతారని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, ఆ రోజు ముహూర్తం బాగాలేదని కొత్త సర్పంచ్ లు విజ్ఞప్తి చేయడంతో ప్రమాణ స్వీకారాన్ని ఈ నెల 22కు మార్చింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22న నూతన సర్పంచులు పదవీ బాధ్యతలు స్వీకరిస్తారని పేర్కొంది.

ముగిసిన మూడో విడత పోలింగ్..

తెలంగాణ మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. మొత్తంగా 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయగా.. 394 పంచాయతీలు, 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ప్రస్తుతం 3,752 గ్రామ పంచాయతీలకు, 28,410 వార్డులకు పోలింగ్ పూర్తయింది. మరికాసేపట్లో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రానికి ఫలితాలు వెలువడనున్నాయి. తుది విడతలో సర్పంచ్ పదవులకు 12,652 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 75,725 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## న్యాయం గెలిచింది..

# మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి: ఖర్గే

ఢిల్లీ: నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన ఈసీఐఆర్‌ను కోర్టు స్వీకరించడానికి నిరాకరించడం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల ముఖంపై 'చెంపపెట్టు' వంటిదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని, హోంమంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీలోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ నేతలతో కలిసి ఖర్గే మాట్లాడారు. ఈ కేసులో న్యాయం గెలిచిందని, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని సీబీఐ, ఈడీ వంటి సంస్థలను దుర్వినియోగం చేయరాదన్న పాఠం మోదీ-షాలకు నేర్పిందని ఆయన అన్నారు. గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీని అపఖ్యాతిపాలుచేయడానికే ఈ కేసు నమోదు చేశారని ఖర్గే ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వం పీఎంఎల్‌ఏ (మనీ లాండరింగ్ నిరోధక చట్టం)ను ఆయుధంగా మార్చుకుని రాజకీయ ప్రత్యర్థులపై ప్రయోగిస్తోందని ఖర్గే విమర్శించారు. ఈడీ భయపెట్టడం ద్వారా ఎంపీలను బీజేపీలోకి లాగడం, రాష్ట్రాల్లో ప్రభుత్వాల ఏర్పాటు జరగడం దేశం చూసిందని ఆయన అన్నారు. రాజకీయంగా ఈ పోరాటాన్ని ఎలా కొనసాగిస్తారన్న ప్రశ్నకు స్పందిస్తూ, 'వీధి నుంచి పార్లమెంట్ వరకూ ప్రతి వేదికపై ప్రభుత్వాన్ని బట్టబయలు చేస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పు వివరాలను కాంగ్రెస్ సీనియర్ ఎంపీ, సుప్రీంకోర్టు న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ వివరించారు. 'శబ్దం కంటే చట్టమే బలంగా మాట్లాడింది' అంటూ వ్యాఖ్యానించిన ఆయన, ఈ కేసు మాటల్లో పెద్దది కానీ ఆధారాల్లో శూన్యమని అన్నారు. 'అతి శబ్దం, ఆర్భాటం తప్ప అంతర్గతంగా ఏమీలేని వ్యవహారమిది' అని వ్యాఖ్యానించారు. 2014 నుంచి 2021 వరకు సీబీఐ, ఈడీ ఫైళ్లలోనే ప్రైవేట్ ఫిర్యాదుదారు సుబ్రహ్మణ్య స్వామి ఫిర్యాదులో పూర్వాపర నేరం (ప్రెడికేట్ ఆఫెన్స్) లేదని స్పష్టమైన నోట్లు ఉన్నాయని సింఘ్వీ వెల్లడించారు. అయినప్పటికీ, 2021 జూన్‌లో పైస్థాయి ఆదేశాలతో ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసిందని, కోర్టు ఇప్పుడు ఆ దశలోనే కేసును స్వీకరించడానికి నిరాకరించిందని చెప్పారు. ఈసీఐఆర్ ఎవరి ఆదేశాలతో నమోదైందో అందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు

# తయారీ రంగంపై దృష్టి పెట్టాలి

మొదటి పేజి తరువాయి

అందులోని తాజా మోడల్ కార్లు, ఎలక్ట్రిక్ బైక్‌లు.. ఎం సీరిస్, బీఎండబ్ల్యూ ఐఎస్3, రూల్స్ రాయిస్ తదితర వాహనాలను ఆయన పరిశీలించారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తయారీ రంగంపై దృష్టి పెట్టాలంటూ కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. దేశంలో చిరు వ్యాపారులను పట్టించుకోవడం లేదంటూ కేంద్ర వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసి ఆయన.. కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. టీవీఎస్ 450 సీసీ మోటర్ సైకిల్‌ను బీఎండబ్ల్యూ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇది భారతీయ ఇంజినీరింగ్ పనితనానికి గర్వకారణంగా ఉందన్నారు. తయారీ రంగం.. బలమైన ఆర్థికాభివృద్ధికి వెన్నుముక వంటిందని అభివర్ణించారు. కానీ విచారం ఏమింటే.. భారత్‌లో మాత్రం ఈ తయారీ రంగం అనేది తగ్గిపోతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధిని వేగవంతం చేయాలంటే.. మనం మరిన్ని ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ 15 నుంచి 20వ వరకు జర్మనీ రాజధాని బెర్లిన్ వేదికగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ వెళ్లారు. రాహుల్ చేస్తున్న ఈ పర్యటనపై బీజేపీ వ్యంగ్యంగా స్పందించింది. ఒక వైపు పార్లమెంట్ శీతకాల సమావేశాలు జరుగుతుండగా.. ఆయన విదేశాలకు వెళ్లడం ఏమిటని ప్రశ్నించింది. దేనికి ప్రాధాన్యత ఇవ్వల్లో రాహుల్‌కు తెలియదని ఆ పార్టీ అభిప్రాయపడింది. అంతేకాదు.. లీడర్ ఆఫ్ పర్యటన్ , లీడర్ ఆఫ్ పార్టీయింగ్ అని వ్యాఖ్యానించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఆయన పర్యటనపై బీజేపీ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించింది. బీజేపీ విమర్శలపై రాహుల్ సోదరి ప్రియాంకా గాంధీ కాస్తా ఘాటుగా స్పందించారు. అయితే 2005లో అప్పటి యూపీయే ప్రభుత్వం.. జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టింది. దీనికి జాతిపిత మహాత్మా గాంధీ పేరు పెట్టింది. తాజాగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పేరును మార్చేసింది. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ చరిత్ర నుంచి గాంధీ, నెహ్రూల పాత్ర చెరిపేసే కుట్ర జరుగుతుందంటూ కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. ఇక పార్లమెంట్ శీతకాల సమావేశాలు డిసెంబర్ 19వ తేదీతో ముగియనున్నాయి. ఈ సమావేశాల చివరి మూడు రోజులు సభ్యులంతా సభకు హాజరు కావాలంటూ ఇప్పటికే ఆ పార్టీ విప్ జారీ చేసింది. మరి ఆ జాబితాలో పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేరు లేక పోవడం గమనార్హం.

# అదే మన టార్గెట్... కలెక్టర్లకు రోడ్ మ్యాప్ ఇచ్చిన చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి ప్రగతి పథంలో నడిపి, దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని బుధవారం నాడు సచివాలయంలో ఆయన అధ్యక్షతన 5వ జిల్లా కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై లోతైన సమీక్ష నిర్వహించిన సీఎం, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి సంబంధించిన స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను అధికారుల ముందుంచారు. గడచిన రెండు త్రైమాసికాల్లో మెరుగైన ఫలితాలు సాధించామని, ఈసారి 17.11 శాతం వృద్ధి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో సాధించిన త్రైమాసిక ఫలితాల కోసం పరీక్షలు రాసిన విద్యార్థిలా ఎదురుచూస్తాను. అధికారులు కూడా అదే స్ఫూర్తితో పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలి" అని అన్నారు. మొత్తం 17 కీలక రంగాల్లో (వర్టికల్స్) సమాన ప్రగతి సాధిస్తేనే రాష్ట్ర జీఎస్‌డీపీ పెరుగుతుందని, పశుసంపద, తయారీ రంగం, మత్స్య పరిశ్రమ వంటి అన్ని రంగాల్లో పురోగతి సాధించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన తప్పుడు విధానాల వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "గతంలో మనం తెలంగాణతో పోటాపోటీగా ఉండేవాళ్లం. కానీ, గత ప్రభుత్వ చర్యల వల్ల దక్షిణాది రాష్ట్రాల్లోనే ఏపీ చివరి స్థానానికి పడిపోయింది. ఈ పరిస్థితిని మార్చి, తిరిగి గేరప్ చేసి అగ్రస్థానానికి చేరాలి," అని ఆయన అధికారులను ఉత్తేజపరిచారు. 2024 తర్వాత జీఎస్‌డీపీలో కొంత మెరుగుదల కనిపిస్తోందని, దీనిని మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేయాలని ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. వ్యవసాయం ఎప్పుడూ డిమాండ్ ఆధారితంగా ఉండాలన్నారు. "వ్యవసాయ రంగంలో ఎంత చేసినా ఇంకా చేయాల్సింది మిగిలే ఉంటుంది. మార్కెటింగ్ ఇంటెలిజెన్స్‌ను బలోపేతం చేయాలి. మన ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పంపగలిగితేనే ఈ రంగం స్థిరత్వం సాధిస్తుంది" అని వివరించారు. ఉద్యాన రంగంలో ఏపీ ఇప్పటికే ప్రథమ స్థానంలో ఉందని, ఈ రంగంలోకి సుమారు రూ. 60-70 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పంటల ప్రణాళికలో భాగంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, డిమాండ్ ఆధారిత పంటలు, నీటి భద్రత, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రిటెక్ వంటి పది సూత్రాలను అనుసంధానించాలని సూచించారు. అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను 'పూర్వోదయ' కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రయాణంలో ఏ ఒక్కరు వెనుకబడ్డా లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతుందని హెచ్చరించారు. గేట్స్ ఫౌండేషన్, అగ్రివాచ్ లాంటి సంస్థల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, విశాఖ భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఒప్పందాలను కార్యరూపంలోకి తెచ్చేందుకు భూ కేటాయింపులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులమంతా దీనిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

# పవన్ కల్యాణ్ పనితీరు అద్భుతం.. అధికారుల తీరు మారాలి

అమరావతి: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. విభిన్న రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చినప్పటికీ, పరిపాలనలో పవన్ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని కొనియాడారు. అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. పవన్ పనితీరుకు ఓ ఉదాహరణను వివరించారు. తాజాగా 5,757 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలు అందజేసిన కార్యక్రమంలో, ఓ కానిస్టేబుల్ తన గ్రామానికి సరైన రోడ్డు లేదని ప్రస్తావించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఆ విషయంపై పవన్ తక్షణమే స్పందించారని తెలిపారు. తన శాఖ అధికారులతో మాట్లాడి, అదే వేదికపై నుంచి ఆ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి రూ.3.90 కోట్లు మంజూరు చేయించారని వెల్లడించారు. ఈ వేగవంతమైన పనితీరు ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. అనంతరం అధికారుల పనితీరుపై సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ల సదస్సులు మొక్కుబడిగా కాకుండా, అర్థవంతమైన చర్చలతో జరగాలని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "వ్యవస్థలోని లోపాలను అలుసుగా తీసుకుని కొందరు పనుల నుంచి తప్పించుకుంటున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఫైళ్లను పరిష్కరించకుండా ఒకరి నుంచి మరొకరికి పంపిస్తున్నారు. ఈ విధానం మారాలి. ఫిర్యాదులన్నీ పరిష్కారం కావాలి" అని చంద్రబాబు అన్నారు. డేటా ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని సూచించారు. లోకేశ్ విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తీసుకువచ్చారని, ప్రతి శాఖ ఆన్‌లైన్ ద్వారా సేవలు అందించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిర్వీర్యమైన కేంద్ర ప్రాయోజిత పథకాలను తిరిగి పట్టాలెక్కిస్తున్నామని తెలిపారు. పాలనలో లోటుపాట్లను సరిచేసుకున్నప్పుడే ప్రజల్లో సంతృప్తి పెరుగుతుందని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# తిరుమల శ్రీవారి ఆర్జిత సేవల కోటా టికెట్ల విడుదల

తిరుపతి: తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2026 మార్చి నెలకు సంబంధించిన ఆర్జిత సేవా టికెట్ల కోటాను డిసెంబర్ 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన వంటి ఆర్జిత సేవల టికెట్లను ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో కేటాయిస్తారు. భక్తులు ఈ సేవల కోసం రేపటి నుంచి డిసెంబర్ 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. డిప్‌లో టికెట్లు పొందిన భక్తులు డిసెంబర్ 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు రుసుము చెల్లించి ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర సేవల టికెట్లను కూడా పలు తేదీల్లో విడుదల చేయనున్నారు. డిసెంబర్ 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను అందుబాటులో ఉంచుతారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవల కోటాను విడుదల చేస్తారు. డిసెంబర్ 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్లు, ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. ఇక రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను డిసెంబర్ 24న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో వసతి గదుల కోటాను విడుదల చేయనున్నట్లు టీటీడీ తెలిపింది. భక్తులు ఈ తేదీలను గమనించి, టీటీడీ అధికారిక వెబ్‌సైట్ https://ttdevasthanams.ap.gov.in ద్వారానే టికెట్లు బుక్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ఢిల్లీ వాయు కాలుష్యం..

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై సుప్రీం కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్యానికి ట్రాఫిక్ సమస్య కూడా ప్రధాన కారణమని కోర్టు తెలిపింది. ఢిల్లీ వాయుకాలుష్యంపై బుధవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో ఉన్న తొమ్మిది టోల్‌ప్లాజాలను వేరే చోటుకు మార్చాలని ఎన్‌హెచ్ఐఏకు నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ వాయుకాలుష్యంపై నమోదైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. వాయు కాలుష్య నివారణకు సరైన నిర్ణయం త్వరతగతిన తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఢిల్లీనగరంలోని 9టోల్‌ప్లాజాల తాత్కాలిక సస్పెండ్‌కు వారంలోగా నిర్ణయం తీసుకోవాలని తెలిపింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ "మాకు టోల్‌గేట్స్ ద్వారా మీరు సంపాదించే ఆదాయం వద్దు. కానీ మీరు ఖచ్చితంగా ఈ టోల్స్ వల్ల సమస్యలు సృష్టిస్తున్నారు. టోల్‌ప్లాజా లేకుండా ఖచ్చితమైన ప్లాన్ జనవరి 31లోగా రూపొందించాలి" అని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. కాగా ప్రస్తుతం ఢిల్లీ ఎదుర్కొంటున్న వాయు కాలుష్యానికి గత ఆప్ ప్రభుత్వమే కారణమని ఆరాష్ట్ర మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా అన్నారు. రాజధానిలో ప్రస్తుతం నెలకొన్న వాయుకాలుష్య పరిస్థితులపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీకి కాలుష్యం అనే జబ్బు అంటించింది కేజ్రీవాల్ సర్కారేనన్నారు. అయితే వాయు కాలుష్యానికి బాధ్యత వహించాల్సిందిపోయి ఇప్పుడు ఆ అంశంపై కేజ్రీవాల్ రాజకీయాలు చేస్తున్నారన్నారని మంత్రి ఆరోపించారు.

## 8 ఏళ్లు పూర్తి చేసుకున్న అభయం సేవా సంఘం

- పేదల కోసం రూ.49 లక్షలు ఖర్చు



టెక్కలి, డిసెంబర్17, : టెక్కలి లో నిరుపేదలకు చేయూత నివ్వడానికి స్థాపించబడిన అభయం యువజన సేవా సంఘం స్థాపించి నేటికి ఎనిమిది వసంతాలు పూర్తిచేసుకుని తొమ్మిదో వసంతంలో అడుగు పెట్టింది. ఈ సందర్భంగా అభయం యువజన సేవా సంఘం సభ్యులు స్థానిక జిల్లా హాస్పిటల్లో ఇన్ పేషెంట్స్ కు పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ 8 ఏళ్లలో నిరుపేదల కొరకు సుమారు 24 లక్షల, అలాగే అభయం ఫుడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిత్యాన్నదాన కార్యక్రమం కి సుమారు 25 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. అభయం సేవా సంఘం పై నమ్మకంతో ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్క దాతకు సంఘ సభ్యులు ధన్యవాదాలు తెలియజేసారు. దాతల సహకారంతో ప్రతి నెల సేవా కార్యక్రమాలు నిర్విరామంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అభయం సేవా సంఘం సెక్రెటరీ లాడి కామేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస్ బెహరా, సంఘ సభ్యులు వకుళభరణం ఈశ్వరరావు, కోళ్ళ వసంత్, యన్ సింహాచలం, అద్దాల వీరభద్రాచారి, ధర్మవరపు పూర్ణాచారి, సాహుకారి రాజేష్, జె శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి కాలనీ, మల్లు స్వరాజ్యం కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

- సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్



:అనంతపురంలో స్థానికంగా నివాసం ఉన్నటువంటి సీతారాం ఏచూరి కాలనీ మరియు మల్లు స్వరాజ్యం కాలనీ వాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. అలాగే ఆ కాలనీలకు అవసరమైన మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, డ్రైనేజ్, విద్యుత్, రోడ్లు కల్పించాలని కోరుతూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కు వినతి పత్రం అందజేయడం జరిగిందని సిపిఎం నగర కమిటీ కార్యదర్శి రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా. ఆయన మాట్లాడుతూ సదరు కాలనీలో పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్నప్పటికీ వారికి చట్టబద్ధమైన పట్టాలు లేకుండా జీవించాల్సిన పరిస్థితి నెలకొంది .ఫలితంగా మౌలిక సదుపాయాలు సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాలు కూడా వారికి అందడం లేదని, సెంటు భూమిలేని పేదలకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని కావున అధికారులు వెంటనే స్పందించి ఈ రెండు కాలనీలను గుర్తించి, సర్వే పూర్తి చేసి ఆలస్యం లేకుండా పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే పేద ప్రజల తరఫున సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కాలనీలో నివసిస్తున్న వారందరిని సర్వే చేయించి అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కమిటీ సభ్యులు ఇర్ఫాన్, ప్రకాష్ , మసూద్ , అశ్విని,శంకర్ , శంషాద్ , హాజీ వలీ,పద్మావతి , పాల్గొన్నారు. అలాగే దాదాపుగా వందమంది కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

- కన్వీనర్ బరగోడ్ల హుస్సేన్ భాష ఆధ్వర్యంలో నిర్వహణ



ఆళ్లగడ్డ,డిసెంబర్17, :ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ కన్వీనర్ హుస్సేన్ భాష ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్య కర్తలు షర్మిల జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డకాంగ్రెస్ పార్టీ కన్వీనర్ బర గోడ్ల హుస్సేన్ భాష మాట్లాడుతూ, దేశానికి ఇందిరా గాంధీ చేసిన సేవల గుర్తించుకొని ఉక్కు మహిళగా బిరుదులు ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ఆంధ్ర ఉక్కు మహిళ అంటే షర్మిలమ్మ అనే లాగా పార్టీ కోసం ప్రజల సంక్షేమ కోసం, రాజ్యాంగాన్ని కాపాడుకోడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలకు అందరికీ అధికారాన్ని ఇప్పించాలనే సంకల్పముతో ఆమె అలుపెరుగని పోరాటం చేస్తున్నదన్నారు. ఆమెకు సహకారంగా మనమందరం నిలిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తెచ్చుకొని ఆంధ్ర రాష్ట్రమొట్టమొదటి మహిళాముఖ్యమంత్రిని చేసుకుందాంఅనిఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్ మజీద్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు సుమిత్ర, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సుదీర్ పాల్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వెస్లీ , నంద్యాల జిల్లా నాయకులు భాషా , డిసిసి ఉపాధ్యక్షులు శిరివెళ్ల మండల నాయకులు సలీం అధ్యక్షులు చాగలమరి మండలాధ్యక్షులు గౌసేపాక్ , ఆళ్లగడ్డ నాయకులు రంసుద్దీన్ చాంద్ , సుబ్బయ్య , ఆళ్లగడ్డ మండల ఉపాధ్యక్షులు ఉనముల శేఖర్ హారం రషీద్ పవన్ సాదిక్ షరీఫ్ శంషుద్దీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించండి

- డి ఈ ఓ జనార్దన్ రెడ్డి



ఆళ్లగడ్డ డిసెంబర్ 17 , : ఆళ్లగడ్డ పట్టణములోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం డీఈవో జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గవర్నమెంట్ హైస్కూల్లో 9వతరగతి చదువుతున్న హేమంత్ నాయక్ ను పిలిపించి ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్ట మొదటి సారిగా సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు (కడప కర్నూలు అనంతపురం, చిత్తూరు నెల్లూరు) ఎంపిక కావడం గర్వకారణమన్నారు. కర్నూలు క్రికెట్ అండర్ 14 జట్టుకు ప్రాతినిధ్యం వహించి సౌత్ జోన్ టోర్నమెంట్లో ఉత్తమ ఫాస్ట్ బౌలర్ గా గుర్తింపు పొంది , సౌత్ జోన్ జట్టుకు ఫాస్ట్ బౌలర్ గా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా శిక్షణ చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని , డీఈవో జనార్దన్ రెడ్డి మరియు ఎంఈఓ వివేకవర్ధిని అభినందిస్తూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు రాణి గారికి అభినందనలు తెలిపారు .పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు మేము అన్ని విధాలుగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు తోడ్పాటును క్రీడలను ప్రోత్సహిస్తామని వారు అన్నారు.

## శ్రీ యోగి వేమారెడ్డి రెడ్ల అన్న సత్రం వారి ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



ఆళ్లగడ్డ ,డిసెంబర్, 17, : దిగువ అహోబిలం క్షేత్రంలో శ్రీ యోగి వేమారెడ్డి రెడ్ల అన్న సత్రం వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అహోబిల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల్ చేతుల మీదుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం దిగువ అహోబిలం నందు పారిశుద్ధ్య కార్మికులకు మరియు యాచకులకు, అనాధలకు అల్పాహారం పెట్టి 250 దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాబోయే వైకుంఠ ఏకాదశి సందర్భంగా 30వ తారీఖు నాడు మంగళవారం నాడు వైద్య శిబిరం కూడా ఈ యొక్క కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగించుకోవాలని తెలియజేశారు.

# అత్తగారి అమెరికా కల

అనసూయమ్మ గారికి ఆరుగురు కూతుళ్లు.అల్లుళ్లు అందరూ ఆమె అంటే భయభక్తులతో ఉండేవారు.అందరూ పిల్లాపాపలతో బాగానే ఉన్నారు.ఆమె కుటుంబం మొత్తం 35 మంది ఉన్నారు. ఆమెకు 80 ఏళ్లు వచ్చినా అమెరికా చూడలేకపోయాననే బాధ పట్టిపీడుస్తుండేది. అమెరికాలో ఉన్న మనవళ్లు అన్నా తీసుకు వెళతారని ఆశపడేది. ఎందుకంటే అప్పటికే ఆమె రెండు సార్లు లండన్ వెళ్లి వచ్చింది. అందులోనూ ఒక కూతురు అమెరికాలో ఉంటున్నది.ఆమెతో పాటు వెళ్లాలని ఆశపడేది. లండన్ 60 ఏళ్ల లోపే వెళ్లి వచ్చింది. ఆరుగురు కూతుళ్ళు తల్లిని బాగా చూసుకునేవారు.చూసుకోవటమంటే ఆమె నోరుకు భయపడేవారేనేది వాస్తవం. ముదిమి వయస్సులో తనను చూసుకోవాల్సిన బాధ్యత తన పిల్లలకు ఉందని నమ్మేది.వారే చూసుకోవాలని వాదించేది.అందుకు భిన్నంగా జరిగితే ఊరుకునేది కాదు.నేను వాళ్లను చిన్నతనం నుంచి పెంచి పోషించాను.ఈ వయసులో నన్ను చూడాల్సిందేనని గట్టిగా పట్టిపట్టేది. భర్త పోయినా పిల్లలకు ఏ లోటూ రాకుండా చూసేది.ముగ్గురు పిల్లల పెళ్లి భర్త ఉండగానే జరిగింది.మిగిలిన పిల్లలను చదివించడం,పెళ్లి ఆమే చేసింది.అందరూ బాగానే ఉన్నారు.పిల్లలు,వారి పిల్లలంటే బాగా ప్రేమగానే ఉండేది.తేడా వేస్తే మాత్రం ఝాడించేది. ఒక కూతురు లండన్లో ఉండేది.ఆమె దగ్గరకు రెండు సార్లు వెళ్లివచ్చింది.లండన్ పరిసరాలు చూసి వచ్చింది.ఇక సందర్భం వేస్తే లండన్ కబుర్లు చెబుతునే ఉండేది. అమెరికాలో ఉన్న మరో కూతురు వద్దకు వెళ్లాలనే కోరిక తీవ్రంగా ఉండేది.ఆమె తన కుటుంబంతో ప్రతి ఏడాది వస్తుండడంతో ఆ కోరిక తీరలేదు. మనవలు,మనవరాళ్లు ఆమెను ఆటపట్టిస్తానికి "అమెరికా వెళ్లాలా అమ్మమ్మా "అని అడిగితే ఏం 'ఎందుకు వెళ్లను' అనేది.

తాను లండన్ ఎలా విమానంలో వెళ్లింది,విమానాశ్రయంలో చెకింగ్ ఇతర వివరాలను పూసగుచ్చినట్లు చెప్పేది.అలా లండన్ కబుర్లు చెప్పడం సరదా.ఎవరన్నా ఆమెను కదిపితే చాలు గంట సేపు ఆ కబుర్లు చెబుతునే ఉండేది.అలాగే అమెరికా వెళ్లి రావాలని,అక్కడ కబుర్లు తన బంధువులకు చెప్పాలని ఉవ్విళ్లూరేది.కాని పెద్దది అయింది ప్రయాణం చేయలేదని కూతుళ్లకు ఆమెను అమెరికా పంపడం ఇష్టం ఉండేదికాదు. ఆవిడ కూతుళ్లు, వారి సంతతిలో ఏ శుభకార్యం జరిగినా హైదరాబాద్ లో అందరూ కలిసేవారు. మొత్తం కుటుంబం కూతుళ్లు,అల్లుళ్లు,వారి పిల్లలు,పిల్లల పిల్లలు మొత్తం హాజరయ్యేవారు. వారందరి లో ఆమె హైలైట్ గా ఉండేది. కూతుళ్ల ఆరుగురు ఒకచోట కలిస్తే ఇంకా వారి లోకమే వేరు. అల్లుళ్లు ఆరుగురు అత్తగారితో సరదాగా మాట్లాడితే ఆవిడ కూతుర్లు 'ఏమిటి అలా మాట్లాడతారు',మా అమ్మకు కోపం వస్తుందని వారించేవారు. అలా 82 ఏళ్ల వయస్సులో కూడా ఆవిడే శివగామి లాగా పెత్తనం చేసేది.

ఆవిడకు ప్రత్యేకంగా ఇల్లు ఉండేది. పక్కనే ఒక కూతురు ఉండేది. ఇంట్లో తన భర్త కొన్న సామానులను ప్రాణం గా చూసుకుంటుంది.వాటి రిపేరు వస్తే బాగు చేయించేది. సోఫా,డైనింగ్ టేబుల్,టేబుల్ ఫ్యాన్ తదితరాలు 35 ఏళ్లుగా తన భర్త కొన్నవని జాగర్తగా కాపాడేది.పాతపడిపోయాయంటే ఊరుకునేది కాదు. ఆరోగ్యం ఏమాత్రం చిన్న తేడా వచ్చినా డాక్టర్ వద్దకు తీసుకువెళ్లే వరకూ ఊరుకునేది కాదు. ప్రతిరోజూ కూతుళ్లకు ఫోన్ చేసి మాట్లాడేది.అందరి క్షేమ సమాచారాలు కనుక్కుని మిగిలినవారికి సమాచారం చేరవేసేది.80 వచ్చిన తరువాత కూతుళ్ల వద్దే ఉంటున్నది.ఎవరివీలును బట్టి వారు తీసుకుని వెళ్లేవారు.మధ్యమధ్యలో తన ఇంటికి వచ్చి ఉండేది.ఇటీవల కూతుళ్లు తమకు కుదరక ఆమెకు తోడు వంట మనిషిని పెట్టారు.కాని అది ఆమెకు ఇష్టం ఉండేది కాదు. నన్ను నా కూతుళ్లు మాత్రమే చూడాలని పట్టుదలతో ఉండేది.అందుకోసం వంట మనిషిని పంపించే ప్రయత్నం చేసేది.అలా ముగ్గురు మానేసిన తరువాత కాని కూతుళ్లకు తెలియలా అసలు విషయం.చివరకు వాళ్లే రాజీకి వచ్చి మేమువస్తునే ఉంటాం వంటమనిషిని పంపవద్దని బతిమాలి ఒప్పించారు. ఇక ఆరుగురు అల్లుళ్ల విషయానికి వస్తే వారు ఆమెకు ప్రత్యేక గౌరవం ఇవ్వాలని భావించేది.దానిలో ఏమాత్రం తేడా వచ్చినా మోహమాటం లేకుండా వాయించేది.సరదాకి మీ అమ్మాయిని మీ ఇంటికి పంపేస్తామని అంటే పంపండి నా కూతురు నావద్ద హాయిగా ఉంటుందని అనేదికాని,తన కూతురుని తక్కువగా చూస్తే ఊరుకునేది కాదు.కూతుళ్లలో ఎవరి ఇంటికి కన్నా వెళ్లి వచ్చిందంటే వారి గురించి గొప్పలు చెప్పి మిగతావారిని ఊదరగొట్టేసింది.అంతా మంచే చెప్పేది. అల్లుళ్ళు ,,కూతుళ్లు ఎక్కడికన్నా టూర్ వెళితే తీసుకుపోవాలని ఆశించేది.తీసుకుపోకపోతే అలిగేది.మోకాళ్ల నెప్పులు వచ్చినా దేకుతూనైనా బయలుదేరేది. అల్లుడి ఇంట్లో ఉన్నా అత్తగారిని ప్రతిరోజు పలకరించపోతే కూతురికి ఫిర్యాదు చేసేది.దాంతో మా అమ్మతో మాట్లాడకపోతే ఆమెకు కోపం వస్తుందని కూతురు బెదిరించేది.అల్లుడు చచ్చినట్లు "అత్తయ్య గారూ బాగున్నారా...విశేషాలు ఏమిటని" అడిగి అరగంట సేపు ఆవిడ మాటలు వింటే గాని తృప్తి పడేది కాదు. అందరూ అల్లుళ్లు కలిసినప్పుడు "అత్తగారూ..ఆరుగురు అల్లుళ్లు" అంటూ జోకులు వేసుకునే వాళ్లు.ఆవిడ గురించి సరదాగా చెప్పుకునేవారు. మా చిన్నప్పుడు సినీ నటి భానుమతీ "అత్తగారూ-అవకాయ వంటి సరదా కథలు రాసేవారు.అలా అత్తగారూ- ఆరుగురు కూతుళ్లు,అల్లుళ్లు అంటూ సరదా కబుర్లలతో భలే కాలక్షేపం అయ్యేది. ఎంతైనా అనసూయమ్మ లాంటి అత్తగారు ఉండడం చాలా గ్రేట్. ఈనాటికీ అందరిలో తన ప్రాముఖ్యత తగ్గితే ఊరుకోని అత్తగారు ఉండడం భలే తమాషా కదూ....అలాంటి మనుషులు మన కుటుంబాల్లో ఉండడం నిజంగా సంతోషమే కదా."అత్తగారూ జిందాబాద్" అనుకోని అల్లుడు లేడంటే అతిశయోక్తికాదు.ఎందుకంటే వాళ్ల అమ్మని ఎమన్నాఅంటే భార్యలు సాధించి చంపుతారు కదా...అందుకే అల్లుళ్లు " అత్తగారూ జిందాబాద్" అనక చస్తారా....సరాదాకండీ బాబూ...మా అత్తగారు నిజంగా గ్రేట్..

**యం.వి.రామారావు**

# మహాత్మా - మన్నించు !

- నిన్ను హత్య చేసినవారే అధికారం లో ఉన్నారు
- అందుకే పేరు మార్చారు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు
- మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం రద్దు చేయడంపై కాకినాడలో బి కె ఎం యు నిరసన
- 22 న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు



కాకినాడ రూరల్, డిసెంబర్ 17, : 2005 లో తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం కొత్త బిల్లు తీసుకొచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు విమర్శించారు. మహాత్మా గాంధీ బాపూజీ మమ్మల్ని క్షమించు.... నాడు నిన్ను హత్య వారే నేడు అధికారంలో ఉండి నీ పేరు ను తొలగిస్తున్నారని మధు అన్నారు. బుధవారం ఉదయం కాకినాడ రూరల్ తిమ్మాపురం, నేమం, పండూరు మండలాల ప్రాంతాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో పనుల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు 22 న కాకినాడ కలెక్టరేట్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ కొత్త బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం తల లేని మొండెంగా తయారవు తుందన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ' అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందన్నారు. గ్రామీణ కూలీలకు కొద్దిమేరకైన అండగా వున్న ఈ చట్టాన్ని కేంద్రం రద్దు చెయ్యబోతుందా? అని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా ఏ మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి, 60 రోజులు పని నిషేధం విధించారని విమర్శించారు. ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని, ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అలాంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర, పంట పెట్టుబడి కలిపించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే, అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారు. ఇప్పుడు కొత్త బిల్లులో దాన్ని రద్దు చేశారన్నారు. ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించారు. పేర్కొన్నారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, పేదలు నేటి నుండి వారం 22 వరకు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని, బిల్లు కాగితాలను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ పేరు వింటుంటే మోడీ కు నిద్ర పట్టడం లేదని అన్నారు ఈ చట్టాని మొత్తం రద్దు చేసేందుకే ఈ కొత్త బిల్లు అని అన్నారు మేమే చేపట్టే కార్యక్రమనకి అన్ని వర్గాల వారు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ నక్క శ్రీనువాస్ రావు, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అప్పలరాజు, కార్యదర్శి పప్పు ఆదినారాయణ, సరస్వతి మోహన్ వీరబాబూ, కావాలమ్మ, చిట్టిమ్మ తదితరులు పాల్గొన్నారు

# డిజైనింగ్ లోపాలతో నిండుతున్న రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు

- శాశ్వత పరిష్కారం కోరిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

తిరుపతి, డిసెంబర్, 17,: తిరుపతి పార్లమెంట్ పరిధిలోని రైల్వే అండర్ బ్రిడ్జ్‌ల వద్ద వర్షాకాలంలో తలెత్తుతున్న సమస్యల గురించి తిరుపతి ఎంపీ గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. చిన్నపాటి వర్షాలకే కొన్ని అండర్ బ్రిడ్జ్‌ల వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులకు అసౌకర్యంగా మారడం తోపాటు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ సమాదనం ఇచ్చారు. దేశవ్యాప్తంగా రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు, సబ్‌వేలలో నీరు నిలిచిపోకుండా డ్రైనేజ్ వ్యవస్థలు, నీటి మళ్లింపు మార్గాలు, క్రాస్ డ్రైన్లు, జాయింట్ సీలింగ్, ఎంట్రీ వద్ద హంప్‌లు, కవర్ల షెడ్‌లు, అత్యవసర పంపింగ్ ఏర్పాట్లు వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే అసాధారణ వర్షపాతం సమయంలో ట్రాఫిక్ నిలిపివేయడం, హెచ్చరిక బోర్డులు, గేటు బారియర్లు, వాచ్‌మన్‌ల నియామకం వంటి భద్రతా చర్యలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. తిరుపతి లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి, మొత్తం 43 రైల్వే అండర్ బ్రిడ్జ్‌లు ఉన్నాయని, గత వర్షాకాలంలో గూడూరు, రేణిగుంట సెక్షన్ లో చెర్లోపల్లి, కాపుగున్నేరి, రాచగున్నేరి లోని మూడు అండర్ బ్రిడ్జ్‌ల వద్ద నీరు నిలిచి సమస్య వచ్చిందని, దానిని పంపింగ్ ద్వారా పరిష్కరించినట్లు సమాధానంలో పేర్కొన్నారు. అలాగే తిరుపతి నియోజకవర్గంలో రూ.208 కోట్ల వ్యయంతో 6 చోట్ల రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించేందుకు అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు. మొత్తంగా సమస్య ఉందని ప్రభుత్వం గుర్తించిందని, తాత్కాలిక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాల దిశగా పనులు జరుగుతున్నాయని మంత్రి తన సమాదనంలో తెలియజేశారు. అయితే డిజైన్ లోపాలపై ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు నిర్ణయించినట్లు స్పష్టమైన వివరాలు ఇవ్వలేదు. స్థానిక మున్సిపల్ సంస్థలతో సమన్వయంతో సమగ్ర డ్రైనేజ్ పరిష్కారాలపై పని చేస్తున్నామని మాత్రమే తెలిపారు. ఈ అంశంపై ఎంపీ గురుమూర్తి స్పందిస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్‌లలో వర్షాకాలం నీరు నిలవడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షం పడినా కూడా కొన్ని అండర్ బ్రిడ్జ్‌లు నీటితో నిండిపోవడం చూస్తుంటే స్పష్టమైన డిజైన్ లోపాలు, సమగ్ర డ్రైనేజ్ ప్రణాళిక లేకపోవడాన్ని సూచిస్తుందని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక పంపింగ్ ఏర్పాట్లకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగా నిర్మిస్తున్న అండర్ బ్రిడ్జ్‌లలో సరైన డ్రైనేజ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఉన్న అండర్ బ్రిడ్జ్‌లలో డిజైన్ ఆడిట్ నిర్వహించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి కోరారు.

# పుట్టపర్తి కలెక్టరేట్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహణ

- కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుక
- ముఖ్య అతిథులుగా జిల్లా జాయింట్ కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి



పుట్టపర్తి, డిసెంబర్, 17, : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి లో సెమీ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి వేడుకలను జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సెమీ క్రిస్మస్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరుగు తోంది. ఈ ఉత్సాహభరిత పండుగ వాతావరణం లోని వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. యేసు ప్రభు జీవిత చరిత్ర, ప్రబోధనలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి. అలాగే యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, క్షమ దయాగుణం లాంటి మంచి విషయాలను అందరూ నిత్యజీవితంలో అలవరుచుకోవాలి. ఈ క్రిస్మస్ పండుగ మీ అందరి జీవితాలలో సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.




శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం తరుపున అందరికీ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు. క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ సంతోషంగా ఆనందంగా పండుగ వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషించదగిన విషయం. అన్ని మతాలు అన్ని వర్గాలను ప్రభుత్వం సమదృష్టితో అందరి సంక్షేమానికి కృషి చేస్తుంది. ప్రపంచానికి శాంతి ప్రేమ కరుణా, దయా, క్షమాగుణం, బోధించిన మహనీయుడు యేసుక్రీస్తు. ఆ మహనీయుని ఆశయాలు ఆదర్శాలు అందరికీ మార్గదర్శకం కావాలి. తన చిన్నప్పుడు క్రిస్మస్ వేడుకలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే దానినని, తనకు జేరుసెలం వెళ్లే అదృష్టం వచ్చిందని ప్రభువు యేసుక్రీస్తు పుట్టిన స్థలాన్ని తాకిరావడం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. యేసు ప్రభువు చెప్పిన సూత్రాలు, మార్గం, కుటుంబ విలువలు, సమాజ విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి. ఆ మహనీయుడు చూపిన మార్గాన్ని, విలువలను పాటిస్తూ సాటి మానవులకు చేతనైన సహాయం చేయడం ఆ యేసు ప్రభువుకు మనం అర్పించే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ... 2వేల సంత్సరాల క్రితం పీడిత, బాధిత ప్రజానీకంను పునీతులను చేయడానికి జన్మించిన కారణజన్ముడు యేసుప్రభువు. ఇతరుల పట్ల, ప్రేమ, దయ కరుణ, అభిమానం, చూపాలని బోధించిన మహనీయుడు. క్షమా గుణం అందమైన మార్గం. శిలువ వేసిన వారిని క్షమించమని, ప్రేమ చూపాలని కోరిన గొప్ప మహనీయుడు. ప్రజలలో ఒక చైతన్యం తీసుకువచ్చిన సందర్భం అది. ఆయన సుగుణాలు, ఆశయాలు, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి మార్గదర్శకం కావాలి. క్రిస్టియన్ సక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా పరంగా కృషి చేస్తోంది. చర్చలు నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, త్రాగు నీరు, టాయిలెట్లు నిర్మాణానికి తమ కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్య ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని చదువుల వైపు పిల్లలను ప్రోత్సహించాలి. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవితాలలో ఆనందాలను నింపాలని, యేసు ప్రబోధనలను, మార్గాన్ని అందరూ అనుసరించాలని ఆయన ఆకాంక్షించారు. వివిధ కార్పొరేషన్ చైర్మన్లు శ్రీదేవి, శ్రీనివాస్, మణిప్రియ, వెంకటరమణలు యేసు ప్రభువు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా వివిధ పాస్టర్లు ఏసుప్రభువు బోధనలను వివరించారు. అనంతరం అందరూ కొవ్వొత్తులు వెలిగించి యేసు ప్రభువు గీతాలను ఆలపించారు. ఈ వేడుకలలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామ సుబ్బారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, పాస్టర్లు, క్రైస్తవ సోదర సోదరీమణులు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మనోధైర్యానికి ప్రతీకలు: బ్రిగేడియర్ సందీప్ ఆచార్య

**భవ్య టాలెంట్ స్కూల్‌లో అట్టహాసంగా 'స్పోర్ట్ మానియా-2025'**






శేరిలింగంపల్లి, అరుణ ప్రభ డిసెంబర్ 17 : విద్యార్థులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, క్రీడల్లోనూ రాణించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వం సాధ్యమవుతుందని బ్రిగేడియర్ సందీప్ ఆచార్య స్పష్టం చేశారు. స్థానిక భవ్య టాలెంట్ స్కూల్‌లో బుధవారం నిర్వహించిన 'స్పోర్ట్ మానియా-2025' ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శరీర దారుఢ్యాన్ని ఇవ్వడమే కాకుండా విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, మనోధైర్యాన్ని నింపుతాయని కొనియాడారు. చదువులో మేటిగా, ఆటల్లో అగ్రగామిగా నిలుస్తూ దశాబ్దాలుగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న భవ్య టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. పోటీల విశేషాలు:ఈ క్రీడా సంబరంలో నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన దాదాపు 45 పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు.వివిధ క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బ్రిగేడియర్ సందీప్ ఆచార్య చేతుల మీదుగా మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొన్న ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు. విద్యార్థుల క్రీడా ప్రదర్శనలు అందరినీ అలరించాయి

## శంషాబాద్ లో జేపీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది




అరుణ ప్రభ శంషాబాద్ 17/12/25 : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థుల ర్యాలీ జెపిసి నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా దేవరంపల్లి బుచ్చిరెడ్డి,కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ మాట్లాడుతూ చార్మినార్ హటావో శంషాబాద్ బచ్చావ్ అని నినాదం ఇచ్చారు శంషాబాద్ జిహెచ్ఎంసిని చార్మినార్ జోన్ లో కలపడం సరైన పద్ధతి కాదని అన్నారు. పేరు కాంచిన శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రమం రైల్వే స్టేషన్ బస్ స్టాప్ నేషనల్ హైవే అన్ని సౌకర్యాలు ఉన్న శంషాబాద్ ను చార్మినార్ జోన్ లో కలపడం సరైన పద్ధతి కాదు వెంటనే దీన్ని మార్చాలని అన్నారు. శంషాబాద్ జోన్ ప్రకటించి రెండు డివిజన్లను నాలుగు డివిజన్ గా విభజించాలని కోరారు. చార్మినార్ వద్దు శంషాబాద్ ముద్దు అంటూ నినాదాలతో రోడ్ ఎక్కిన విద్యార్థులు. విద్యార్థులురహదారిపై బయటాయించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు భారీగా ట్రాఫిక్ జాం రెండు నుంచి మూడు కిలోమీటర్ల వరకు నిలిచిపోయిన వాహనాలు రంగంలోకి దిగిన ఆర్జీఐ పోలీసులు జేపీసీ విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు ట్రాఫిక్ ను క్లియర్ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులుఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు రాచమల్ల జయసింహ, మడపతి పరమేశ్వరి , వెంకట్ రెడ్డి, చిన్న గండు భాస్కర్, కొత్తూరు రమేష్, చరణ్, చిన్న గండు రాజేందర్, రాచమల్ల రమేష్, చిలకమర్రి పరంధాములు, టిల్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సివిల్ ప్రొడక్షన్ లీగల్ సర్వీసెస్ జిల్లా జనరల్ సెక్రెటరీగ. బోయిన శేఖర్



అరుణ ప్రభ పత్రిక ప్రతినిధి సంగారెడ్డి జిల్లా : సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ అపాయింట్ మెంట్ లెటర్ , ఐడి కార్డులు పంపిణీ,, నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఆదేశాల మేరకు స్టేట్ కన్వీనర్ షేక్ మహిబూబ్ ఆధ్వర్యంలో అపాయింట్ మెంట్ లెటర్ అందజేశారు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు డాక్టర్ కునవేణు గోపాల్ చేతుల మీదగా అపాయింట్ మెంట్ లెటర్ ఐడి కార్డులు పంపిణీ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని శేఖర్ కార్యక్రమంలో సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ స్టేట్ కన్వీనర్ షేక్ మాహిబూబ్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ కృష్ణ పాల్గొన్నారు

## పంచాయతీ తుది ఎన్నికల విధుల్లో మెదక్ పోలీసుల సేవలు మర్చిపోలేనివి

**ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు**




మెదక్ జిల్లా బ్యూరో అరుణ ప్రభ డిసెంబర్ 17 : మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా కౌడిపల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ గారు పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు చేపట్టిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓటర్లు ప్రశాంత వాతావరణంలో, నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చిన ఓ వృద్ధురాలితో అదనపు ఎస్పీ ఆప్యాయంగా మాట్లాడారు నర్సాపూర్ మండలంలో అహ్మద్నగర్ గ్రామంలోని ఆర్ఎస్ఐ నరేష్ ఓవరుద్దోన్ని వీల్చారిపై తీసుకువెళ్లి పోలింగ్ కేంద్రానికి చేర్చి అతన్ని ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసులు సహాయ చర్యలు చేపట్టారు

## వేములవాడ చేరిన ఓయాసిస్ జనని యాత్ర- సమాజాల్లో ఫెర్టిలిటీ అవగాహన పెంపొందించడానికి మరో ముందడుగు

**ఉచిత కన్సల్టేషన్లు, ఉచిత ఫెర్టిలిటీ పరీక్షలు, శాస్త్రాధారిత మార్గదర్శకాన్ని నేరుగా ప్రజలకు అందించే దేశవ్యాప్త ఉద్యమం**




కరీంనగర్, 17 డిసెంబర్ 2025: భారతదేశంలో అత్యంత విశ్వసనీయ రీప్రొడక్టివ్ మెడిసిన్ సంస్థల్లో ఒకటైన ఓయాసిస్ ఫెర్టిలిటీ, దేశవ్యాప్తంగా ఫెర్టిలిటీ అవగాహన పెంచే లక్ష్యంతో చేపట్టిన ఓయాసిస్ జనని యాత్ర వేములవాడ చేరింది. టైర్ ప్రాంతాల్లో ఫెర్టిలిటీ అవగాహన, నిపుణుల మార్గదర్శకం, ఫెర్టిలిటీ స్క్రీనింగ్ సేవలను నేరుగా ప్రజలకు అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి ఎం ఎల్ ఏ శ్రీ చింతకుంట విజయ రమణా రవు గారు, వ్యవసాయ కమిటీ వైస్ చైర్మెన్ శ్రీ రాకేష్, వేములవాడ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీ కొమరయ్య, కరీంనగర్ కే ఓ జి ఎస్ ప్రెసిడెంట్ డా పద్మలత, కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ శ్రీ వెంకట స్వామి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్,శ్రీ వస్తాద్ కృష్ణ, శ్రీ దైత కుమార్, శ్రీ విద్యాసాగర్ హాజరై, ఫెర్టిలిటీ అవగాహనను కుటుంబాలకు దగ్గర చేస్తూ, సమాజ స్థాయి ఆరోగ్య చైతన్యాన్ని బలోపేతం చేస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీ ప్రయత్నాలను అభినందించారు. జీవనశైలి మార్పులు, ఆలస్య వివాహాలు, శాస్త్రీయ అవగాహన లోపం వంటి కారణాలతో ఫెర్టిలిటీ సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో, ఓయాసిస్ జనని యాత్ర బస్సు



దంపతులకు ఉచిత ఫెర్టిలిటీ సంప్రదింపులు, ఉచిత ఎ ఎం హెచ్ పరీక్ష, ఉచిత వీర్య పరీక్ష, ఉచిత హీమోగ్లోబిన్ పరీక్షలు వంటి సేవలను అందిస్తోంది. శుభ్రమైన, సురక్షితమైన నమూనా సేకరణ ప్రాంతాలతో ఈ సేవలు మరింత సౌకర్యవంతంగా అందించబడుతున్నాయి. వేములవాడ తర్వాత ఈ జనని యాత్ర పెద్దపల్లి, గుంతకల్లు, ఎమ్మిగనూరు ప్రాంతాలకు వెళ్లి మరిన్ని సముదాయాలకు అవగాహనను తీసుకెళ్తుంది. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎం ఎల్ ఏ శ్రీ చింతకుంట విజయ రమణా రవు గారు మాట్లాడుతూ, "శాస్త్రీయ సమాచారం సమాజానికి చేరితే కుటుంబాలు శక్తిమంతం అవుతాయి, భయాలు, అపోహలు తొలగుతాయి, ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకోగలుగుతారు. నిపుణులను కుటుంబాలకు చేరువ చేసి, వారికి అవగాహనతో శక్తినిస్తున్న ఓయాసిస్ ఫెర్టిలిటీని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను." అని అన్నారు డా. దుర్గా జి. రావు, మెడికల్ డైరెక్టర్ %ు% కో-ఫౌండర్, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "సైన్స్ ఫెర్టిలిటీ రంగాన్ని మారుస్తున్న ఈ సమయంలో, ఓయాసిస్ జనని యాత్ర ఆధునిక, సాక్ష్యాధారిత ఫెర్టిలిటీ గురించిన సమాచారాన్ని సమాజాల మధ్యకు నేరుగా తీసుకెళ్తోంది. ఫెర్టిలిటీ యాత్రను ప్రారంభిస్తున్న దంపతులకు తొందరగా వైద్య మార్గదర్శకాన్ని అందించడం ద్వారా భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన మార్గం సృష్టిస్తుంది." అని వ్యక్తపరిచారుశ్రీ పుష్కరాజ్ షెనాయ్, సీఈఓ, ఓయాసిస్ ఫెర్టిలిటీ, "భారతదేశ ఫెర్టిలిటీ రేటు నిరంతరం పడిపోతున్న ఈ సమయంలో, సమయానుకూలమైన, అందుబాటులో ఉన్న ఫెర్టిలిటీ సంరక్షణ మరింత ముఖ్యమైంది. నిపుణుల కన్సల్టేషన్, డయగ్నస్టిక్స్, అవసరమైన మార్గదర్శకంతో 'గుడ్ హ్యాండ్స్ ఆఫ్ సైన్స్'ను గ్రామీణ స్థాయికి విస్తరించుతున్నాం. ప్రతి జంట సరైన నిర్ణయాలు తీసుకునేలా సకాలంలో సహాయం అందించడం మా ధ్యేయం." అని తెలిపారుడా. జిగ్నా తమగోండ్, క్లినికల్ హెడ్ %ు% ఫెర్టిలిటీ స్పెషలిస్ట్, "మునుపటి జనని యాత్రకు వచ్చిన అపార స్పందన దంపతులు సరైన మార్గదర్శకాన్ని ఎంత విలువగా తీసుకుంటారో చూపించింది. ఇంకా ఫెర్టిలిటీపై అవగాహన తక్కువగా ఉన్న ఈ ప్రాంతాల్లో సరైన సమాచారం, సానుభూతితో కూడిన సహాయాన్ని అందించడం మా ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం." అని అన్నారు. ఓయాసిస్ ఫెర్టిలిటీ గురించి:2009లో స్థాపించబడిన ఓయాసిస్ ఫెర్టిలిటీ, భారతదేశవ్యాప్తంగా 34 కేంద్రాలతో అగ్రగామి రీప్రొడక్టివ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్. శాస్త్రీయ నైపుణ్యం, నైతిక వైద్యపద్ధతులు, అత్యున్నత %×ఎఫ్% విజయశాతాలతో ప్రసిద్ధి చెందిన ఓయాసిస్, ఇన్నాళ్లుగా అనేక కుటుంబాలకు ఆరోగ్యకరమైన బిడ్డలను అందించింది. పురుషులు మరియు మహిళల కోసం %×ఎఫ్ ×ఖ×, ×జూ×%, ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి విస్తృత సేవలను ఆధునిక ల్యాబ్ టెక్నాలజీ, వ్యక్తిగత సంరక్షణ, సంపూర్ణ వెల్‌నెస్ సహకారంతో అందిస్తోంది

## యువత గ్రంథాలయాలను వినిగించుకోవాలి

**విపంచి ఫౌండేషన్ రూపొందించిన "స్టార్ట్ లైబ్రరి- సేవ్ లైబ్రరి" ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రొ.కోదండరామ్ , జాక్ ఛైర్మన్**

**గ్రామీణ గ్రంథాలయాలకు తెలంగాణ గ్రంథాలయం సంఘం తోడుంటుంది %-%ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణ్ రావు**

**ఊరూరా గ్రంథాలయ ఏర్పాటే విపంచి ఫౌండేషన్ లక్ష్యం- అనుముల శ్రీనివాస్**



విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యం లో గ్రంథాలయాల ఆవశ్యకత పై రూపొందించిన "స్టార్ట్ లైబ్రరి- సేవ్ లైబ్రరి" అనే నినాదం తో రూపొంచిన ప్రచార పోస్టర్ ను ప్రొఫెసర్ కోదండ రామ్ హైదరాబాద్ లోని ఆయన నివాసం లో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదివే అలవాటు అంతరించి పోతున్న ఈ తరుణంలో" స్టార్ట్ లైబ్రరి- సేవ్ లైబ్రరి" అనే నినాదం తో ప్రచార పోస్టర్ రూపొందించి గ్రంథాలయాల ఆవశ్యకతను గుర్తించడం అభినందనీయం అని ఇది ప్రస్తుత తరుణంలో చాలా కీలకమైన కార్యక్రమం అని ,ఈ మధ్య యువత పెడదారిన పడుతుందని దాని నుండి బయట పడటానికి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాల ఏర్పాటుకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల వేదికగా సంస్కృతిక ,క్రీడాకార్యక్రమాలునిర్వహిస్తూ యువతను భాగస్వామ్యం చేస్తే ఆ ఊరు బాగుపడుతుందని తద్వారా యువత వృద్ధి చెంది దేశ సంపద ఉత్పత్తి లో భాగస్వాములవుతారని,అందరం కలసి మహనీయులు స్ఫూర్తి , ఊరూరా గ్రంథాలయాల స్థాపనకు కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు ,తెలంగాణ గ్రంథాలయ సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శ్రీనివాస్ నేతృత్వం లో ఉభయ తెలుగు రాష్ట్రాలలో గ్రామీణ గ్రంథాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని .తెలంగాణ గ్రంథాలయ సంఘం కూడా ఈ గ్రామీణ గ్రంథాలయాలకు తోడుందని గుర్తు చేశారు . విపంచి ఫౌండేషన్ ఛైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ఊరూరా గ్రంథాలయం ఏర్పాటే తమ లక్ష్యమని రచయితలు, మేధావులు ,పుస్తక ప్రేమికులు మరియు యువత అందరూ సహకరించాలని కోరారు .తెలంగాణ స్టడీ ఫోరం అధ్యక్షులు నక్కర్తి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విపంచి ఫౌండేషన్ నేతృత్వం లో స్థానిక సంస్థల లో గెలిచిన సర్పంచ్ లు గ్రంధాలయాలు ప్రారంభించాలని సూచించడం వలన తెలంగాణ వ్యాప్తంగా ఒక చలనం వచ్చిందని అన్నారు .అనంతరం నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ గాదె వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం గారి సూచనలను పాటిస్తూ విజ్ఞాన ఉద్యమం చేస్తామని అన్నారు .అనంతరం ఫౌండేషన్ గౌరవ సలహాదారు ఆందోజు నాగభూషణము వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లాకి చెందిన వెంకట్రావు పల్లి గ్రంథాలయ సభ్యులు మంద అనిల్ ,రేచవేణి సతీష్ కొమ్మ కుమార్ ,కొమ్మ సతీష్ ,ఎస్‌కే ఉస్మాన్ పాష తదితరులు పాల్గొన్నారు

## రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీలు

**మెదక్ జిల్లా ఆహార భద్రత అధికారి స్వదీప్ కుమార్**






మెదక్ జిల్లా బ్యూరో అరుణ ప్రభ డిసెంబర్ 17 : జిల్లాలోని హెూటల్లు, రెస్టారెంట్ల పై,చర్యలు తీసుకుని, ఆహార భద్రత ప్రమాణాలను మెరుగుపరచడమే విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మెదక్ జిల్లా ఆహార భద్రత నియంత్రణ అధికారి స్వదీప్ కుమార్ తెలిపారు బుధవారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని అమోఘ్ గ్రాండ్ రెస్టారెంట్‌లో ఆహార భద్రతా అధికారి విస్తృత తనిఖీ నిర్వహించారు.ఈ తనిఖీలో గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు - దుకాణంలో బూజు బట్టిన ఉన్న పాపడ్‌లు కనిపించాయి, స్టోర్ రూమ్‌లో దొరికిన గడువు ముగిసిన షెజ్వాన్ సాస్ బాటిళ్లను రెస్టారెంట్‌లోని చైనీస్ వంటగదిలో ఉపయోగిస్తున్నారు. ఈ వస్తువులను ధ్వంసం చేశారు. ఇతర ఉల్లంఘనలను గుర్తించి నోటీసు జారీ చేశారు, జరిమానా విధించడానికి కేసు నమోదు చేయడానికి పంచమామ చేశారు.



ఈ సందర్భంగా ఆహార భద్రత తనిఖీ అధికారి స్వదీప్.కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న హెూటల్ లో రెస్టారెంట్లు యాజమాన్యాలపై ఫుడ్‌సేఫ్టీ ఉక్కుపాదం మోపుతున్నదని అన్నారు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లు, బార్లతో పాటు సూపర్ మార్కెట్లు, ఐస్‌క్రీం పార్లర్లు ఇతర వాటిపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు వ్యాపారులకు, మీ ఆహార వ్యాపారం కోసం తప్పనిసరి అయిన లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ను ఇప్పుడు సులభంగా పొందాలన్నారు. జిల్లా ఆహార పరిరక్షణ (ఫుడ్ సేఫ్టీ) శాఖ ఆధ్వర్యంలో...ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన %ఖీూూ×% లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ మేళాకు ఆహార వ్యాపారులు హాజరై, తక్కువ సమయంలో నమోదు చేసుకోవాలని స్వదీప్ కుమార్ తెలిపారు. కొత్త రిజిస్ట్రేషన్ /లైసెన్స్ రీన్యూవల్, మోడిఫికేషన్ మీ రిజిస్ట్రేషన్ మరియు లైసెన్స్ నమోదుకు మీరు తీసుకురావాల్సిన డాక్యుమెంట్స్ ఆధార్ కార్డు,ఫోటో %చీ% పాన్ కార్డు,కరెంట్ బిల్లు %×ూ% ట్రేడ్ లైసెన్స్ లైసెన్స్/రిజిస్ట్రేషన్కి మీరు చెల్లించవలసిన ఫీజు 100/- నుండి 5000/- వరకు ఉంటుంది (మీ టర్నోవర్ ఆధారంగా) అందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాల్సిందిగా ఆయన సూచించారు ఈ తనిఖీలలో ఫుడ్ శాంపిల్స్ అసిస్టెంట్ నజీర్, సిబ్బంది, అరవింద్ పాల్గొన్నారు.

## జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో నాలెడ్జ్ ఐకాన్ విద్యార్థుల మెరిసే ప్రదర్శన




కుత్బుల్లాపూర్ డిసెంబర్ 18 (అరుణ ప్రభ) : జాతీయ స్థాయిలో నిర్వహించిన 'నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్%-%2025' పోటీల్లో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు మొత్తం 3 బంగారు, 2 వెండి, 2 కాంస్య పతకాలు సాధించి పాఠశాలకు ఘన విజయం అందించారు. ఆదివారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలకు ప్రముఖ సినీ నటుడు డా. సుమన్ తల్వార్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేష్ కుమార్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధనతో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా 130వ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి పాఠశాలను సందర్శించి జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ అందించిన మాస్టర్ బాలు ప్రసాద్, మాస్టర్ శైలజలను ప్రత్యేకంగా అభినందించారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ యాజమాన్యం, శిక్షకులకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ విజయం భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలకు దారి తీస్తుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి

**పాతూరి సుధాకర్ రెడ్డి మేడ్చల్ నగర వందేమాతర కమిటీ.**




ఆరుణ ప్రభ న్యూస్ : మేడ్చల్ జిల్లా మేడ్చల్ పరిధిలోని బుధవారం రోజున ఉదయం 9 గంటలకు వివేకానంద విగ్రహం నుండి ర్యాలీ గా విద్యారలు యువకులు దేశాభక్తుల ప్రాణ త్యాగలకు ప్రేరణ మంత్రం స్వాతంత్ర ఉద్యమనికి, లక్షల మంది దేశా భక్తుల ప్రాణ త్యాగాలకు ప్రేరణ మంత్రం వందేమాతర గీతం రచించి 150 . సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాజకీయ సామజిక సంస్థల నాయకులు కలిసి %వీణా% కార్యాలయ మైదానంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో వందేమాతర గీతాన్ని పూర్తి గా ఆలాపన చేశారు. ఈ సమావేశం ఉద్దేశించి మేడ్చల్ సర్కిల్ పోలీస్ INISPECTORసత్యనారాయణ. మాట్లాడుతు విద్యార్థులు యువకులు ప్రతి భారతీయుడు తమ తమ వృత్తుల్లో చేసే పనుల్లో దేశం దేశా అభివృద్ధి కొరకు పని చెయ్యాలని కోరారు. పాతూరి సుధాకర్ రెడ్డి, శైలజ హరినాద్ వేముల శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ బీజేపీ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మాట్లాడుతు దేశం కొరకు వందేమాతర నినాదం తో లాఠీలు, తుటాలకు ఎదురు నిలిచి లక్షల మంది ప్రాణ త్యాగలతో వెయ్యి సంవత్సరాల విదేశీ ముస్లిం బ్రిటిష్ పాలకుల అరాచక హత్యాచారాల బానిసత్వం నుండి మనకు స్వాతంత్రం వచింది. అలాంటి స్వాతంత్రన్ని నిలుపు కొని దేశాన్ని దేశా సకల జనుల అభివృద్ధి హితం లక్షల సంవత్సరాల భారతీయ సంస్కృతి హిందూత్వాన్ని రక్షించాలిసిన బాధ్యత ప్రతి భారతీయుడిది మనమందరం కలసి ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు.

మేడ్చల్ నగర
వందేమాతర కమిటీ.

# రోడ్డు కబ్జాకు మాజీ కౌన్సిలర్ యత్నం

–స్థానికుల అండతో అడ్డుకున్న తాజా మాజీ కౌన్సిలర్

రోడ్డేనంటూ స్పష్టం చేసిన అధికారులు

కామారెడ్డి డిసెంబర్ 17 **(అరుణ ప్రభ న్యూస్ )** : కామారెడ్డి పట్టణంలోని 40వ వార్డులో రోడ్డును కబ్జా చేయడానికి ఓ మాజీ కౌన్సిలర్ విశ్వ ప్రయత్నం చేశారు. కాగా స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ విజయ్ భాస్కర్ గౌడ్ కు ఈ విషయాన్ని స్థానికులు వివరించారు. మొన్నటి వరకు ఇక్కడ విజయ్ భాస్కర్ గౌడ్ కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహించారు. అయితే అంతకు ముందు ఇతర వార్డులో కౌన్సిలర్ గా పని చేసి పక్క వార్డులో పోటీ చేసి ఓడిపోయి అధికార పార్టీ లో చేరిన ఆ మాజీ కౌన్సిలర్ ఆ రోడ్డు భూమిపై కన్నేశాడు. స్థానికంగానే నివాసం ఉండడంతో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉందో అక్కడ పాగా వేయాలనే ప్రయత్నం గట్టి గానే చేశాడని స్థానికులు పేర్కొన్నారు. అయితే 40వ వార్డులో శివాలయం వెనుక వైపు 50 ఫీట్ల రోడ్డు ఉంది. ఆ రోడ్డు నిర్మాణం జరగాల్సిన ఉన్న కొన్ని అనివార్య కారణాల వల్ల జరగలేకపోయింది. కాగా అక్కడ మురుగు నీరు, ఇతర నీరు చేరి పెద్ద నిర్మానుష్య ప్రాంతంగా మారింది. ముళ్ల పొదలు, చెట్లు పెరిగిపోవడం..అటు నుంచి రోడ్డు లేదన్నట్లుగా ఆ ప్రాంతం మారడంతో ఆ మాజీ కౌన్సిలర్ కు కలిసి వచ్చినట్లయింది. అనుకున్నట్లుగానే గుట్టు చప్పుడు కాకుండా ఆ రోడ్డును కబ్జాకు యత్నించాడు. హద్దు రాళ్లు పాతి కబ్జా చేయాలని చూశాడు. దీంతో స్థానిక కాలనీ వాసులు గమనించి మొన్నటి వరకు కౌన్సిలర్ గా పని చేసిన విజయ్ భాస్కర్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనే విషయాన్ని క్షుణ్ణంగా మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. నిర్మానుశ్య ప్రాంతంగా ఉండడంతో కబ్జా చేయాలని చూస్తున్నారని .. దీనిని మున్సిపల్ మాస్టర్ ప్లాన్ లో చూడాలని అధికారులకు సూచించారు. దీంతో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లారు. మాస్టర్ కాపీ పరిశీలించగా సర్వే నెంబరు 832లో మొత్తం 50 ఫీట్లు రోడ్డేనని ఇక్కడ ఎవరి ఫ్లాటు లేదని సంబంధిత మున్సిపల్ అధికారులు తేల్చారు. హద్దులు పాతడం ఆపి .. పాతిన హద్దు రాళ్లను వెంటనే తొలగించాలని హెచ్చరించారు. దీంతో ఉదయం కబ్జాకు పెట్టేందుకు హద్దు రాళ్లు పాతగా సాయంత్రం లోగా అటు తాజామాజీ కౌన్సిలర్, ఇటు అధికారుల చర్యలతో రోడ్డు అక్రమ కబ్జా కాకుండా చూశారు. ఇటువంటి చర్యలు మంచివి కావంటూ స్థానిక కాలనీ వాసులు సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో కబ్జాల పరంపర ఏదో మూలన కలవరపెడుతూనే ఉంది. ఇటువంటి చర్యలకు ఎవరూ పాల్పడిన ఉపేక్షించొద్దు అంటూ స్థానికులు మున్సిపల్ శాఖ అధికారులకు వివరించారు. ఇటువంటి చర్యల వల్ల స్థానికులు కూడా తీవ్ర ఇబ్బందుల పాలు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. కాగా సమాచారం ఇచ్చిన వెంటనే తాజామాజీ కౌన్సిలర్ విజయ్ భాస్కర్ గౌడ్ స్పందించి అధికారులను అప్రమత్తం చేయడం.. నిజాలను పరిశీలించాలనే సూచన దృష్ట్యా కబ్జా ప్రయత్నం విఫలం అయింది. అయినప్పటికీ ఇటువంటి చర్యలు జరగకుండా అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరారు.

## మంగళపర్తి గ్రామంలో స్థానిక పోరులో హస్తందే హవా

గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం

ఏకగ్రీవ వార్డ్ అభ్యర్థికి ఉప సర్పంచ్ పదవి ఇవ్వటంతో గ్రామ ప్రజల్లో గుసగుసలు

ఉప సర్పంచ్ పదవి కోసం రసభస

నారాజ్ లో ఉన్న వార్డ్ మెంబర్లు

గ్రామంలో యువత దారి ఎటువైపు?

రెండు వార్డ్ మెంబర్లు ఏకగ్రీవం

గ్రామాభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్న సర్పంచ్







మెదక్ జిల్లా బ్యూరో అరుణ ప్రభ డిసెంబర్ 17 : గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంగళపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గాలి వీచింది గ్రామంలో సర్పంచ్ ఏకగ్రీవం గ్రామంలో 10 వార్డులు ఉండగా రెండు వార్డులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మిగతా వార్డులు బరిలో ఉండగా బిజెపి పార్టీ అభ్యర్థి ఒక వార్డ్ నెంబర్ విజయం కైవసం చేసుకున్నారు ఏకగ్రీవ వార్డు అభ్యర్థికి ఉప సర్పంచ్ పదవి ఇవ్వడంతో గ్రామ ప్రజల్లో గుసగుసలు గ్రామంలో ఉప సర్పంచ్ పదవి కోసం పదవ వార్డు నెంబర్ వాగ్వాదానికి తెర లేపారు పార్టీ సభ్యులు శాంతిపరచడంతో గొడవ సద్దుమణిగింది గ్రామంలో యువత దారి ఎటువైపు భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారనుంది రెండు వార్డ్ మెంబర్ల ఏకగ్రీవం గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్న గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధికి పాటుపడతానన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం





**(అరుణ ప్రభ న్యూస్ )** : మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో బుధవారం గురుస్వాములు బజార్ రంజిత్ గౌడ్, కృష్ణమూర్తి, తాడెం రామచంద్రం,యాదగౌడ్, ల ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజులు అయ్యప్ప స్వాములు కటోర ఉపవాస దీక్షలను పూర్తిచేసుకుని అయ్యప్ప స్వామి వారికి ధూప దీప నైవేద్యాలను సమర్పించి ఇరుముడితో శబరి యాత్ర బయలుదేరమన్నారు. ఆ హరిహర పుత్రుని అయ్యప్ప స్వామి కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నామన్నారు అనంతరం అయ్యప్ప స్వాములు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి శోభయాత్రగా ఇరుముడితో శబరి కొండ హరిహరపుత్ర దర్శన భాగ్యం కొరకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పెద్ద పైడి నవీన్ రెడ్డి, వీరమల్లు బాలకృష్ణ, నాయిని వెంకటేశం, కల్వకుంట సర్పంచ్ అందే కొండల్ రెడ్డి, బాల్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,,ధనంజయ, నరేష్ గౌడ్,కృష్ణ కాంత్, శ్రావణ్,సతీష్, హరి, నవీన్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్మికులకు దుప్పట్ల పంపిణీ



శేరిలింగంపల్లి : డిసెంబర్ 17: (అరుణ ప్రభ న్యూస్) : రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జిహెచ్ఎంసి కార్మికులకు దుప్పట్లను మియాపూర్ డివిజన్ బీజేపీ నాయకుడు గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేయడం హర్షణీయమని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బుధవారం రోజు మియాపూర్ డివిజన్ జేపీ నగర్ కాలనీ కమాన్ వద్ద, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ కార్మికుల కోసం సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంద నీ, రోజు పొద్దున్న లేచి నగర పరిశుభ్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూ, వారి సేవలకు గౌరవానివ్వడం, అండగా నిలవడమే మన కర్తవ్యమని అన్నారు. వారి సేవలను గుర్తుచేస్తూ ఈరోజు వారికి అండగా నిలుస్తూ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన గణేష్ ముదిరాజ్ ను అభినందించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారికి సాధ్యమైనంత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, మాజీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, శ్రీనివాస్, వినోద్ యాదవ్, విజయేందర్, , నాగులు, శివారెడ్డి, రాము, బాబు, భాష శివా, మల్లేష్ శివరాజ్, సోనూ, రవీందర్, శ్రీధర్, రాహుల్ ,కాలనీ వాసులు సుమన్, మహేష్, మరియు జిహెచ్ఎంసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ


రాపోలు సందీప్ జయంతి సందర్భంగా పాల్గొన్న డాక్టర్ రాపోలు రాములు



డిసెంబర్ 17, **(అరుణ ప్రభ న్యూస్ )** : బోడుప్పల్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు తనయుడు రాపోలు సందీప్ 34వ జయంతి సందర్భంగా, రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ రాపోలు సువర్ణ ఆధ్వర్యంలో, డాక్టర్ రాపోలు రాములు ఫెడరేషన్ సభ్యులు కరుణారథం వృద్ధ ఆశ్రమంలో, డిలైట్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు చేరిష్ ఫౌండేషన్ లో వృద్ధులకు, విద్యార్థినీ విద్యార్థులకు పండ్లు తినుబండారాలు సుమారుగా 250 వరకు అందజేశారు, తన తనయుడు సందీప్ ఈ లోకంలో లేకున్నా తన జ్ఞాపకాలు ఎప్పుడు కదులుతూనే ఉంటాయని తన వల్ల వృద్ధులకు ఇలాంటి సేవ చేయడం వారి యోగక్షేమాలు చూడడం నాకు ఎంతో మధుర జ్ఞాపకాలుగా ఉంటాయని తన తనయుడు లేని లోటును ఇలాంటి కార్యక్రమాలలో నిమగ్నమైనందుకు నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని,రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు, బట్టలు ఇలాంటివి నిరుపేదలకు పంపిణీ చేశామని వారికి ఉపయోగపడుతున్నందుకు ఎంతో గర్వంగా ఉన్నదని, రాపోలు సందీప్ ఎప్పుడు మా మనసులో ఉంటాడని తనను మరువలేక పోతున్నామని ఈ కార్యక్రమంలో సోదరీమణులు చైతన్య రాపోలు, సంధ్యా రాపూలు, సౌజన్య రాపోలు ఫెడరేషన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ప్రెసిడెంట్ అబ్రహం లింకన్, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ట్రెజరర్ బొజ్జూరి శ్రీనివాస్ గుప్తా, మల్లేష్, రామచందర్ మరియు ఫెడరేషన్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న డాక్టర్ బాలు

తలసేమియా చిన్నారుల కోసం చేస్తున్న రక్తదాన సేవలకు గుర్తింపు






కామారెడ్డి డిసెంబర్ 17 **(అరుణ ప్రభ న్యూస్ )** : కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు కు ప్రతిష్టాత్మకమైన ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 2023-24,2024-25 సంవత్సరాలలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి ఐదు వేల యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కిందని తెలియజేశారు.భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా ఈ గుర్తింపు రావడం జరిగిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు.

## గ్రామంలో దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుందాం

– సర్పంచ్ వర్సమంగమ్మ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం



**(అరుణ ప్రభ న్యూస్ )** : రాబోయే మూడు సంవత్సరాలలో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేత దశలవారీగా ఇల్లు మంజూరు చేయించుకొని నిర్మించుకుందామని ఉప్పుసాక నూతన సర్పంచ్ వర్స మంగమ్మ అన్నారు. మండల పరిధిలోని ఉప్పుసాక గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులైన కొర్స గాంధీ, గుగులోత్ నాగేశ్వరావుల ఇళ్ల నిర్మాణ స్లాబ్ పనులను బుధవారం ఆమె కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెచ్చి గ్రామ అభివృద్ధికి బాటలు వేద్దాం అని అన్నారు. ఇప్పటికే 33 ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నియోజకవర్గ శాసనసభ్యులు వెంకటేశ్వర్లు మంజూరు చేశారని వాటిలో కొన్ని పూర్తి కావడం మరికొన్ని నిర్మాణ దశలు ఉన్నాయని పేర్కొన్నారు. తన మీద నమ్మకంతో తనను గెలిపించిన గ్రామస్తులకు రుణపడి ఉంటానని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు మండల స్థాయి నాయకులను, గ్రామ కమిటీని, గ్రామంలోని అన్ని స్థాయిల నాయకులను, వార్డు సభ్యులను, పెద్దలను సమన్వయం చేసుకుంటూ గ్రామ అభివృద్ధిలో సంక్షేమ పథకాలు అమలులో గ్రామం మండలంలోని మొదటి స్థానంలో ఉండేలా ప్రయత్నం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కందుల రాంబాబు ,సీనియర్ నాయకులు వర్స లక్ష్మయ్య ,ఎడమ రామారావు, ఉపాధ్యక్షులు కొర్స వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు కొర్స వెంకట్, సోడే చంటి, తాటి దానియేలు, పట్టాభి, జారే లక్ష్మయ్య, ముర్రం రాంబాబు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం నాగమణి కి ఆర్థిక సాయం

మెసెంజర్ నాగమణిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం



**(అరుణ ప్రభ న్యూస్ )** : బూర్గంపాడు మండల విద్యావనరుల కేంద్రంలో అటెండర్ గా గత 15 సంవత్సరాలు గా విధులు నిర్వహిస్తున్న నాగమణికి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా సంఘం తరపున బుధవారం 31,000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చందుబట్టు మాట్లాడుతూ గత నెలలో విధి నిర్వహణలో భాగంగా ఆఫీస్ కి వస్తున్న క్రమంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందని ఆపరేషన్ కి దాదాపు రెండు లక్షలు ఖర్చు అయిందని తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మెలో భాగంగా ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసి ఉంటే వారికి హెల్త్ కార్డ్ ఉండేదని ఆమెకు ఆర్థిక భారం తగ్గేదని పేర్కొన్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి నాగమణి కి రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కమిటీ తరుపున ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిద్దు, మహిళా అధ్యక్షురాలు తులసి, నాయకులు మోహన్, రామకృష్ణ, కుమారి, నరేష్ పాల్గొన్నారు.

## ‘ఇందిరమ్మ ఇల్లు’ భూమిపూజ కార్యక్రమాలు పాల్గొన్న మాజీ కార్పొరేటర్ బొమ్మ కళ్యాణ్



డిసెంబర్ 17, **(అరుణ ప్రభ న్యూస్ )** : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్‌లో పడిగెం బాలమ్మ మరియు కార్వాన్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘ఇందిరమ్మ ఇల్లు’ భూమిపూజ కార్యక్రమాలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలకు మాజీ స్థానిక కార్పొరేటర్ బొమ్మక్ కల్యాణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజలతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన బొమ్మక్ కల్యాణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు,గృహనిర్మాణ సహాయం రూ. 5 లక్షలు పథకం వలన ఎన్నో సంవత్సరాలుగా గృహావసరాల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఒక గొప్ప ఆశాకిరణం ప్రస్ఫుటించిందని పేర్కొన్నారు. ఈ పథకం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న అత్యంత ప్రజాహిత కార్యక్రమమని అభినందించారు.స్థానిక కాలనీలో చాలా ఏళ్లుగా ఉన్న గృహ సమస్యలు పరిష్కార దిశగా వేగంగా సాగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజల కలల ఇల్లు త్వరలోనే సాకారం కావాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక నివాసులు, రాజీవ్‌నగర్ ఫేజ్%–%2 ప్రధాన కార్యదర్శి డమర నరేష్, అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఊరటి మహేష్, ప్రధాన కార్యదర్శి రహీం ,అంబేద్కర్ నగర్ ఫేజ్%–%3 అధ్యక్షుడు సత్యం చారి, జాయింట్ సెక్రటరీ పి. రాహుల్, క్యాషియర్ బొమ్మరాతి మురళి, భీమ్ మాడెం, ఎల్లయ్య, ఇండిరమ్మ ఇల్లు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రమాదాలు, సమస్యలు, అవసరాలను స్థానికులు బొమ్మక్ కల్యాణ్ కుమార్ గారికి వివరించగా వాటిని పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనేక కుటుంబాల ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ గృహపథకం ఒక మహత్తర దశగా నిలుస్తుందని, త్వరలోనే ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని ఆకాంక్షించారు. చివరిగాు ప్రజల ఆశీస్సులు, విశ్వాసం తనకు ఎప్పటికీ శక్తినిస్తాయని, బోడుప్పల్ అభివృద్ధి కోసం తన సేవ మరింత బలోపేతం అవుతుందని బొమ్మక్ కల్యాణ్ కుమార్ తెలిపారు.

## ఐటీసీ కార్మికులకు న్యాయం చేయాలి హెచ్ఆర్పిఎస్

ఎన్నో సంవత్సరాలుగా కర్మాగారాన్ని నమ్ముకుని పనిచేస్తున్న కార్మికులకు వారి అనుభవను బట్టి పర్మెంటు పాలసీని అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యమే ప్రత్యేక అగ్రిమెంటు చేయాలని డిమాండ్ చేసిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ బూర్గంపాడు మండల కమిటీ.



**(అరుణ ప్రభ న్యూస్ )** : బూర్గంపాడు మండలం సారపాక కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా నియోజకవర్గ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దుగ్గంపూడి వెంకటరెడ్డి మాట్లాడుతు... ఇటీవల ఐటీసీ కర్మాగారంలో జరుగుతున్న పర్మినెంట్ పారదర్శనంగా జరగటం లేదని పలువురు లంచాల కింద 20 నుండి 30 లక్షలు వసూలు చేస్తున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయని, కాంట్రాక్ట్ కార్మికు న్యాయం చేయాలని కోరుతున్నారు. కార్మికుల హక్కులను హరిస్తే ఊరుకునేది లేదని చట్టపరంగా కార్మిక హక్కులు వారికి కల్పించాలని ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి న్యాయం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు ప్రత్యేక వేతన ఒప్పందం చేయాలని డిమాండ్. ఈ ప్రాంతంలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులకు స్థానికుల పిల్లలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు ఐటిసి యాజమాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కర్మాగారం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతోందని ఇది సరైన పద్ధతి కాదని ఇక్కడ అన్ని రకాల కాలుష్యాల్ని భరిస్తుంది స్థానికులేనని వారికి అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించాల్సిన బాధ్యత ఐటిసి కర్మాగారంపై వారి యాజమాన్యంపై ఉందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో యువతకి మహిళలకు ఉద్యోగాలు ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నానని ఇక్కడ కర్మాగారంలో వారందరికీ కూడా ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కర్మాగారంపై ఉందని కార్మికులకు ప్రత్యేకమైనటువంటి అగ్రిమెంటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈసారి అగ్రిమెంటు అదే విధంగా జరగాలని డిమాండ్ చేశారు. ఈసారి జరిగే పర్మినెంట్ పాలసీ ప్రక్రియ సక్రమంగా న్యాయబద్ధంగా జరగాలని లేని పక్షంలో ఆందోళన బాట పట్టే పరిస్థితి కార్మికులకు వస్తుందని కార్మికులందరికీ న్యాయం జరిగే వరకూ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సభ్యులు అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, వలదాసి వెంకట నరసింహ, నాగోతు భాస్కర్, పప్పుల జయ, డి. చంద్రశేఖర్, దామెర ఆదినారాయణ, రంగు రాంచంద్రావు, బలరాం తదితరులు.

## ఆర్ జి ఐ ఏ ఇన్స్పెక్టర్ సంజీవను కలిసిన మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్



అరుణ ప్రభ శంషాబాద్ డిసెంబర్ 17:ఇటీవల నూతన బాధ్యతలు చేపట్టిన శంషాబాద్ ఆర్.జి.ఐపోలీస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ సంజీవ ను మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన సంజీవను బుధవారం పురపాలక మాజీ కౌన్సిలర్ జాంగిర్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిషన్ జి. తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగింపును తీవ్రంగా ఖండించిడం పై

మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

మేడ్చల్ జిల్లా మేడ్చల్ ఉపాధి హామీ చట్టం పేరు మార్చి పథకాన్ని

కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తోంది

పార్లమెంట్ లో హడావిడిగా బిల్లులు ఎందుకు తెస్తున్నారు?

తక్షణమే బిల్లులు ఉపసంహరించుకోవాలి



**(అరుణ ప్రభ న్యూస్ )** : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకాన్ని పట్టణాల్లో సైతం మరింత విస్తరిస్తామని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేస్తూ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తీవ్రంగా ఖండించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని. అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ. ఇప్పటికే ఉపాధి హామీకి కుంటిసాకులు చెప్తూ నిధుల్లో కోతలు విధిస్తున్నారు. గాంధీ పేరు మార్చి మహాత్మా గాంధీని అవమాన పరుస్తున్నారు. కరోనా సమయంలో దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ ఉపాధి కల్పించింది.కేంద్ర ప్రభుత్వం పేదల పొట్టలు గొట్టే ప్రయత్నం చేస్తుంది, పథకం పేరులో నుంచి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గం, ఇది గ్రామీణ పేదల సంక్షేమాన్ని దెబ్బతీసే తిరోగమన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా పథకం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం పేరు మార్పు కాదని.. గాంధీజీ స్ఫూర్తితో వచ్చిన ఈ పథకం తాత్విక పునాదులపై చేసిన దాడి అని ఆరోపించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం,సమాజంలోని చివరి వ్యక్తికి ప్రాధాన్యత ఇవ్వాలన్న ఆయన ఆశయాలకు ఈ చట్టం ప్రతీక అని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ గుర్తుచేశారు.

## కుష్టు వ్యాధిని ముందే గుర్తిస్తే నివారణ సాధ్యం



**(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాబాద్ అర్బన్,డిసెంబర్.17 ఇంటింటి సర్వే ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 18 వ తేది నుండి 31 వ తేది వరకు నిర్వహిచే కుష్టు వ్యాధి కేసుల గుర్తింపు కార్యక్రమము లో ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని, రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు. గృహ సందర్శనలో ఆశా కార్యకర్తలు కుటుంబంలోని ఇంటి సభ్యులందరినీ క్షుణ్ణంగా పరీక్షించాలని పేర్కొన్నారు. కుష్టు వ్యాధి వంశ పారం పరంగా వచ్చే వ్యాధి కాదని, ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స ఉచితంగా లభిస్తుందని తెలిపారు

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు

ఎలక్షన్ సరళి, పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా శబరీష్





17 డిసెంబర్ మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు మరియు ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తారని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారుల కు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ భద్రత పరమైన పలు సూచనలు చేశారు.

## పట్టణ కేంద్రంలో అధునాతన సౌకర్యాలతో ఏ వి డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభం

తక్కువ ధరలకే రోగులకు పరీక్షలు నిర్వహించండి


ఎమ్మెల్యే డా మురళీ నాయక్





17 డిసెంబర్ మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాబాద్ పట్టణంలో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఏ వి డయాగ్నస్టిక్ సెంటర్ను ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ డిసిసి అధ్యక్షురాలు డా భూక్యా ఉమా మురళీ నాయక్ ప్రారంభించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఆయన ఈ సందర్భంగా డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శివంపేట్ లో భారీ పోలీస్ బందోబస్తు మధ్య పోలింగ్





శివంపేట డిసెంబర్ 17 అరుణ ప్రభ న్యూస్ : స్థానిక సంస్థలు ఎన్నికల భాగంగా మండల కేంద్రమైన శివంపేటలో బుధవారం జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో శివంపేట్ లో ఇలాంటి ఆహ్వానియ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా శివంపేటలో భారీగా పోలీస్ బంధువస్తు మధ్య పోలింగ్ నిర్వహించారు. జిల్లా అడిషనల్ ఎస్పీ మహేందర్. తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్. సీఐ రంగాకృష్ణ ఎస్సై మధుకర్ రెడ్డి పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు ముందు జాగ్రత్తలు ఇరుగువారు ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్న ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించారు. ఎన్నికల అధికారులు ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. తాసిల్దార్ కమలాద్రి పర్యవేక్షించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికిలో ఎంపీ ఓ తిరుపతిరెడ్డి ఎన్నికల సిబ్బంది దయానంద రెడ్డి నరేందర్ రెడ్డి స్వామి తదితరులు ఉన్నారు

# రైల్వే డిపో మనదే ఎవరూ ఆందోళన చెందొద్దు

రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుగుతున్నాయి.

ముఖ్యమంత్రి దృష్టికికూడా తీసుకెళ్లాము

మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల అభివృద్దే నాలక్ష్యం.

ప్రజాపాలనలో అత్యధిక సర్పంచ్ స్థానాల గెలుపు

ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్



17 డిసెంబర్ మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : రైల్వే మెయింటనెన్స్ మెగా డిపో మహబూబాబాద్ లోనే ఏర్పాటవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని స్వాగతిస్తూ బుధవారంనాడు ఎమ్మెల్యేకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, రాష్ట్ర బిసి నేత శంతన్ రామరాజు ఎమ్మెల్యేను బొకే శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర రైల్వేశాఖ ప్రకటించిన రైల్వే మెయింటనెన్స్ డిపోను సాధించి తీరుతామని అన్నాడు. 908కోట్లతో రైల్వే డిపోను ఏర్పాటు చేసేందుకు నిత్యం రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఈ మెగా ప్రాజెక్టు ఖాజీపేటకు తరలి పోతుందనే దానిలో వాస్తవం లేదన్నాడు. ఈవిషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దన్నాడు. ఈరైల్వే డిపోకోసం మూడొందల ఎకరాలు స్థల సేకరణ కూడా దాదాపు పూర్తి అయిందని అన్నాడు. ఈప్రాంత అభివృద్ధి కోసం యువత ఉపాధి కోసం నిత్యం పోరాడుతూనే ఉంటానని అన్నాడు. మానుకోటకు కావాల్సిన అవసరాలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తున్నానని అన్నాడు. గత దశాబ్దకాలంలో లేని అభివృద్ధి ఈ రెండేళ్లలోనే జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు మెచ్చిన ప్రజలు స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక స్థానాలలో గెలిపించారని హర్షం వ్యక్తంచేశారు. వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ సంపూర్ణ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారని అన్నాడు. వచ్చే మూడేళ్ళలో మానుకోట రూపురేఖలు మారిపోయే విధంగా అభివృద్ధి సాగుతుందన్నాడు ఇంకా ఈకార్యక్రమంలో ప్రైవేట పాఠశాల యాజమాన్యం జిల్లా నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, బేతోలు కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దేల మహేష్, ఉపేందర్, సిరిపురం వీరన్న, గోనె శ్యామ్, నారాయణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మల్లారెడ్డి లో పెద్దపు పెద్దపులి సంచారం



అరుణ ప్రభ న్యూస్ : కామారెడ్డి జిల్లా మూడు రోజుల్లో మూడు సార్లు పశువుల మందపై దాడి తాజాగా దోమకొండ మండలం అంబర్ పేట గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలోని కట్టేసి ఉన్న దూడపై పెద్దపులి దాడి భయాందోళనలో గ్రామస్తులు, సమీప గ్రామస్తుల ప్రజలు పెద్దపులి కోసం బోన్ ఏర్పాటు చేయాలంటూ డిమాండ్ చేసిన గ్రామస్తులు. ట్రాకింగ్ కెమెరాలు ఏర్పాటు చేసి పెద్దపులి జాడకోసం ఫారెస్ట్ అధికారుల గాలింపు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న అటవీశాఖ అధికారులు. పెద్దపులి సంచారం పల్లెలను వణికిస్తున్నది. మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, ఫరీద్‌పేట, దోమకొండ మండలంలోని అంబారిపేట, సంగమేశ్వర్, భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డిలో పెద్దపులి అలజడి సృష్టించింది. మంగళవారం వేకువ జామున భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి శివారులో ఆవు, సంగమేశ్వర్‌లో దూడ, అంబారిపేటలో ఓ లేగదూడపై దాడిచేసి చంపింది. పెద్దపులి సంచారం పల్లెలను వణికిస్తున్నది. మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, ఫరీద్‌పేట, దోమకొండ మండలంలోని అంబారిపేట, సంగమేశ్వర్, భిక్కనూర్ మండలంలోని పెద్దమల్లారెడ్డిలో పెద్దపులి అలజడి సృష్టించింది. మంగళవారం వేకువ జామున భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి శివారులో ఆవు, సంగమేశ్వర్‌లో దూడ, అంబారిపేటలో ఓ లేగదూడపై దాడిచేసి చంపింది. ఘటనా ప్రాంతాలను పరిశీలించిన అటవీశాఖాధికారులు అంబారిపేట, సంగమేశ్వర్, పెద్దమల్లారెడ్డి, చుక్కాపూర్ అటవీ ప్రాంతాలను కామారెడ్డి డీఎఫ్‌వో నిఖిత, ఎఫ్‌డీవో రామకృష్ణ , ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో రమేశ్ మంగళవారం పరిశీలించారు. పెద్దపులి పాదముద్రలు, ట్రాప్‌కెమెరాల్లో చిక్కిన దృశ్యాలను ఆధారంగా చేసుకొని, ఎటువైపు నుంచి వచ్చిందో అదే దారిలో పెద్దమల్లారెడ్డి, సంగమేశ్వర్, అంబారిపేట, ఫరీద్‌పేట, చుక్కాపూర్ మీదుగా నిజామాబాద్ జిల్లాలోని సిర్నాపల్లి అడవులకు వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. మళ్లీ వచ్చే అవకా శం ఉన్నదా అనే విషయంపై కచ్చితంగా చెప్పలేమని అ ధికారులు తెలిపారు.పులిదాడిలో మృతిచెందిన పశువు ల యజమానులకు పరిహారం అందజేస్తామన్నారు. ట్రాప్ కెమెరాలో పెద్దపులి కదలికలు రెండు రోజుల నుంచి పెద్దపులి దాడి జిల్లాలో కలకలం రేపుతున్నది. అంబారిపేట, సంగమేశ్వర్, పెద్దమల్లారెడ్డి అటవీ ప్రాంతంలో పెద్దపులి కదలికలను గుర్తించడానికి దాడి చేసిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి చిత్రాలు రికార్డయినట్లు అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలి రమేశ్, మాచారెడ్డి రేంజ్ ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో అటవీ ప్రాంతంలో పశువులను ఎట్టిపరిస్థితుల్లో కట్టేయ్యవద్దు. అడవిలో పెద్దపులికి ఆహారం లభించకపోతే అది ఏ దారి గుండా వచ్చిందో అదే దారిలో వెళ్తుంది. అటవీ ప్రాంతం వైపు పొలాలు ఉండే రైతులు ఒంటరిగా వెళ్లవద్దు . పశువులను ఇంటి ఆవరణలోనే కట్టేసుకోవాలి. సాయంత్రం 5 గంటల అనంతరం ఎవరూ కూడా పొలాల వద్దకు వెళ్లరాదు.

# మీ ప్రచారాలు మాకు తెలుసు ప్రశ్నించే ముందు తెలుసుకోండి

ఐఎన్టియుసి నాయకుల మాటలని తీవ్రంగా కండించిన

తెలుగుదేశం టిఎన్టియుసి నాయకులు కార్యకర్తలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం



అరుణ ప్రభ న్యూస్: సారపాక కూటమి అభ్యర్థి శివరాం కిషోర్ నాయక్ గెలుపుకి కృషిచేసిన తెలుగుదేశం టిఎన్టియుసి కార్యకర్తలకు అభిమానులకి నమస్కారం.... ప్రస్తుత పినపాక గౌరవ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తుళ్లూరు బ్రహ్మయ్య, ఎన్నికల విషయమై మా వద్దకు వచ్చి సపోర్ట్ చేయమని కోరగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరిక మేరకు గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి యూనియన్ సపోర్ట్ చేయడం జరిగింది అలానే మరల మొన్నటి సర్పంచ్ ఎన్నికలలో గౌరవ ఎమ్మెల్యే మరల సారపాక సర్పంచ్ అభ్యర్థి కి మద్దతు పలకమని మా మండల పార్టీ అధ్యక్షులు తాలూరి జగదీశ్వర్ రావు ని కోరగా తెలుగుదేశం టిఎన్టియుసి సపోర్ట్ చేయడం జరిగింది కావాలంటే గౌరవ ఎమ్మెల్యే ని అడిగి తెలుసుకోండి బూర్గంపాడు సర్పంచ్ సీటు టిడిపికి కేటా ఇస్తామని మధ్యాహ్నం 12 గంటలకు చెప్పి మోసం చేసినందుకు అక్కడ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి కి మద్దతు ఇవ్వడం జరిగింది అలానే సమితి సింగారంలో టిడిపి సర్పంచ్ అభ్యర్థికి 1000 ఓట్లు వచ్చాయి అది మీకు తెలుసా లేదా మీరు అన్న 50 ఓట్లు ముమ్మాటికీ తప్పుడు వార్త.... మమ్మల్ని మా కార్యకర్తలని మా నాయకుడు చంద్రబాబు ఏమన్నారో మీకు తెలుసా, నీ నాయకుడిని మీ అధిష్టానం ఏమంటుందో నువ్వు తెలుసుకో ముందు... అసలు మీ సారపాక కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థికి నీవు ఎప్పుడు మద్దతు ఇచ్చావు ఎక్కడ మద్దత్తు ఇచ్చావు,ఎలక్షన్లకి మూడు రోజుల ముందు మద్దతు ఇచ్చి మూడు వార్డులలో మీరు ఏమి చేశావు సారపాక ప్రజలు అందరికి తెలుసు.. నువ్వు మీ నాయకులు మీ యూనియన్ సారాపాక ఐటీసీలో 1200 ఓట్లు ఉన్న చోట గెలవాలేకపోయారు నిన్ను మా నాయకులు మా యూనియన్ రెండుసార్లు చిత్తుచిత్తుగా వొదించడం జరిగింది అది సారపాక ప్రజలందరికీ తెలిసిందే.. అలానే ఐటీసీలో కాంట్రాక్ట్ కార్మికుల సి ఫోర్ ఎల్ ని పెట్టింది తీసుకొని వచ్చింది మీ కాంగ్రెస్ అనుబంధ ఐఎన్టియుసి మాజీ నాయకులు మారం వెంకటేశ్వర్ రెడ్డి (12వ వేతన ఒప్పందంలో ) కదా వారు వారి టీమ్ సభ్యులు సంతకాలు చేసింది వారి వేతన ఒప్పందం పేపర్స్ లో అందరికి తెలిసిందే గా.... కాలనీలో కూటమి సర్పంచ్ అభ్యర్థి కుటుంబ సభ్యులు కిషోర్, ప్రచారానికి వస్తే మీ ఐఎన్టియుసి నాయకులు కేడర్ ఎక్కడ ఉన్నారు,మీ ఐఎన్టియుసి ఆఫీస్ బ్యారేర్ ఎవరికీ ఎటు పని చేశారు,ఎవరికీ ప్రచారం చేశారు ఇప్పుడు నీ ఐఎన్టియుసి బ్యారర్ లు ఒక్కొక్కరిగా ఎందుకు రిజైన్ చేస్తున్నారు... నువ్వు నీ నాయకుడు కలిసి ఒక అమాయకుడికి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ టికెట్ ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి వారిని ఎన్నికలలో గాలికి వదిలేసి బలిపశువును చేసింది మీరు కాదా... నీకు నీ నాయకుడికి అంత సీను ఉంటే నువ్వు మీరు చెప్పిన అభ్యర్థికే సర్పంచ్ అభ్యర్థిగా టికెట్ ఎందుకు తెచ్చుకోలేకపోయావు,వార్డ్ మెంబర్స్ని నిలబెట్టినప్పుడు నీవు మీ టీమ్ ఎక్కడ ఉన్నావు,కాంగ్రెస్ కేడర్ కిషోర్ గెలుపుకు వర్క్ చేసినా కానీ మీ ఐఎన్టియుసి క్యాడర్ ఎటు పనిచేశారు ఎవరికీ పనిచేశారో ఎవరికీ మీరు మద్దతు ఇచ్చారో సారపాక ప్రజలు అందరు చూశారు అందరికి తెలుసు... మోతే పంచాయతీ మేము అడగలేదు మాకు ఇవ్వలేదు ఎవరిచ్చారు ఎక్కడ ఇచ్చారు నిరూపించండి... అలానే తెలంగాణ రాష్ట వెజ్ బోర్డ్ మెంబెర్ అని గొప్పలు చెప్పుకుంటున్న మీరు ఇప్పటివరకు ఐటీసీ లో కాంట్రాక్టు కార్మికులకు మీరు ఏమైనా లాభం చేశారా వారికీ గవర్నమెంట్ తో మాట్లాడి మీ తరుపున ఏమైనా జిఓ లు తెచ్చి మీ ద్వారా ఆర్థికంగా లాభం చేశారా ఇంకా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి..... కావున మీరు మాట్లాడే ముందు అన్ని తెలుసుకొని అచీతూచి మాట్లాడితే బాగుంటుంది అని మీకు తెలియచేస్తున్నాము... ఈ కార్యక్రమం లో మాదినేని నాగేశ్వరావు,నెట్టెం చలపతి,పత్తి కోటి రెడ్డి,కాకర్ల మౌళి, బీవీ సుబ్బారావు, కుందేటి శ్రీనివాస్, కర్రీ వెంకట్,అనిల్, సాయి, సాంబ,గోపిరెడ్డి శ్రీనివాస్, పోలిన శివ మరియు తెలుగుదేశం ఐఎన్టియుసి నాయకులు పాల్గొనడం జరిగింది.

# జైలు కైనా సరే

**వద్దు వద్దు చార్మినార్ జోన్ వద్దు శంషాబాద్ జోన్ ముద్దు**

**దేనికైనా రెడీ రైల్ రాస్తారో ఎన్ హెచ్ 44 రాస్తారో ధర్నాలకు రెడీ**

**దేవులపల్లి బుచ్చిరెడ్డికొన్న మల్ల శ్రీనివాస్**

**శంషాబాద్ మున్సిపాలిటీని చార్మినార్ జోన్ లో విలీనం చేయవద్దు:**

**శంషాబాద్ జేఏసీ స్పష్టం.**






(అరుణ ప్రభ న్యూస్ ) : శంషాబాద్ , డిసెంబర్ శంషాబాద్ మున్సిపాలిటీ చార్మినార్ జోన్ లో విలీనం చేయవద్దని శంషాబాద్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శంషాబాద్ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తాలో శంషాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ముందుగా. అనంతరము హైవేపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రాస్తారోకతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఆందోళనకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శంషాబాద్ ను సపరేట్ జోన్ గానే ప్రకటించాలని కోరారు. ప్రకటన లేనిచో రాబోయే రోజులలో ఉద్యమాన్ని ఉధృతత చేస్తామని హెచ్చరించారు. ప్రజలందరికీ అన్ని సౌకర్యాలు ఉండాలంటే శంషాబాద్ జోన్ గానే ప్రకటించాలని అధికారులను కోరారు. పేద నుంచి ధనికుల వరకు శంషాబాద్ రహదారి సౌకర్యం బస్సు మార్గం నుంచి విమానం మార్గం శంషాబాద్ లోనే అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కనుక ప్రజలకు ఇబ్బంది కలవకుండా శంషాబాద్ ను జోన్ గా చేయాలని అన్నారు చార్మినార్ లో కలిపితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. అధికారులు వెంటనే శంషాబాద్ జోన్ గా ప్రకటించాలని లేనిచో రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమాజీ శంషాబాద్ కొనముల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, మడ పతి పరమేశ్వరి, జయసింహ తోపాటు పలువురు నాయకులు , ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఐటమ్

# వార్ వన్ సైడ్.. సర్పంచ్ కుమార్ ప్రభంజనం

ప్రజలు కట్టారు – నీ'రాజ'నం

ఉంగరం గుర్తుకు తిరుగులేని ఆదరణ

రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలు





కొడిపల్లి (అరుణ ప్రభ): మండలంలో బుధవారం జరిగిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల మూడవ దశ పోలింగ్ అత్యంత ఉత్సాహంగా, విజయవంతంగా ముగిసింది. అయితే ఈ ఎన్నికల్లో వెంకటాపూర్ ఆర్ గ్రామ ఫలితం మండల వ్యాప్తంగా చర్చనియంశమైంది. ఇరు వర్గాల మధ్య తీవ్ర పోటీ ఉంటుందని భావించినప్పటికీ, ఓటర్లు మాత్రం ఏకపక్షం తీర్పునిస్తూ "వార్ వన్ సైడ్" చేశారు. స్వతంత్ర అభ్యర్థి రికార్డ్ విజయం ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా ఉంగరం గుర్తుతో పోటీ చేసిన తిమ్మాపూర్ కుమార్ సంచలన విజయం సాధించారు. ప్రధాన పార్టీల మద్దతు ఉన్న అభ్యర్థిని కాదని, ప్రజలు కుమార్ వైపు మొగ్గు చూపారు. రికార్డు మెజారిటీఅధికార టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి స్వల్ప ఓట్లు మాత్రమే రాగా, స్వతంత్ర అభ్యర్థి కుమార్ 127 ఓట్ల భారీ మెజారిటీతో రికార్డు స్థాయి విజయని అందుకున్నారు. క్లీన్ స్వీప్ కేవలం సర్పంచ్ పదవికే కాకుండా గ్రామంలోని ఎనిమిదికి ఎనిమిది వార్డులను కుమార్ వర్గమే కైవసం చేసుకోవడం విశేషం. వార్డు మెంబర్లతో సహా అందరూ ఏకపక్షంగా విజయం సాధించడంలో వెంకటాపూర్ (ఆర్) రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలైంది. గ్రామస్తుల సంబరాలువార్డు మెంబర్ల నుంచి సర్పంచ్ వరకు అందరు తమ వర్గం వారే విజయం సాధించడంతో తిమ్మాపూర్ కుమార్ మద్దతుదారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఉంగరం గుర్తుకు గ్రామంలో తిరుగులేని ఆదరణ లభించిందని ఈ ఫలితాలను నిరూపించాయి. ఈ ఏకపక్ష విజయం మండల రాజకీయాల్లో ఒక అరుదైన రికార్డుగా నిలిచింది.

## కాంగ్రెస్ పార్టీ గెలవడతో ఆనందోత్సవంలో పార్టీ శ్రేణులు

కాంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన రేపాల ఎల్లమ్మ వెంకట వీరయ్య

ఉప సర్పంచ్ అభ్యర్థిగా పులసాని మహేందర్ రెడ్డి




సీరోల్/ అరుణ ప్రభ న్యూస్: మహబూబాద్ జిల్లా సీరోల్ కేంద్రంలోని కాంపల్లి గ్రామంలో మూడో విడత ఎన్నికల సందర్భంగాకాంపల్లి గ్రామపంచాయతీ సర్పంచి అభ్యర్థిగా రేపాల ఎల్లమ్మ వెంకట వీరయ్య గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి టపాసులు కాలుస్తూ జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ తను నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు కాంపల్లి గ్రామంలో నేను గెలుపొందితే మూడు గంటల భూమి దేవాలయానికి ఇస్తాననిహామీ ఇచ్చిన దాని వెంటనే నెరవేరుస్తానన్నారు ప్రతి ఒక్క కార్యకర్తకి ప్రజలకి ఎలాంటి ఆపద వచ్చిన తను ముందుంటానని హామీ ఇచ్చారు నేను గెలుపొందడంతో ఇంకా మరింత బాధ్యత పెరిగింది అన్నారు వార్డు సభ్యులు గెలవడంతో వారి కూడా కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంద్రాతి సత్యం జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల వెంకటరెడ్డి పొన్నం మహేష్ పులుసాని శ్రీనివాస్ రెడ్డి మల్లు వెంకటేశ్వర్లు జక్కోజు రమేష్ గంద్రతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మేడం తో రివ్యూలో పాల్గొన్న మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ నౌసి లాల్ నాయక్



కామారెడ్డి డిసెంబర్ 17 అరుణ ప్రభ న్యూస్ : మాచారెడ్డి ముద్దుబిడ్డ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు గౌరవ శ్రీ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మేడం తో రివ్యూలో పాల్గొన్న మండలాధ్యక్షులు మాలోత్ నౌసి లాల్ నాయక్ మీనాక్షి నటరాజన్ మేడమ్ మాట్లాడుతూ స్థానిక ఎలక్షన్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికి గుర్తింపు ఇవ్వాలన్నారూ గెలిచిన ఓడిన ఎవరు ఆధర్య పడదన్నారు కాంగ్రెస్ పార్టీలో కష్టపడి కాదు ఇష్టపడి పని చేయాలన్నారు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని సోమారంపేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసిన మమత రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు



కామారెడ్డి డిసెంబర్ 17 అరుణ ప్రభ న్యూస్ : ఈకార్యక్రమంలో...హైదరాబాద్ లోని షబ్బీర్ అలీ నివాసం లో కలిసిన కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ దుబాయ్ ఇంచార్జ్ బాలరాజ్ గౌడ్ ఉప సర్పంచ్ రామచంద్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి దుబాయ్ ఎన్నారై తిరుపతిరెడ్డి ధర్మ చారి డాక్టర్ శ్రీను పిట్ల సతీష్ బద్ధమాసిరెడ్డి శివ మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాతకాల అంజవ్వ

# ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగానికి మిన్నంటిన హర్షధ్వానాలు.. తొలి విదేశీ నేతగా రికార్డ్

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియా పర్యటన ముగించుకుని, ఒమన్‌కు చేరుకున్నారు. గురువారం (డిసెంబర్ 18)నాడు ఒమన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోనున్నారు. ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగానికి హర్షధ్వానాలు మిన్నంటాయి. వ్యవస్థ గతంలోనే బందీగా ఉంటే ప్రపంచం ముందుకు సాగలేదని ప్రధాని మోదీ అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియా పర్యటన ముగించుకుని, ఒమన్‌కు చేరుకున్నారు. గురువారం (డిసెంబర్ 18)నాడు ఒమన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకోనున్నారు. ఇథియోపియా పార్లమెంట్‌లో ప్రధాని మోదీ ప్రసంగానికి హర్షధ్వానాలు మిన్నంటాయి. వ్యవస్థ గతంలోనే బందీగా ఉంటే ప్రపంచం ముందుకు సాగలేదని ప్రధాని మోదీ అన్నారు. ఇథియోపియా పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి అక్కడి ప్రజాప్రతినిధులు 50 సార్లకు పైగా కరతాళధ్వనులు చేశారు. ప్రధాని ఇతర దేశాల పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇది 18వ సారి. దశాబ్దాలుగా ఇథియోపియా అభివృద్ధి ప్రయాణంలో వేలాది మంది భారత టీచర్లు కీలక పాత్ర పోషించారని ప్రధాని అన్నారు. జాతి నిర్మాణంలో భాగస్వాములుగా నిలిచి ఇథియోపియన్ల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. రెండు దేశాల రాజ్యాంగంలో ప్రారంభ పదాలు ఒక్కటిగా ఉన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సందర్భంగా ఇథియోపియా అత్యున్నత పౌరపురస్కారాన్ని తనకు అందించడంపై ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియాను ప్రధాని మోదీ అందుకున్నారు. ఒక విదేశీ ప్రభుత్వాధినేతకు ఈ బిరుదు ఇథియోపియా అందించడం ఇదే మొదటిసారి. ఇక మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ




చివరి దేశం ఒమన్‌కు వెళ్లారు. రాజధాని మస్కట్‌లో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఎయిర్‌పోర్టులో సైన్యం సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. సుల్తాన్‌తో భేటీ అయ్యారు. అక్కడి భారతీయులు ప్రధానికి సంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. మస్కట్‌లో రేపు భారత్-ఒమన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకాలు జరగనున్నాయి.

# అమలులోకి కొత్త నిబంధనలు.. రైళ్లలో పరిమితికి మించి లగేజీ తీసుకెళ్తే.. ఛార్జీల మోత..!

మీరు రైలులో ప్రయాణించి, మీకు అవసరమైన దానికంటే ఎక్కువ లగేజీని తరచుగా తీసుకెళ్తుంటే, ఇది మీకు చేదు వార్త..! ఇప్పుడు, ప్రయాణీకులు తమ రైలు ప్రయాణంలో నిర్దేశించిన లగేజీ పరిమితి కంటే ఎక్కువ తీసుకెళ్తే అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని భారత రైల్వే స్పష్టం చేసింది. విమాన ప్రయాణానికి ఉన్నట్లే, రైలు ప్రయాణానికి కూడా సామాను నియమాలు ఇప్పుడు మరింత కఠినంగా మారబోతున్నాయి. మీరు రైలులో ప్రయాణించి, మీకు అవసరమైన దానికంటే ఎక్కువ లగేజీని తరచుగా తీసుకెళ్తుంటే, ఇది మీకు చేదు వార్త..! ఇప్పుడు, ప్రయాణీకులు తమ రైలు ప్రయాణంలో నిర్దేశించిన లగేజీ పరిమితి కంటే ఎక్కువ తీసుకెళ్తే అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుందని భారత రైల్వే స్పష్టం చేసింది. విమాన ప్రయాణానికి ఉన్నట్లే, రైలు ప్రయాణానికి కూడా సామాను నియమాలు ఇప్పుడు మరింత కఠినంగా మారబోతున్నాయి. లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ముఖ్యమైన సమాచారాన్ని పంచుకున్నారు. రైలు ప్రయాణానికి లగేజీ పరిమితికి సంబంధించిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రయాణీకులకు వారి తరగతి ఆధారంగా ఇప్పటికే స్థిర ఉచిత లగేజీ ఉందని, అంతకన్నా ఎక్కువ మొత్తాన్ని తీసుకెళ్లడం ఛార్జీకి లోబడి ఉంటుందని మంత్రి వివరించారు. విమానయాన సంస్థలకు సంబంధించి, ఉచిత సామాను భత్యం పరిమితులు విమానయాన సంస్థ, విమాన మార్గాన్ని బట్టి మారుతూ ఉంటాయి. దేశీయ విమానాలు సాధారణంగా 15 కిలోల చెక్-ఇన్ సామాను, 7 కిలోల హ్యాండ్‌బ్యాగ్‌ను అనుమతిస్తాయి. అయితే అంతర్జాతీయ విమానాలు 23 నుండి 25 కిలోల వరకు లేదా రెండు బ్యాగులను (ఒక్కొక్కటి 23 కిలోల బరువు) అనుమతిస్తారు. రైల్వే నిబంధనల ప్రకారం, ప్రతి ప్రయాణీకుడికి వారి ప్రయాణ తరగతిని బట్టి ఒక నిర్దిష్ట బరువు వరకు ఉచిత సామాను అనుమతించడం జరుగుతుంది. ఇంకా, గరిష్ట పరిమితి ఉంది. దానిలోపు సామాను రుసుముతో అందుబాటులో ఉంటుంది. అయితే, దీని కంటే ఎక్కువ తీసుకెళ్లడం నిబంధనల ఉల్లంఘనగా పరిగణించడం జరుగుతుంది. రెండవ తరగతి ప్రయాణికులు 35 కిలోల వరకు లగేజీని ఉచితంగా



| Class | Maximum Limit (in kg) | Free Allowance (in kg) |
|---|---|---|
| AC 1st | 150 | 70 |
| First Class/AC 2 tier | 100 | 50 |
| AC 3 tier/AC Chair Car | 40 | 40 |
| Sleeper Class | 80 | 40 |
| Second Class | 70 | 35 |

తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. ఈ మొత్తం కంటే ఎక్కువ మోసే ప్రయాణీకులు 70 కిలోల వరకు తీసుకెళ్లవచ్చు. కానీ వారికి రుసుము వసూలు చేయడం జరుగుతుంది. అయితే, స్లీపర్ క్లాస్ ప్రయాణీకులకు కొంచెం ఎక్కువ ఉచితంగా ఉంటుంది. వారు ఎటువంటి అదనపు ఛార్జీ లేకుండా 40 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లవచ్చు. అవసరమైతే, వారు 80 కిలోల వరకు లగేజీని తీసుకెళ్లవచ్చు. కానీ దీనికి అదనపు ఛార్జీ కూడా ఉంటుంది. మీరు %ాజ% 3-టైర్ లేదా చైర్ కార్‌లో ప్రయాణిస్తే, నియమాలు మరింత కఠినంగా ఉంటాయి. ఈ తరగతుల్లోని ప్రయాణీకులు గరిష్ట పరిమితి అయిన 40 కిలోల లగేజీని మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతి ఉంది. అంటే %ాజ% కోచ్‌లలో ఇంతకంటే ఎక్కువ బరువును తీసుకెళ్లడం నిబంధనల ప్రకారం ఆమోదయోగ్యం కాదు. అదనపు లగేజీ ప్రయాణీకుల సౌకర్యానికి ఆటంకం కలిగించడమే కాకుండా భద్రత, పారిశుద్ధ్య సమస్యలను కూడా సృష్టిస్తుందని భారత రైల్వే భావిస్తోంది. భారీ లగేజీ కోచ్‌ల కదలికకు ఆటంకం కలిగిస్తుంది. ప్రమాదాన్ని పెంచుతుంది. అందువల్ల, రైల్వేలు ఇప్పుడు లగేజీ నియమాలను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించింది. మీరు రైలు ప్రయాణాన్ని ప్లాన్ చేస్తుంటే, మీ లగేజీ బరువు పరిమితిలో ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ దగ్గర అదనపు లగేజీ ఉంటే, ముందుగానే బుక్ చేసుకోండి. లేదంటే అదనపు ఛార్జీ చెల్లించడానికి సిద్ధంగా ఉండండి. మీ ప్రయాణ సమయంలో కొంచెం జాగ్రత్తగా ఉండటం వల్ల మీకు ఇబ్బంది రాకుండా ఉంటుంది.

## గ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత పోలింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు జరగకుండా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు.





అరుణ ప్రభ న్యూస్: బుధవారం రంగారెడ్డి జిల్లాలో మూడవ విడుతలో 7 మండలాలో ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మహేశ్వరం మండలంలోని తుమ్మలూర్, మహేశ్వరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ నిర్వహణను, ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో పోటీ చేయు సర్పంచి, వార్డు సభ్యుల జాబితాను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ శాతం ఎప్పటికప్పుడు నిర్దేశిత ఫార్మాట్లో నమోదు చేయాలనీ సంబంధిత స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఓటర్ల క్రమ సంఖ్య సరి చూసుకొని ఓటింగ్ ప్రక్రియను నిర్వహించాలని ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో ఎలాంటి చిన్న పొరపాట్లుకు తావ్వివకుండా సజావుగా నిర్వహించాలన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపు పోలింగ్ కేంద్రం ఆవరణలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వారందరికీ ఓటు సద్వినియోగం చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లో పోలింగ్ కేంద్రం గేటు లోపలికి ఎవ్వరిని అనుమతించకూడదనీ, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, కౌంటింగ్ ప్రక్రియలో చిన్న తప్పిదాలకు తావ్వివకుండా ప్రశాంతగా కౌంటింగ్ చేపట్టాలని కలెక్టర్ పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులను ఆదేశించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది.

## దుబ్బగూడలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం..

బాధితులకు నిత్యావసర సరుకులు,ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎంపీ,





ఆదిలాబాద్ ప్రతినిధి డిసెంబర్17:అరుణ ప్రభ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని మెండపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని దుబ్బగూడ గ్రామంలో ప్రమాదావశత్తు గ్రామానికి చెందిన మాడవి శ్రీకాంత్ కు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. దింతో విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ,రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు ఉదయం చలి ని సైతం లెక్క చెయ్యకుండా బుధవారం బాధితులను వ రా వ ర్శిం చి, 5 0 కే జీ ల బియ్యం,నిత్యావసర సరుకులు 5వేల ఆర్థిక సహాయాన్ని అందించి ఉదారతాను చాటుకున్నారు.ఇంట్లో ఉన్న సామాగ్రి తో పాటు మూడు తులాల బంగారం కాలిపోయిందని, బాధితులు సోయం బాపూరావు దృష్టికి తీసుకురాగా,ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని,అధికారుల దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## కష్టసుఖాల్లో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

ఒకే ఒక్క ఓటుతో ఓటమిపాలయ్యా అయినా ఆత్మస్థైర్యం తగ్గలేదు

అధికారం ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటా



శంషాబాద్ **(అరుణ ప్రభ న్యూస్ ) :** స్థానిక సంస్థ ఎన్నికల్లో శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొర్ర నీల దేవా నాయక్ బుధవారం గెలిచిన వార్డు సభ్యులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... రాజకీయంలో గెలుపోటములు సహజం మీ తాండాకు నువ్వు చేసిన సేవలు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది కాబట్టి 8 వార్డులకు గాను ఐదు వార్డులు గెలుచుకొని నీ సత్తా చాటావు ప్రజలకు అందుబాటులో ఉంటూ నీ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించు అని అన్నారు. అదేవిధంగా ఈ సన్మాన కార్యక్రమంలో కొర్ర నీలా దేవా నాయక్ మాట్లాడుతూ... ఐదు ఏళ్లుగా గ్రామానికి చేసిన సేవ గుర్తుంచుకొని నన్ను ఆదరించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. మదనపల్లి కొత్త తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎలక్షన్లో నాకు సపోర్టుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. ఈ ఎన్నికల్లో ఒక్క ఓటుతో ఓటమిపాలయ్యా అయినా అధైర్య పడను ఉప సర్పంచ్ పదవి గెలుచుకున్నందుకు సంతోషంగా ఉంది.ఈ ఎన్నికల్లో నేను గెలవకపోవచ్చు కానీ రాబోయే ఎలక్షన్లో తప్పకుండా గెలుస్తానని నమ్మకం నాకుంది నా ఓటు వేసిన ఓటర్లు ఎవరు కూడా అధైర్య పడవద్దు అధికారంలో ఉన్నా లేకపోయినా మీకు అండగా నేను ఎల్లప్పుడూ ఉంటా నాతో మీకు ఏ పని చేయించుకోవాలన్న మొహమాటం లేకుండా చేయించుకోవచ్చు ఆ స్వేచ్ఛ మీకు ఉంది అధికారం నాకు లేకపోయినా మీకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నాను అని అన్నారు. కష్టసుఖాల్లో నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, మదనపల్లి కొత్త తండా ఉపసర్పంచ్ కొర్ర స్వరూప, ఖాళీ, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ముగిసిన పంచాయతీ ఎన్నికలు

సమన్వయంతో పనిచేసిన అధికారులు, సిబ్బందికి ఎస్పీ అభినందనలు

ఎన్నికల సందర్భంగా చేపట్టిన తనిఖీలలో 1 కోటి 1 లక్ష 32 వెల రూపాయల నగదు, లిక్కర్, ఫ్రీబిస్ స్వాధీనం

జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు



మెదక్ జిల్లా బ్యూరో **(అరుణ ప్రభ న్యూస్ ) :** మెదక్ జిల్లా పరిధిలో మూడు విడతలుగా నిర్వహించిన గ్రామపంచాయితీ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిశాయని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు వెల్లడించారు. ఈ నెల 11వ తేదీ నుంచి నేటి వరకు మూడు విడతలుగా జరిగిన ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలు, పోలీసు అధికారులు, ఇతర శాఖల సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు మొత్తం 750 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల తేదీలు ఖరారైన నాటి నుంచే జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురికాకుండా నిరంతర నిఘా కొనసాగించామని వివరించారు. జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడం ద్వారా నేటి వరకు రూ.47 లక్షల 48 వేల నగదు, 268 కేసుల్లో సుమారు రూ.26 లక్షల 46 వేల 968 రూపాయల విలువగల 3,688 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ.27 లక్షల 36 వేల విలువగల 673 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసుకున్నా మొత్తం విలువ 1 కోటి 1 లక్ష 32 వెల రూపాయల ఉంటుందని తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానస్పద వ్యక్తులను గుర్తించి ముందస్తుగా 1,122 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసు సిబ్బంది చలి, పగలు, రాత్రి లెక్కచేయకుండా విధులు నిర్వహించారని, ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడి పనిచేశారని ఎస్పీ ప్రశంసించారు. ఎన్నికలు ఇంత ప్రశాంతంగా జరగడంలో కీలక పాత్ర పోషించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## లూథరన్ ప్రార్థన మందిరం పెయింటింగ్‌కు రూ.25 వేల విరాళం

ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో



(అరుణ ప్రభ న్యూస్ ) : ఐటీ, విద్యా శాఖల మంత్రి, స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ స్ఫూర్తితో మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని లూథరన్ ప్రార్థన మందిరం పెయింటింగ్ ఖర్చుల నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల హరిదాసు రూ. 25,000 విరాళంగా అందజేశారు. ఈ మొత్తాన్ని ప్రార్థన మందిరం పెద్దలకు ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల హరిదాసు మాట్లాడుతూ, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నియోజకవర్గంలోని అన్ని మతాల ప్రార్థనా మందిరాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని హరిదాసు తెలిపారు. సామాజిక ఐక్యత, సర్వమత సమ భావమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో చర్చి సంగ పెద్దలు ఎమ్మెల శ్రీనివాస్ రావు, కర్రి భాస్కర్ రావు, కర్రి అబ్రహం, కర్రి పరిశుద్ధ రావు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు జిల్లా కి విద్యార్థుల మద్దతు




గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలని లయోలా కాలేజీ లో చదివే విద్యార్థులు సంఘీభావం తెలిపారు. పూర్వకాలంలో గూడూరు ను గుండ్లూరు అనే పేరుతో ఉన్న ఈ ఊరు కాలక్రమేణా గూడూరు తో పిలవబడుతోంది. ఈ గూడూరు ఎంతోమంది కి గొప్ప,గొప్ప పదవులను ఇప్పించింది ఉపముఖ్యమంత్రి వర్యులైన పవన్ కల్యాణ్ మీరు నటించిన మొదటి సినిమా ఫంక్షన్ మా గూడూరు లో జరిగినప్పుడు మీరు కూడా రావడం జరిగింది .అన్ని వేళలా గూడూరు మిమ్మల్ని ఆశీర్వదిస్తూనే ఉంది .మీరు ఒక్క మాట చెబితే జిల్లా అయిపోతుందనీ రాష్ట్ర కాపునాడు కార్యదర్శి కంకణాల పెంచల్ నాయుడు,ఉప్పు రాము,పంటా శ్రీనివాసులురెడ్డి,కన్నా రాజేష్,వెంకటేశ్వరరావు,అబ్బు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లకు అండగా ఉంటా..

గూడూరు ఎమ్మెల్యే పాశిం



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ): గూడూరు పట్టణంలోని డాక్టర్ సి .ఆర్. రెడ్డి రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటానని, ఇకమీదట ప్రతి ఏటా జరిగే పెన్షనర్ల దినోత్సవం అయ్యే ఖర్చును తాను భరిస్తానని పేర్కొన్నారు. తన కుటుంబంలో కూడా చాలామంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ అయినా మీ అందరి ఆశీస్సులు తనకు ఉండాలని, కూటమి ప్రభుత్వము దశలవారీగా రిటైర్డ్ వారి ప్రభుత్వంలో ఇవ్వనటువంటి ఉద్యోగ పెన్షనర్ల బాకీలను చెల్లించడం జరుగుతూ ఉన్నదని రాష్ట్ర ఉద్యోగ సంఘ జేఏసీ చైర్మన్ విద్యాసాగర్ కూడా తెలియజేశారని తెలిపారు. గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపటానికి తన వంతు కృషిగా స్థానికునిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు . ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా అధ్యక్షతలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ వారి తండ్రి జ్ఞాపకార్థం రిటైర్డ్ అయిన ఉద్యోగస్తులకు 34 మందికి మెమొంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మహబూబ్ బాషా, డాక్టర్ సి. జనార్దన్ రెడ్డి, ఏపీ పి ఆర్ డి ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్, సంఘ కార్యదర్శి ఎం మోహన్, సహ అధ్యక్షుడు ఏ భాస్కరరావు, పురుషోత్తమరావు, ట్రెజరర్ ఎన్ వి కృష్ణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సుందరరామయ్య, పెన్షనర్ల స్టేట్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ స్వామి, చీఫ్ మేనేజర్ ఎస్ ఎస్ ఆర్ శర్మ , తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా పెద్దపంజాణి



చౌడేపల్లి డిసెంబర్ 17 (అరుణ ప్రభ న్యూస్ ) : మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ మైదానంలో గత నాలుగు రోజులుగా ఉపాధ్యాయులకు పలమనేరు డివిజనల్ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది.ఇందులో భాగంగా చివరి రోజున బుధవారం పుంగనూరు పెద్దపంజాణి మండలాలకు చెందిన ఉపాధ్యాయ జట్లు తలపడ్డాయి.ఇందులో పెద్దపంజాణి ఉపాధ్యాయ జట్టు విజయం సాధించింది.పలమనేరు డివిజనల్ స్థాయిలో పది టీములు క్రికెట్ టోర్నమెంట్ ఆడగా చివరకు పెద్దపంజాణి మండల ఉపాధ్యాయ క్రికెట్ టీం విజయకేతనం ఎగురవేసింది.ఎంఈఓలు కేశవరెడ్డి,తిరుమలమ్మ ఆయా మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర పోరాటంలో ముస్లిం యోధుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

నజీర్ అహ్మద్ రచనలు అద్భుతం

పుస్తకావిష్కరణ సభలో

ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ వెల్లడి





గూడూరు, అరుణ ప్రభ : భారతమాత బానిస సంకెళ్ళ విముక్తి కోసం పోరాడిన ముస్లిం యోధుల జీవిత చరిత్రను ప్రతి పౌరుడు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం గూడూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో ఇన్సాఫ్ సమితి, పట్టణ మైనారిటీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నసీర్ అహ్మద్ రచించిన "అల్లాకిరి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనా " అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో ముస్లింలు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన విషయం సమాజంలో చాలామందికి తెలియదన్నారు. చరిత్రకారులు నసీర్ అహ్మద్ ఎంతో శ్రమించి చరిత్రకు అందని అనేక అంశాలను తన రచనల రూపంలో ప్రజలముందుకు తీసుకురావడం



శుభ పరిణామం అన్నారు. దేశ పౌరులందరూ ఈ రచనలను చదివి తెలుసుకుని వారికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మన అల్లూరి సీతారామ రాజుకు సహకరించిన ఫజులుల్లా ఖాన్, షేక్ మదీనాల గురించి ఆయన చెప్పేంత వరకూ తనకూ తెలియదన్నారు. నసీర్ అహ్మద్ రచనలు అద్భుతం అన్నారు. డిజిటల్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ఎక్స్పో లో చాలా విషయాలు తెలిశాయన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన జమాల్, పట్టణ మైనారిటీలను అభినందించారు. ఏపీ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పోరాడి అమరులైన, చరిత్రలో దాగిన అనేక మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జీవితాలను సమాజానికి పరిచయం చేసిన గొప్ప వ్యక్తి నసీర్ అహ్మద్ అన్నారు. ఆయన రచించిన పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇటీవల నసీర్ అహ్మద్ గారు ఉర్దూ అకాడమీ తరఫున జీవిత సాఫల్య పురస్కారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. టీడీపీ మైనారిటీ నాయకులు ఎండి. అబ్దుల్ రహీమ్ మాట్లాడుతూ నసీర్ అహ్మద్ రచించిన అల్లూరికి అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ షేక్ మదీనా అనే పుస్తకాన్ని రెండు తెలుగు రాష్ట్రాలలో ఒకేసారి వందల ప్రాంతాల్లో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. నసీర్ అహ్మద్ రచనలు తొలుత గూడూరు నుండే 2018 లో సునీల్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే పరిచయం చేసినట్లు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమానికి హాజరవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ రియాజ్ అహ్మద్, రహీమ్ భాయ్, జమాలుల్లా, డాక్టర్ చంద్రహాస్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మహబూబ్ బాషా, మోహన్, సీపీఐ నాయకులు ప్రభాకర్, శశి కుమార్, చల్లా వెంకటేశ్వర్లు, బీఎస్పీ నాయకులు నాసిన భాస్కర్ గౌడ్, ఎల్వీ సుబ్బయ్య, రాజా, సీపీఎం నాయకులు పామంజి మణి, మైనారిటీ నాయకులు అక్బర్, షంషుద్దీన్, షఫీ మౌలానా, షేక్ ఇబ్రహీం, విశ్రాంత ఉద్యోగులు కృష్ణయ్య, భాస్కర్ రావ్, పురుషోత్తం, జలియాజ్, మునవ్వర్, ఎస్తాని భాయ్, రమణయ్య, మహబూబ్ బాషా, జెరంగ్ బాషా, పట్టణ మైనారిటీలు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు ని మార్చవద్దని రైతు సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా 20.వ తేదీ నిరసనకు పిలుపు




అంబేద్కర్ కోనసీమ జిల్లా (అరుణ ప్రభ న్యూస్) : 2005 ఉపాధిహామీ చట్టాన్ని పీకనొక్కి, జాతిపిత మహాత్మాగాంధీ పేరు మార్చి, పేదల హక్కులను కాలరాస్తూ పార్లమెంట్లో పెట్టిన 2025 ఉపాధిహామీ బిల్లును ఉపసంహరించుకోవాలనీ ఈనెల 20వ తేదీన రాష్ట్రవ్యాపితంగా నిరసనలు జయప్రదం చేయండి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు పిలుపు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిఐటియు రైతు ,కౌలు రైతు ,సంఘాల ఆధ్వర్యంలో డిసెంబర్ 20వ తేదీన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జరిగే నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్య వెంకటేశ్వరరావు ప్రకటనలో పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిరసనలో గ్రామీణ పేదలతో పాటు రైతులు, కౌలు రైతులు, రైతాంగానికి మద్దతిచ్చే ప్రజలు. పౌర సమాజం పెద్దఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాన్ని వెనక్కు నెట్టాలని విజ్ఞప్తి చేసారు. గత రెండు దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు, పేద రైతులకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తూ ఆర్థిక స్వావలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుండి స్వాతంత్ర్యాన్ని కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక, సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టం 2005ను రద్దుచేసి, ఆ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ మరియు ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు 2025ని కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, కౌలురైతు సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు జాతిపిత మహాత్మా గాంధీని హత్యచేసిన గాడ్సే వారసులు గాంధీజీ పేరు స్థానంలో రాంజీ పేరుమార్పు చట్టంయొక్క స్ఫూర్తిని దెబ్బతీసిన ఎన్‌డిఎ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. గ్రామీణ ఉపాధిహామీ చట్టం 2005ను యధా ప్రకారంగా అమలు చేసి కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని, కుటుంబానికి రెండు వందల రోజులు పని చూపించాలని రోజు వేతనం రూ.600లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మనదేశంలో గ్రామీణ నిరుద్యోగం, పెరుగుతున్న పేదరికం, వ్యవసాయ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామీణ పేదలకు పట్టెడన్నం పెట్టడానికి ఆనాడు వామపక్ష పార్టీల ఒత్తిడితో గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ఈ చట్టంలో ఉన్నటువంటి కీలక అంశాలను చట్టానికి గుండెకాయ లాంటి క్లాజులను తొలగించి ఉపాధిహామీ చట్టం స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం దెబ్బతీసింది. 2005 చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ చట్టానికి 90% నిధులు కేటాయిస్తే రాష్ట్రాలు కేవలం 10% మాత్రమే కేటాయించాలి. కానీ నేడు ఈ స్థానంలో ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్రం 60%, రాష్ట్రాలు 40% భరించాలని సవరణ చేసింది. (ఈశాన్య రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు మినహా) ఉదాహరణకు మన రాష్ట్రానికి ఏడాదికి సుమారు రూ.7,000 కోట్లు ఉపాధి హామీలో ఖర్చు చేస్తున్నారు. ఇందులో 10% అంటే రూ.700 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేది. నేడు రూ.7,000 కోట్లలో 40% అంటే రూ.2800 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాలి. ఇప్పటికే రాష్ట్రం విడిపోయి అప్పుల ఊబిలో కూరుకున్న మన రాష్ట్రానికి ఇది సాధ్యమవుతుందా అంటే ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేయకుండా రాష్ట్రాలమీద నెపంమోపి పరోక్షంగా చట్టంయొక్క స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నీరుగార్చింది. రెండవ అంశం చట్టంలో ప్రతికుటుంబం ఏడాదికి 100 రోజులు వాళ్లకు అవసరం అన్నప్పుడు ఇతర ఏ పనులు లేనప్పుడు ఏడాదిలో ఎప్పుడైనా పనిపొందే హక్కు 2005 చట్టంలో ఉంది, నేడు ఈ వంద రోజులు పని గ్రామీణ పేదలు కోరినప్పుడు కాకుండా ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాలలో 60 రోజులు ఉపాధి పని చేయడానికి వీలులేదని చట్టాన్ని మార్చివేసింది ఈ సాకుతో ఇప్పటికే ఈచట్టంపట్ల అసహనం వ్యక్తం చేస్తున్న సంపన్న వర్గాలు అధికారులపై ఒత్తిడిచేసి వ్యవసాయ కార్మికులకు పనులు లేకుండా అడ్డుకునే అవకాశం ఉంది. మూడవ అంశం 100 నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతుంది. కానీ కేంద్ర ప్రభుత్వం దీనికి తగ్గట్టు నిధులు పెంచాలని గ్యారెంటీలేక ఈ చట్టాన్ని పథకంగా మార్చి చట్టంయొక్క స్ఫూర్తిని రద్దుచేసింది. నాలుగో అంశం జాతిపితగా పిలువబడే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో పరోక్షంగా తమ మత భావాలను రెచ్చగొట్టే విధంగా 150 కోట్ల భారత ప్రజలకు రాజ్యాంగం కల్పించిన లౌకిక తత్వానికి విరుద్ధంగా జీరామ్‌జి అని పేరు వచ్చేలా పేరు మార్చి అసలు శీర్షిక గాడ్సే వారసులుగా నిరూపించుకున్నది. వీటితోపాటు కనీస సౌకర్యాలు, పనివేసే చోట ప్రమాదాలు జరిగినా, వేతనాలు ఆలస్యమైనా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని చెప్పి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నది. కాబట్టి ఒకేసారి ఉపాధిహామీ చట్టాన్ని రద్దు చేస్తే దేశవ్యాప్తంగా ప్రజలు తిరగబడతారనే ఉద్దేశంతో ఈ చట్టాన్ని పరోక్షంగా నీరుగార్చడానికి గ్యారెంటీ స్థానంలో మిషన్ అని తేవడం కేంద్ర ప్రభుత్వం నిధులు తమ బాధ్యత నుండి తప్పుకోవడం, మౌలిక సదుపాయాలను తుంగలోతొక్కడం, వ్యవసాయ కార్మికులు కోరినప్పుడు పని కాకుండా ప్రభుత్వం ఇష్టం వచ్చినప్పుడు పని ఇవ్వాలని మౌలిక అంశాలకు తిలోదకాలు ఇచ్చి పరోక్షంగా చట్టంయొక్క స్ఫూర్తిని కేంద్ర ఎన్‌డిఎ ప్రభుత్వం దెబ్బతీసింది. కాబట్టి ఈ విధానానికి వ్యతిరేకంగా 2005 చట్టాన్ని యధావిధంగా అమలు చేయడంతోపాటు మరింత బలోపేతం చేయాలని ఈనెల 20వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులకూ పెద్ద ఎత్తున నిరసనకు పిలుపునిచ్చాయి. ఈ నిరసనలో డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చట్టం స్ఫూర్తిని కాపాడుకోవాలని, అదేవిధంగా ఈ రాష్ట్రానికి కూడా తీవ్రమైన నష్టం జరుగుతున్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ ఆందోళనకు మద్దతు ఇవ్వాలని కారెం వెంకటేశ్వరరావు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం బలరాం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు ఉపాధ్యక్షులు బంగ సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నళి సూర్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు తాడి శ్రీరామ్మూర్తి ప్రజాసంఘాల నాయకులు కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ చెట్టు బత్తుల తులసిరావు ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి దైవ కృప బి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'సెవన్ సిస్టర్స్' ఇష్యూ సీరియస్... భారత్ కీలక స్టెప్!



ఇటీవల ఢాకాలోని భారత హైకమిషన్ కు బెదిరింపులు అందడం.. మరో వైపు ఈశాన్య రాష్ట్రాలను ప్రస్తావిస్తూ సెవెన్ సిస్టర్స్ ను కట్ చేస్తామంటూ ఒక నాయకుడు అవాకులు చెవాకులు పేలడం వంటి పరిణామాల నేపథ్యంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం ఒకటి తీసుకుంది.ఇందులో భాగంగా... తాజా పరిణామాల నేపథ్యంలో బుధవారం బంగ్లాదేశ్ హైకమిషనర్ ఎం రియాజ్ హమీదుల్లాకు భారత్ సమన్లు పంపింది. అవును... బంగ్లాదేశ్ హైకమిషనర్ రియాజ్ హమీదుల్లాకు భారత్ సమన్లు జారీ చేసింది. బంగ్లాదేశ్ ఏర్పాటుకు దారితీసిన 1971 పాకిస్తాన్ తో విముక్తి యుద్ధం 54వ వార్షికోత్సవం సందర్భంగా భారత్ మంగళవారం విజయ్ దివస్ ను జరుపుకోగా.. బుధవారం ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. మరోవైపు బంగ్లాదేశ్ లో ఎన్నికలకు ముందు భారత వ్యతిరేక వ్యాఖ్యలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ సమన్లు రావడం గమనార్హం.

పెరుగుతున్న భారత వ్యతిరేక వ్యాఖ్యలు!:

గత ఏడాది షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పాలన పతనం తర్వాత స్వాధీనంతో బంగ్లాకు సంబంధాలు దెబ్బతిన్నాయనే చెప్పాలి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న ఆ దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో భారత్ పై వ్యతిరేక వ్యాఖ్యలు బంగ్లాలో రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. దీనికి హస్నత్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తాజా ఉదాహరణగా చెప్పుకోవచ్చు. వాస్తవానికి ఇంకిలాబ్ మంచా తీవ్రవాద నాయకుడు, షేక్ హసీనా వ్యతిరేకి అయిన షరీఫ్ ఉస్మాన్ హదిపై గత వారం హత్యాయత్నం జరిగింది. ఈ దాడిలో భారత్ తో పాటు అవామీ లీగ్ కు సంబంధం ఉందవచ్చని ఆ సంస్థ ఆరోపిస్తోంది. ఈ సమయంలో జరిగిన ర్యాలీలోనే నేషనల్ సిటిజన్ పార్టీ నాయకుడు హస్నాత్ అబ్దుల్లా భారత్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... బంగ్లాదేశ్ ను అస్థిరపరిస్తే సెవెన్ సిస్టర్స్ ను ఒంటరిగా చేసి, వేర్పాటువాదులకు ఆశ్రయం కల్పిస్తామని బెదిరించారు. బంగ్లాదేశ్ అస్థిరమైతే దాని ప్రతిఘటన అగ్ని సరిహద్దులు దాటి వ్యాపిస్తుందని చెప్పుకొచ్చారు. భారత్ పేరు చెప్పకుండానే.. 54 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా బంగ్లాదేశ్ తనపై నిత్యంత్రణ సాధించడానికి రాబందులు చేసే ప్రయత్నాలను ఎదుర్కొంటోందని అన్నారు. కాగా... ఈ నెల ప్రారంభంలో బంగ్లాదేశ్ మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ మాట్లాడుతూ.. భారత్ ను ముక్కలు ముక్కలు చేయకుండా ఢాకా పూర్తి శాంతిని చూడదని సూచించిన తర్వాత దేశాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. మరోవైపు మాజీ చీఫ్ గులాం ఆజాం కుమారుడు రిటైర్డ్ జనరల్ అబ్దుల్లాహిల్ అమాన్ ఆజ్మీ కూడా.. బంగ్లా లోపల భారత్ ఎల్లప్పుడూ అశాంతిని సజీవంగా ఉంచుతుందని ఆరోపించారు! ఇటువంటి హాట్ హాట్ పరిణామాల నేపథ్యంలోనే భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా... బుధవారం బంగ్లాదేశ్ హైకమిషనర్ ఎం రియాజ్ హమీదుల్లాకు భారత్ సమన్లు పంపింది. ఈ నేపథ్యంలో... వాట్ నెక్స్ట్ అనేది ఆసక్తిగా మారింది.

సమాజ హితం - మా అభిమతం www.arunaprabha.com
అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



## ఉర్దూ అకాడమీ స్వర్ణోత్సవ లోగో జాకెట్‌ను ఆవిష్కరించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



నంద్యాల ప్రతినిధి / : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారు నేడు తన విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ 50 ఏళ్ల స్వర్ణోత్సవ లోగో జాకెట్‌ను ఘనంగా ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఉర్దూ వారోత్సవాల'లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి, పరిరక్షణకు ఉర్దూ అకాడమీ గత ఐదు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. 50 ఏళ్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా అకాడమీ ప్రతిష్టను చాటిచెప్పేలా ఈ లోగోను రూపొందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఉర్దూ భాషా సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఉర్దూ వారోత్సవాల ద్వారా విద్యార్థులకు, కవులకు మరియు భాషాభిమానులకు పెద్దపీట వేస్తున్నామన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ అకాడమీ బలోపేతానికి మరియు మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మొహమ్మద్ ఫరూక్ షుబ్లి , ఉర్దూ అకాడమీ అధికారులు, మైనారిటీ సంక్షేమ శాఖ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## పిల్లాడిపై పిచ్చికుక్క దాడి



నంద్యాల ప్రతినిధి: స్థానిక ముల్లా న్ పేటలో మూడేళ్ల పిల్లాడిపై పిచ్చికుక్క దాడి మొహంపై కాళ్లపై విపరీతంగా కరిచి పిల్లవాడిని గాయపరచడం జరిగింది అలాగే. మార్కెట్లో దాదాపుగా నలుగురు ఐదు మంది పై కుక్క దాడి చేసి గాయపరచడం జరిగింది గాయపడిన పిల్లవాడిని నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేర్పించడం జరిగింది నంద్యాల పట్టణంలో కుక్కలు విపరీతంగా ఉన్నాయని స్థానిక మున్సిపల్ కమిషనర్ గారు గాని స్థానిక మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం చాలా బాధాకరం. మున్సిపల్ అధికారులు వెంటనే కుక్కలపై చర్యలు తీసుకోవాలని నంద్యాల పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

## కొత్తూరులో వసతి గృహ నిర్మాణమునకు 3 లక్షలు విరాళం..!

-ఆలయ ఈవో యం. రామక్రిష్ణ



ప్రజా అంకితం నంద్యాల ప్రతినిధి /హనుమంతరావు: ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న వసతి గృహ నిర్మాణమునకు మూడు లక్షలు భక్తులు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో యం. రామకృష్ణ బుధవారం తెలిపారు. పాణ్యం మండలం గోనవరం గ్రామానికి చెందిన కీ"శే" బండారు వెంకటసుబ్బయ్య ధర్మపత్ని బండారు వెంగళమ్మ ల జ్ఞాపకార్థం వారి ముని మనవడు బండారు నాగ మనోజ్ అనే భక్తుడు మూడు లక్షల రూపాయలు నగదు విరాళంగా ఇచ్చారని, వారికి ఆలయ మర్యాదలతో శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి పూలమాలలు, శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, గోనవరం మాజీ సర్పంచ్ భాస్కర్ సిబ్బంది దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు డైరీ అనేది ప్రతిరోజు వాయిదాలు రాసుకోవడానికి, స్టెప్స్ రాసుకోవడానికి దిన చర్యలో భాగంగా ఉపయోగపడుతుంది




నంద్యాల ప్రతినిధి /: నంద్యాల బార్ అసోసియేషన్ నందు నంద్యాల బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు ఆర్ నటరాజన్, సుబ్బరాయుడు ఆధ్వర్యంలో భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) నూతన డైరీ, నూతన చట్టాలకి సంబంధించిన పుస్తకం, క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుశ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదులకు డైరీ అనేది ప్రతిరోజు వాయిదాలు రాసుకోవడానికి, స్టెప్స్ రాసుకోవడానికి దిన చర్యలో భాగంగా ఉపయోగపడుతుందని, కొన్ని పాత సెక్షన్లను తీసివేసి కొత్త సెక్షన్లు కేంద్రప్రభుత్వం తీసుకురావడం జరిగిందని, ఈ పుస్తకాన్ని ప్రింట్ చేయించి ప్రతి న్యాయవాదికి ఉపయోగపడే విధంగా తయారు చేయించడం జరిగిందని అన్నారు. ఈ పుస్తకము ప్రతి ఒక్క న్యాయవాదికి ఉపయోగపడుతుందని క్యాలెండర్ కోర్టు పని దినాలు, కోర్టు సెలవులను ముద్రించడం జరిగిందని ఇంత అద్భుతమైనటువంటి డైరీ, కొత్త సెక్షన్ల పుస్తకం, క్యాలెండర్ ను ముద్రించి పంపిణీ చేసినటువంటి భారత న్యాయవాదుల సంఘం (ఐఏఎల్) జాతీయ ప్రధాన కార్యదర్శి చలసాని అజయ్ కుమార్, ఐఏఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేష్, మురళి, తిరుపాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సహించండి - డి ఈ ఓ జనార్దన్ రెడ్డి



నంద్యాల ప్రతినిధి /: గురువారం ఆళ్లగడ్డలోని వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ అనంతరం గవర్నమెంట్ హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న హేమంత్ నాయక్ అని పిలిపించి ఆళ్లగడ్డ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా సౌత్ జోన్ క్రికెట్ పోటీలకు ( కడప కర్నూలు అనంతపురం, చిత్తూరు నెల్లూరు ) కర్నూలు క్రికెట్ అండర్ 14 జట్టుకు ప్రాతినిధ్యం వహించి సౌత్ జోన్ టోర్నమెంట్లో ఉత్తమ ఫాస్ట్ బౌలర్ గా గుర్తింపు పొంది, సౌత్ జోన్ జట్టుకు ఫాస్ట్ బౌలర్ గా ఎన్నిక కావడం గర్వించదగ్గ విషయమని రాబోయే రోజుల్లో ఇంకా శిక్షణ చేసి ఉన్నత స్థాయికి వెళ్లాలని , డీఈవో జనార్దన్ రెడ్డి మరియు ఎంఈఓ వివేకవర్ధిని అభినందిస్తూ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు రాణి గారిని అభినందనలు తెలిపారు పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు మేము అన్ని విధాలుగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు తోడ్పాటును క్రీడలను ప్రోత్సహిస్తామని అన్నారు

## డిసెంబర్ 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు ప్రతినిధి: డిసెంబర్ 21వ తేదీన నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమన్వయంతో, సమర్థవంతంగా అమలు చేసి, వంద శాతం శిశువులకు పోలియో చుక్కలు వేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 21వ తేదీన జిల్లాలో మొత్తం 3 లక్షల 52 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 1,600 పోలియో బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో గ్రామీణ ప్రాంతాల్లో 1,180 బూతులు, పట్టణ ప్రాంతాల్లో 420 బూతులు, 52 ట్రాన్సిట్ పాయింట్లు, 63 మొబైల్ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. అలాగే డిసెంబర్ 22 మరియు 23 తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడానికి 5 లక్షల 14 వేల ఇళ్లను లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఐసిడిఎస్, మున్సిపల్, పంచాయితీ రాజ్, రెవెన్యూ, విద్యా శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఒక్క చిన్నారి కూడా మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి పోలియో చుక్కల పంపిణీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలను మరింత ఉధృతం చేయాలని, ఫ్లెక్సీలు, పోస్టర్లు, మైక్ ప్రచారం, మీడియా ద్వారా సమాచారాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్వో డాక్టర్ ఎం భాస్కర్, డి.ఐ.ఓ డాక్టర్ ఉమ, పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

### ఎస్సీ,ఎస్టీ బాధిత కుటుంబాలకు పరిహారం త్వరితగతిన మంజూరు చేయాలి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్




కర్నూలు ప్రతినిధి: ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉపాధి, ఇంటి స్థలం, అర్హత కలిగిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ తదితరులపై అత్యాచారాలు జరగకూడదని, అలాంటివి జరిగితే చట్ట ప్రకారం కేసులు బుక్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల ఖచ్చితంగా సివిల్ రైట్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కర్నూలు, పత్తికొండ, ఆదోని ఆర్డీఓ లను ఆదేశించారు.డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు ఉద్యోగాలకు సంబంధించి పెండింగ్ లో ఉన్న వారికి త్వరితగతిన నియామకాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు... అదే విధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో పెండింగ్ లో ఉన్న 152 మంది బాధితులకు ఎఫ్ఐఆర్, ఛార్జ్ షీట్ లో రావాల్సిన మానిటరీ రిలీఫ్ కు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారిక అధికారి బి.రాధిక అక్టోబర్ 3, 2025 తేదీన జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు. డివిఎంసీ మెంబర్ సురేంద్ర మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బాలికల హాస్టల్ లలో ప్రభుత్వం ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ప్రతి స్టేషన్ లో ఎస్సీ,ఎస్టీ లకు సంబంధించి బుక్ అయ్యే కేసుల వివరాలను సభ్యులకు అందజేయాలని కోరారు. డివిఎంసీ మెంబర్ మాలతి మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ భవన మరమ్మతులకు ఎంపీ కేటాయించిన నిధులను వినియోగించుకుని భవన మరమ్మతుల పనులు చేయాలని కోరారు. డివిఎంసీ మెంబర్ వెంకట నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ లో ఉన్న వితంతువు పెన్షన్ లను శాంక్షన్ చేయించాలని కోరారు.సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డివిఎంసి సభ్యులు సురేంద్ర, సురేష్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి , మధు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఆధునిక ప్రపంచములో కంప్యూటర్ విద్య తప్పని సరి

### రావూస్ కళాశాలల అధినేత అప్పారావు




నంద్యాల ప్రతినిధి / హనుమంతరావు: ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ లో కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేసిన ముఖ్య అతిదులు రావూస్ కళాశాలల అధినేత అప్పారావు సార్.మరియు ప్రముఖ సైకోరియాసిస్ట్ డాక్టర్ శ్రీమతి అరిఫా భాను,సి. ఎం. ఎస్. జూనియర్ కాలేజ్, %ం. ఎ% డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్ ఆల్ మదద్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ ఆకుమల్ల రహీమ్ మాట్లాడుతూ మా ఆల్ మదడ్ ఫౌండేషన్ సంస్థ గత పద హైదు సంవత్సరాలనుండి నంద్యాల ప్రాంతం లో అనేక సేవా సామాజిక కార్యక్రమములు చేస్తుంవాస్తున్నది. అందులో భాగంగానే నేటి యువతకు కంప్యూటర్ విద్య అత్యవసరం అని భావించి తక్కువ పీజులతో కంప్యూటర్ విద్యను అందిస్తూ వస్తున్నామని. భారత ప్రభుత్వముచ్చే గుర్తింపు పొందిన మినిస్టర్ అఫ్ హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండీ సర్టిఫికెట్ అందిస్తున్నామని తెలిపారు. నేటి నుండీ సాయంత్రం 5.30 నుండీ 7.30 వరకు ప్రత్యేక కంప్యూటర్ క్లాస్ లు ప్రారంభిస్తున్నామని దేనిని నంద్యాల పట్టణ పౌరులు సద్వినియోగం చేసుకోవాలని కోరార రావూస్ కళాశాలల అధినేత అప్పారావు మాట్లాడుతూ నా రావూస్ జూనియర్ కాలేజ్ మొదటి బ్యాచ్ స్టూడెంట్ రహీమ్ ఈ రోజు సమాజములో స్కూల్ ను కంప్యూటర్ సెంటర్ ను సేవా భావముతో నడుపుతూ ఉన్నందుకు చాలా గర్వాంగా, సంతోషంగా ఉన్నడని, ముక్యంగా కంప్యూటర్ సెంటర్ ద్వారా విద్యార్థులకు మంచి మానవ సంబంధాలు, నైపుణ్య విద్యను అందించడంచాలా సంతోషం గా ఉన్నదని, నేడు ప్రపంచం మొత్తం టెక్నాలజీ తో అభివృద్ధి చెందుతా ఉన్నదని ఈ పోటీ ప్రపంచములో కంప్యూటర్ విద్య అత్యవసరం అని విద్యార్థులు కూడా మంచి ఉన్నత స్థానములో ఉండేవిధంగా క్రమశిక్షణతో మెలిగాలని కోరారు. శ్రీమతి అరిఫా భాను మాట్లాడుతూ నేటి యువత కు నైపుణ్య విద్యాతో పాటు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి తల్లి దండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చేవిధముగా కస్టపడి చదివి భవిషత్తు ను బంగారుబాటగా మార్చు కోవాలని కోరారు. ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ నిర్వహిస్తున్న ఆకుమల్ల రహీమ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. %ా ఎ% డీగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్ మాట్లాడుతూ ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ద్వారా ఆకుమల్ల రహీమ్ పేద విదయెర్థులకు ఉచితంగా విద్యను అందిస్తూ అనేక రకాల సేవా సామాజిక కార్యక్రమములు నిర్వహిస్తున్న దుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఇంచార్జ్ ఆకుమల్ల రహీమ్, %ం ఎ% డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మునిశేఖర్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక సంస్కృతిక విభాగపు జిల్లా కన్వీనర్ శివ రామి రెడ్డి, ఆల్ మదద్ కంప్యూటర్ సెంటర్ ఫాకల్టీ అబ్దుల్ మజీద్, రియాజ్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




## పన్ను ఎగవేతదారులకు రెడ్ నోటీసులు

### అప్పటికీ చెల్లించకపోతే మున్సిపల్ సేవలు కట్

### రెవెన్యూ, అడ్మిన్ సిబ్బందితో కమిషనర్ పి.విశ్వనాథ్

### టాప్-20 మొండి బకాయిదారులపై ప్రత్యేక ఫోకస్

### ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల మానిటరింగ్



కర్నూలు ప్రతినిధి:నగరంలో పన్ను ఎగవేతదారులకు, దీర్ఘకాలిక పెండింగ్లతో ఉన్న పన్నుదారులకు రెడ్ నోటీసులు జారీ చేసి వసూళ్లను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ రెవెన్యూ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్వోలు, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. టాప్%-%20 మొండి బకాయిదారులపై తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ఈ నెలాఖరులోగా మొండి బకాయిలను సమన్వయంతో రాబట్టాలని, ప్రగతి పన్నుల ఆవశ్యకతను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు.ప్రతి పన్ను ఎగవేతదారుడికి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పన్నుదారులకు ముందుగా రెడ్ నోటీసులు ఇవ్వాలని, అయినప్పటికీ స్పందించకపోతే మున్సిపల్ సేవలను నిలిపివేయాల్సి వస్తుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఆస్తి పన్ను మాత్రమే కాక తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు వంటి అన్ని వసూళ్లపై నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి వార్డులో రోజువారీ వసూళ్ల పురోగతిని మానిటర్ చేయాలని, లక్ష్యాలు నెరవేర్చడంలో ఎటువంటి నిర్లక్ష్యానికీ తావులేదని హెచ్చరించారు.టెలికాన్ఫరెన్స్‌లో ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజీద్, ఆర్ఐలు, నోడల్ అధికారులు, అడ్మిన్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్ - వాష్ అండ్ గో' కార్యక్రమం..

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్



ప్రతినిధి కర్నూలు డిసెంబర్ 17 క్రైమ్ న్యూస్: రాత్రి, తెల్లవారుజామున తిరిగే వాహనాలలో సరైన భద్రతా చర్యలు , జాగ్రత్తలు పాటించాలని కర్నూల్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు భారీ వాహానాలకు "స్టాప్ - వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలో హైదరాబాద్- బెంగుళూరు, హైదరాబాద్ - చైన్నె ల నేషనల్ హైవే - 40, నేషనల్ హైవే - 44 ల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరోలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు. వాహానాలను అతి వేగంతో నడపకుండా, రాంగ్ రూట్ లో వెళ్ళకుండా, పరిమితికి మించి ప్రయాణీకులకు ఎక్కించుకునే డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తెలియజేశారు.



## అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

### నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి కావాలి

### రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష



కర్నూలు ప్రతినిధి: నగరంలోని 52 వార్డుల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశిత గడువుల్లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఆయన రూ.25 కోట్ల అభివృద్ధి పనుల పురోగతిని, వార్డుల వారీగా సమీక్షించారు.రూ.23 కోట్లు సాధారణ నిధులతో, రూ.1.50 కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులతో, రూ.60 లక్షలు ఎన్‌క్యాప్ నిధులతో జరుగుతున్న పనులపై కమిషనర్ పురోగతి వివరాలు తెలుసుకున్నారు. పనుల నాణ్యత, వేగం, పర్యవేక్షణపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అవసరమైన చోట గుత్తేదారులపై ఒత్తిడి పెంచి, జాప్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు జరగాలని ఆయన స్పష్టం చేశారు.

## దివ్యాంగులకు వైద్యుల సేవా కార్యక్రమం




ప్రతినిధి నంద్యాల డిసెంబర్ 17: నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోలిచక్రాల కుర్చీలు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేసిన వైద్యులులిసేవా కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు రాకేష్ రెడ్డి, అనిల్ కుమార్, భార్గవ వర్ధన్ రెడ్డి, పెసల అశోక్ నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగుల సేవా మాసోత్సవం లో భాగంగా సంఘం కార్యాలయంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ,అధ్యక్షులు రమణయ్య నిర్వహణలో జరిగిన సేవా కార్యక్రమంలో వైద్యులు రాకేష్ రెడ్డి ,అనిల్ కుమార్ ,భార్గవ వర్ధన్ రెడ్డి,పెసల అశోక్ పాల్గొని దివ్యాంగులకు చక్రాల కుర్చీలు రెండు, ఒక వినికిడి యంత్రం, ముగ్గురికి చంక కర్రలు, బాలికకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గత 24 సంవత్సరాలుగా డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో దివ్యాంగులకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందజేస్తూ వస్తున్నామని భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు సహకారం కొనసాగిస్తామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ద్వారా ఇప్పటివరకు గత 15 సంవత్సరాల కాలంలో 3000 మంది పైగా దివ్యాంగులకు హెల్త్ కార్డులు అందజేయడం జరిగిందని, వాటి ద్వారా దివ్యాంగులు నంద్యాల ఐఎంఏ వైద్యుల ప్రైవేట్ ఆసుపత్రులలో ఉచిత ఓపిడి సేవలు అందుకుంటున్నారని తెలియజేశారు. భారతదేశంలో నంద్యాల ఐ ఎం ఎ శాఖ మాత్రమే ఈ విధమైన నిరంతర సేవా కార్యక్రమం కొనసాగిస్తున్నదని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు సహకరించిన వైద్యులను సంఘం తరపున శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రామలింగం, కార్యాలయ కార్యదర్శి మధు పాల్గొన్నారు.




## 16వ వైట్ గోల్డ్ నూతన కార్యాలయం ప్రారంభం



కర్నూలు డిసెంబర్ 17: కర్నూలు లో 16వ వైట్ గోల్డ్ సంస్థ నూతన కార్యాలన్నీ ప్రారంభించినట్లు వైట్ గోల్డ్ సంస్థ కర్నూల్ సేల్స్ మేనేజర్ ఆనంద్ తెలిపారు.బుధవారం కర్నూల్లో వైట్ గోల్డ్ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ...దక్షిణ భారతదేశ వ్యాప్తంగా వైట్ గోల్డ్ సంస్థ సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. వినియోగదారుల వద్ద ఉన్న బంగారు నగల కొనుగోలు, తాకట్టులో ఉన్న నగల విడిపింపు, రోజువారీ ధర ఆధారంగా క్రయ%-%విక్రయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బ్రాంచ్‌లను విస్తరించినట్లు వెల్లడించారు.అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు తమ బంగారాన్ని విడిపించుకునేలా వైట్ గోల్డ్ సంస్థ చేదోడుగా నిలుస్తుందని ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు

- స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్' మన విధానం

-నిత్య విద్యార్థుల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు

- విమర్శలకు బెదిరేదీ లేదు... పీపీపీతోనే మెరుగైన వైద్య సేవలు

- 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు






అమరావతి, డిసెంబర్ 17, : జిల్లాల కలెక్టర్లు ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లుగా పనిచేయాలని, ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్రగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకునేలా... ప్రభుత్వంపై ప్రజలకున్న విశ్వసనీయత కొనసాగించేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకమని... కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా చూడాలని సీఎం చెప్పారు. ప్రతీ నిమిషం తనని తాను మరింత ఉన్నతంగా తీర్చిద్దుకుంటున్నాని అధికారులకు ముఖ్యమంత్రి వివరించారు. ఆంధ్రప్రదేశ్ లో ఇక నుంచి స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ఉండాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహా విధానాన్నే పరిపాలనలోనూ తెస్తున్నట్టు సీఎం ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో బుధవారం వివిధ అంశాలపై సీఎం జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరును స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సే కొలమానంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. కొన్ని జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ మిగతా జిల్లాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరైనా నిత్య విద్యార్థిగానే ఉండాలని, నిరంతరం వివిధ అంశాలను తెలుసుకుంటూ అభివృద్ధిలో భాగస్వామి కావాలని చెప్పారు. కలెక్టర్ల సదస్సులో చర్చలు మొక్కుబడిగా సాగకుండా... అర్థవంతమైన సమీక్షలు, చర్చలు జరపాలన్నారు. ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరారు.

ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'ప్రజా పాలనలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్దఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా... తగ్గించాం. వ్యవస్థలో ఉండే లోపాలను అడ్డుగా పెట్టుకుని కొందరు పనిచేయకుండా తప్పించుకుంటున్నారు. రెవన్యూ శాఖలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఫైళ్లను పరిష్కరించుకుండా తమ వద్ద నుంచి వేరే వారికి పంపించేస్తున్నారు. ఇకపై ఫిర్యాదులన్నింటికీ పరిష్కారం చూపాలి. డేటా డ్రివెన్ గవర్నెన్స్ ద్వారా నిర్ణయాలు తీసుకోవాలి. ప్రతీ శాఖ ఆన్‌లైన్ ద్వారా ఫైళ్లు నడపాలి సేవలు అందించాలి. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో అందరూ గొప్పగా చెప్పుకునే స్థాయిలో మన చర్యలు ఉండాలి.' అని అన్నారు.

పరిపాలనలో పవన్, లోకేష్ భేష్

ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, చిన్నారులు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుందని ముఖ్యమంత్రి సూచించారు. జీఎస్డీపీ, కేపీఐ, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలా చర్చించాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల ద్వారా ఫలితాలు ఎలా వస్తున్నాయన్నదే ముఖ్యమని, మనం చక్కగా ప్రజలకు సేవలందిస్తున్నాం... కానీ మరింత సమర్థవంతంగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. లోటుపాట్లను సవరించుకుంటేనే ప్రజల్లో సంతృప్తి వస్తుందన్నారు. 5,757 మందికి కానిస్టేబుళ్లుగా నియామక పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమనిపించిందని సీఎం అన్నారు. నియామకపత్రం తీసుకున్న ఓ కానిస్టేబుల్ తన ఊరికి రోడ్డు లేదని ఉప ముఖ్యమంత్రికి సమాచారం అందిస్తే... అదే వేదిక నుంచి ఆ రోడ్డుకు రూ. 3.90 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఉప ముఖ్యమంత్రి వేరే రంగం నుంచి వచ్చినా... పరిపాలనలో చక్కటి పనితీరు కనబరుస్తున్నారని, మంత్రి లోకేష్ గూగుల్ డేటా సెంటర్ విశాఖకు తీసుకువచ్చారని ప్రశంసించారు. గత పాలకుల నిర్వాకం వల్ల నిర్వీర్యం అయిపోయిన కేంద్ర ప్రాయోజిత పథకాలన్నీ పునరుద్ధరించామని చెప్పారు.

## సూపర్ సిక్స్... సూపర్ సక్సెస్

'సూపర్ సిక్స్‌ను సూపర్ సక్సెస్ చేశాం. పేదలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సూపర్ సిక్స్ పథకాలను తీసుకొచ్చాం. సామాజిక భద్రత పెన్షన్లను మొదటి తేదీనే అందిస్తున్నాం. తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ ఇస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రెండు విడతల్లో ఒక్కో రైతుకు రూ.14 వేలు ఇచ్చాం. దీపం-2.0, స్త్రీశక్తి, మెగా డీఎస్సీ, కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా భర్తీ చేశాం. డ్వాక్రా, మెప్మాను ఇంటిగ్రేట్ చేస్తున్నాం. పెద్దఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నాం... అందరికీ ఇళ్లు అందేలా చేస్తున్నాం. పీ4 ద్వారా పేదలకు చేయూత అందించటమే లక్ష్యం. ప్రివెంటివ్, క్యురేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి.' అని ముఖ్యమంత్రి అన్నారు.

వేగంగా అనుమతులు మన లక్ష్యం

విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సులో రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అలాగే ఇప్పటివరకు రూ. 8.29 లక్షల కోట్ల పెట్టుబడులను ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ పెట్టుబడులతో 23 లక్షలకు పైగా ఉద్యోగాలు రాష్ట్రానికి వస్తాయని చెప్పారు. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని అన్నారు. వచ్చిన పెట్టుబడులకు అనుమతులు, భూ కేటాయింపుల విషయంలో కలెక్టర్లు కూడా వేగంగా స్పందించాలని సీఎం సూచించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానానికి వచ్చామని... పెట్టుబడులు పెట్టేవారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అన్నిరంగాల్లోనూ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ అమలైతే జీఎస్డీపీలో 15 శాతం వృద్ధి సాధ్యమేనని సీఎం స్పష్టం చేశారు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఈ వృద్ధిని సులభంగా సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశానికి సుస్థిరమైన పాలన అందిస్తున్నారని, ఇప్పుడు ప్రపంచం అంతా భారత్ గురించి ఆలోచన చేయకుండా ముందుకు వెళ్లటం లేదని సీఎం తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక ఐటీ రంగమని... ఇందుకు అవసరమైన ఐటీ నిపుణులకు రాష్ట్రంలో లోటు లేదన్నారు.

## పీపీపీలో నిర్మిస్తే ప్రైవేట్ పరం కాదు

జిల్లాల కలెక్టర్ల సమావేశంలో పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం స్పష్టత ఇచ్చారు. పీపీపీ ద్వారా వైద్య సేవలు మరింత మెరగవుతాయని అన్నారు. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారని... అయితే పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతున్నా... అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయని చెప్పారు. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుందని స్పష్టం చేశారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లోనే అందుతున్నాయని, సీట్లు కూడా పెరిగినట్టు వివరించారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారని, అవే డబ్బులతో రెండు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి ఉండేదని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ నిర్వహణ ఇప్పుడు ప్రభుత్వానికి భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోందని అన్నారు. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారని... అలాగని అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా అని సీఎం ప్రశ్నించారు. విమర్శలు చేస్తే భయపడేది లేదని, వాస్తవాలన్నీ ప్రజలకు తెలియ చేయాలన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయని, జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారని సీఎం అన్నారు. 13, 14 శాతం మేర అత్యధిక వడ్డీలతో అప్పులు తెచ్చి సమస్యలు సృష్టించారని, అనాలోచిత విధానాలతో అనవసరపు ఖర్చు పెరిగిందన్నారు. ఇప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులు రీ-షెడ్యూలు చేస్తున్నామని సీఎం అన్నారు. చివరికి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చిన 70 శాతం ధ్వంసమైన రోడ్లను కూటమి ప్రభుత్వంలో మరమ్మతులు చేసి, కొత్తగా రోడ్లు వేస్తున్నామని సీఎం వెల్లడించారు.

### కానిస్టేబుళ్ల నియమకాలే కాదు..

# స్టైఫండ్ కూడా పెంచారు

- కానిస్టేబుళ్లకు స్టైఫండ్ పెంపుపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

- పోలీసులను తమ స్వప్రయోజనాలకు వాడుకోవడం తప్ప వైసీపీ ఏమి చేసింది లేదు

- ఇది పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చే ప్రభుత్వమన్న దగ్గుపాటి



అనంతపురం, డిసెంబర్, 17: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలీసులను తమ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం తప్ప ఏం చేసిందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నిలదీశారు. తాజాగా కూటమి ప్రభుత్వం కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి చేయడం అలాగే స్టైఫండ్ మూడింతలు పెంచడం ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన ఒక ప్రకటన ద్వారా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గత వైసీపీ హయాంలో అన్ని పెండింగ్ పెట్టడం, ఉన్నవి కూల్చడం తప్ప ఏమీ చేయలేదన్నారు. ఇందులో భాగంగానే గతంలో కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పెండింగ్ లో పెట్టిపోయారన్నారు. ఇప్పటికే లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేశారన్నారు. తాజాగా 5,757 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి అనితలు నియామక పత్రాలు అందించారన్నారు. అంతే కాకుండా కానిస్టేబుళ్లకు ప్రస్తుతం ఉన్న రూ.4,500 స్టైఫండ్ ను రూ.12,500కు పెంచడం హర్షించదగ్గ విషయమన్నారు. దీనిపై పోలీస్ శాఖ మొత్తం సంతోషం వ్యక్తం చేస్తోందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకే తమ కూటమి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో ఎలాంటి రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. గతంలో పోలీసుల చేత తప్పులు చేయించి.. చివరకు వారినే జైలు పాలు చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. పోలీసుల గౌరవాన్ని పెంచే తమ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

## హెల్మెట్ ధారణ పై తాడిపత్రి లో బైకు అవగాహన ర్యాలి

- పాల్గొన్న ఏఎస్పీ, సీఐలు, ఎస్సైలు, ప్రజలు




తాడిపత్రి, డిసెంబర్, 17, : జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు బుధవారం తాడిపత్రి పట్టణంతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని మండల కేంద్రాలలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో హెల్మెట్ ధారణపై బైకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఆధ్వర్యంలో చేపట్టారు. ర్యాలీల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలనే అంశంపై అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... ద్విచక్ర వాహన ప్రమాదాల్లో తల గాయాల వల్ల ప్రాణనష్టం అధికంగా జరుగుతోందన్నారు. తాడిపత్రి సబ్ డివిజన్లో ఇటీవల జరిగిన ఫ్యాటల్ రోడ్ యాక్సిడెంట్స్ ఘటనల్లో ముగ్గురు తలకు హెల్మెట్ ధరించక పోవడం వల్లనే



చనిపోయారన్నారు. అందుకే... హెల్మెట్ ధరించడం ద్వారా అనేక విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. రోడ్డు నిబంధనలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని, భద్రతే ప్రధాన లక్ష్యంగా వాహనాలు నడపాలని సూచించారు. తాడిపత్రి పట్టణంలో నిర్వహించిన బైకు అవగాహన ర్యాలీ తాడిపత్రి రూరల్ యూపీఎస్ నుంచి ప్రారంభమై అశోక్ పిల్లర్ వరకు కొనసాగి, తిరిగి తాడిపత్రి రూరల్ యూపీఎస్ వద్ద ముగిసింది. ఈ అవగాహన ర్యాలీలలో ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి తో పాటు సీఐ లు శివ గంగాధర్ రెడ్డి, ఆరోహన్ రావు, ఎస్ఐ లు ధరణి, ఎంవీఐ రాజగోపాల్, ద్విచక్ర వాహన షోరూములైన రాయల్ ఎన్‌ఫీల్డ్, టీవీఎస్, హెూండా, హీరో, సుజుకి షోరూముల మేనేజర్లు మరియు వారి సిబ్బంది, అర్జాస్ స్టీల్ ఫ్యాక్టరీ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పర్యాటక రంగంలో సరికొత్త అధ్యాయం

- అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా(ఏడీటీవోఐ)తో పర్యాటక శాఖ ఎంవోయూ


- 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖలో "ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025" నిర్వహణ

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



అమరావతి, డిసెంబర్, 17: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని దేశీయంగా అగ్రస్థానంలో నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా సహకారంతో 2026 ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖపట్నం వేదికగా 'ఏడీటీవోఐ నేషనల్ టూరిజం మార్ట్ 2025' నిర్వహించనున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. బుధవారం వెలగపూడి సచివాలయం రెండవ బ్లాక్ లోని తన కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఏడీటీవోఐ ప్రతినిధులతో ఎంవోయూ (అవగాహన ఒప్పందం) కుదుర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశీయ పర్యాటక రంగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎంవోయూ కుదుర్చుకున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అద్భుతమైన తీరప్రాంతం, మెరుగైన మౌలిక వసతులు కలిగిన విశాఖ నగరం ఈ జాతీయ స్థాయి ఈవెంట్‌కు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని కోస్టల్ టూరిజం, ఆధ్యాత్మిక క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో-అడ్వెంచర్ టూరిజం, ఏజెన్సీ ప్రాంతాల పర్యాటకాన్ని జాతీయ స్థాయిలో ప్రదర్శించడానికి ఇది ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు.రెండు రోజుల పాటు జరిగే ఈ మార్ట్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ టూర్ ఆపరేటర్లు, హెూటల్ యజమానులు, డెస్టినేషన్ ప్రమోటర్లు, పర్యాటక రంగ వాటాదారులు, ట్రావెల్ నిపుణులు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఈవెంట్ బీ2బీ నెట్‌వర్కింగ్ సెషన్లు,గమ్యస్థానాల ప్రదర్శనలు, వ్యాపార సమావేశాలు, ప్యానెల్ చర్చలు, పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాల ద్వారా స్థానిక పర్యాటక వాటాదారులకు జాతీయ స్థాయిలో వ్యాపార సంబంధాలు ఏర్పడతాయని తాము భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అపారమైన, వైవిధ్యభరితమైన పర్యాటక అవకాశాలను ప్రదర్శించడానికి ఇదొక అద్భుతమైన వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ఈ చొరవ వల్ల రాష్ట్రానికి పర్యాటకుల రాక పెరగడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు, దీర్ఘకాలిక వ్యాపార సంబంధాలు మెరుగుపడతాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు మాట్లాడుతూ.. దేశీయ పర్యాటకాన్ని బలోపేతం చేయడం, అంతగా ప్రాచుర్యం లేని పర్యాటక ప్రాంతాలను ప్రోత్సహించడం, వెలుగులోకి తీసుకురావడం, స్థానిక వర్గాలకు స్థిరమైన పర్యాటక వృద్ధి, ఉపాధి అవకాశాలను కల్పించడం తమ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు పర్యాటక శాఖ కూడా బాధ్యతాయుతమైన, సమగ్రమైన పర్యాటక వృద్ధిని సాధించేందుకు జాతీయ సంఘాలతో కలిసి పనిచేస్తామని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా నేషనల్ టూరిజం మార్ట్ 2025 ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోని అత్యంత డైనమిక్, భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉన్న పర్యాటక కేంద్రంగా మార్చడంలో ఒక మైలురాయిగా నిలుస్తుందనడంలో అతిశయోక్తి లేదు. కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీఏ సీఈవో, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఏపీ సృజనాత్మక సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి, అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ వేద్ ఖన్నా, వైస్ ప్రెసిడెంట్ ఆశిష్, ట్రావెల్ మార్ట్ సీఈవో విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్‌ల కు ఘన స్వాగతం



తిరుపతి, డిసెంబర్ 17, : తిరుపతి జిల్లా ఒక్కరోజు పర్యటన నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేసిన రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము,, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ లకు తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం వద్ద రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత %ఁ% జౌళి శాఖల మంత్రి శ్రీమతి ఎస్. సవిత ఘన స్వాగతం పలికారు. రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతిని, రాష్ట్ర గవర్నర్ కు మంత్రి సవిత సాదరంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు సంప్రదాయ కళలు, చేనేత వైభవాన్ని ప్రతిబింబించే విధంగా కొండపల్లి బొమ్మలను రాష్ట్రపతి కి అందజేసారు. మంగళగిరి కలంకారి శాలువాతో గౌరవంగా సన్మానించారు. అదే విధంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కూడా సంప్రదాయ రీతిలో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర కళలు, చేనేత, హస్తకళలకు జాతీయ స్థాయిలో గుర్తింపు కల్పించడంలో రాష్ట్రపతి గారి ప్రోత్సాహం ఎంతో కీలకమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేనేత, హస్తకళాకారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, కొండపల్లి బొమ్మలు, మంగళగిరి చేనేత వంటి సంప్రదాయ కళలను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తోందని మంత్రి సవిత గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



### కడలిని జయించి,కన్నీటి కడలిలో

# చిక్కుకున్న మత్స్యకారుడు!

: కడలిని జయించిన మత్స్యకారుడు,కన్నీటి కడలిలో చిక్కుకుని విలవిలలాడుతున్నాడు. ప్రాణాలకు తెగించి చేపలు వేటాడి,ప్రపంచానికి పౌష్టిక ఆహారాన్ని అందించి,దేశానికి మత్స్య సంపదను అందించి,తాను మాత్రం తినడానికి తిండి లేక, కట్టడానికి బట్టలేక, ఉండడానికి గూడు లేక అంటరానితనంతో అలమటిస్తున్నాడు. విశాలమైన సముద్రతీరం గల ఈ రాష్ట్రంలో,తన జీవన పోరాటంలో మత్స్యకారుడు అనాదిగా సముద్రాన్ని నమ్ముకుని బ్రతుకుతున్నా,వేటాడదానికి అనుకూలం లేక పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ బార్డర్లకు వెళ్లి, వారి విష వలయంలో చిక్కుకొని విలవిలలాడుతున్న తరుణంలో,వైసిపి ప్రభుత్వం సముద్రాన్ని జీవనాధారంగా చేసుకొని ఎగిసిపడుతున్న కెరటాలతో నిత్యం పోరాటం చేస్తూ జీవనం సాగిస్తున్న గంగపుత్రుల సంక్షేమం,సాధికారత కోసం స్వాతంత్ర్యానంతరం మొట్ట మొదటిసారిగా 4 పోర్టులు,10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండ్ సెంటర్లు,మత్స్య యూనివర్సిటీ నిర్మాణాలు చేపట్టారు.ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్ర పేరుతో ఎక్కడికక్కడ మత్స్య సంపదను అమ్ముకొని బ్రతికే ఏర్పాటు చేశాడు.వివిధ పథకాల ద్వారా 5 సంవత్సరములలో 4,913 కోట్లు లబ్ధి చేకూర్చాడు.6 కార్పొరేషన్లుఏర్పాటు చేసి ఆరు మంది చైర్మన్లు 72 మంది రాష్ట్రస్థాయి డైరెక్టర్లను ఎంపిక చేయడంతో పాటు,స్థానిక సంస్థలలో,తన పార్టీ పదవులలో భాగస్వామ్యాన్ని కలిగించి రాజకీయ సమానత్వం కలిగించాడు.ఒక ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలు,ఒక మినిస్టర్, నలుగురు ఎమ్మెల్సీలను చేశాడు.స్వాతంత్ర్యానంతరం ఇంత పెద్ద ఎత్తున గంగపుత్రులకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన సందర్భం కనబడదు.ఈ విధంగా ఇప్పుడు,ఎప్పుడు తాను గంగ పుత్రులకు అండగా ఉంటాననే ధైర్యాన్ని ఇచ్చాడు.

వీళ్ళు,వాళ్లు,ఆ ప్రాంతం,ఈ ప్రాంతం అని తేడా లేకుండా అందరికీ సమానంగా మంచి చేయాలి,వారి జీవితాలు మార్చాలని ఇంతటి గొప్ప పనులు చేశాడు.అందుకే గంగపుత్రులు ఐకమత్యంతో మెలిగి రాజకీయ సామాజిక ఆర్థిక సమానత్వం కోసం అహరహం కష్టించి రాజకీయ పార్టీలలో సముచిత స్థానాన్ని కల్పించుకుని చట్టసభలలో మరింతగా ఎదగడానికి కృషి చేయాలి,అందులకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘాలను పటిష్ట పరుచుకుని ప్రయాణం చేయాలి అప్పుడే ఏ ప్రభుత్వం అయినా ఏ రాజకీయ పార్టీ అయినా సముచిత స్థానాన్ని కల్పించి గౌరవిస్తుంది.

కె.వి రమణ,మాజీ డైరెక్టర్ ,
బెస్త కార్పొరేషన్,
అనంతపురం జిల్లా.

## మోడీ, అమిత్ షా రాజీనామా చేయాలి : ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్ గాంధీలపై ఇడి ఛార్జిషీటు దాఖలు చేసింది. ఈ ఛార్జిషీటును మంగళవారం ఢిల్లీ కోర్టు స్వీకరించడానికి నిరాకరించింది. ఈ విషయంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే బిజెపిని తీవ్రంగా విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీని, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాని తమ పదవులకు రాజీనామా చేయాలని బుధవారం ఆయన డిమాండ్ చేశారు. నేడు ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'గాంధీ కుటుంబాన్ని వేధించడమే నేషనల్ హెరాల్డ్ కేసు లక్ష్యం. కేవలం రాజకీయ ప్రతీకార దృక్పథంతోనే దీనిని దాఖలు చేశారు. కోర్టు తీసుకున్న ఈ నిర్ణయం నరేంద్ర మోడీ, అమిత్ షాలకు చెంపదెబ్బలాంటిది. భవిష్యత్తులో ప్రజలను వేధించబోమని పేర్కొంటూ వారు రాజీనామా చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. అలాగే నేషనల్ హెరాల్డ్ కేసు ఓ తప్పుడు కేసుగా ఖర్గే అభివర్ణించారు. కేవలం రాజకీయ ప్రతీకారం, దురుద్దేశంతోనే ఈ కేసును కొనసాగించారని ఆయన ఆరోపించారు. 1938లో స్వాతంత్ర్య సమరయోధులు ఈ (నేషనల్ హెరాల్డ్) పత్రికను ప్రారంభించారు. దీనిని బిజెపి ప్రభుత్వం ఇప్పుడు మనీలాండరింగ్ వంటి విషయాలతో ముడిపెట్టి అప్రతిష్టపాల్జేందుకు ప్రయత్నిస్తోంది. నిజం ఏమిటంటే ఈ కేసులో ఏమీ లేదు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులను వేధించడమే బిజెపి ఈ కేసును ఒక సమస్యగా మార్చడానికి ప్రయత్నిస్తోంది అని ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత బిజెపి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడానికి ఇడి ద్వారా కేసుల్ని పెట్టిస్తుంది. కానీ ఢిల్లీ కోర్టు తీసుకున్న నిర్ణయంతో 'తీర్పు న్యాయానికి అనుకూలంగా వచ్చింది. సత్యం గెలిచింది. కోర్టు తీర్పును హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నామని ఖర్గే అన్నారు.

## పంచాయతీ పోలింగ్ సమాప్తం




తెలంగాణ : తెలంగాణలో మూడో దశ ఆఖరి పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. అప్పటికే క్యూలైన్‌లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఈ విడతలో 3,752 సర్పంచి పదవులకు 12,652 మంది అభ్యర్థులు పోటీ చేశారు. 28,410 వార్డులకు 75,725 మంది బరిలో ఉన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి.. ఫలితాలను ప్రకటిస్తారు. ఆ తర్వాత వార్డు సభ్యులతో సమావేశాలు నిర్వహించి.. ఉపసర్పంచి ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ విడతలో 182 మండలాల్లోని 4,159 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 394 సర్పంచి స్థానాలు, 7,908 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అందువల్ల 3,752 గ్రామ పంచాయతీలకూ, 28,410 వార్డులకూ పోలింగ్ జరిగింది. ఈ దశలో 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు, మొత్తం 36,425 వార్డుల్లో 28,410 వార్డులకు (ఏకగ్రీవాలు తప్ప) 75,725 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు రాలేదు, రెండు పంచాయతీల్లో కోర్టు కేసులు లేదా ఇతర కారణాల వల్ల ఎన్నికలు నిలిపివేశారు. ఈ విడతతో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తయినట్లే. ఇక కేంద్రం నుంచి వచ్చే నిధులను పంచాయతీలు ఉపయోగించుకునేందుకు వీలవుతుంది. తద్వారా తెలంగాణ పల్లెల్లో మళ్లీ

### ఎంజిఎన్‌ఆర్ఇజిఎ చట్ట మార్పుకు వ్యతిరేకంగా
## కర్ణాటకలో కాంగ్రెస్ ఆందోళనలు



బెలగావి (కర్ణాటక) : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్ఇజిఎ) పేరును కేంద్ర ప్రభుత్వం విబిజి -రామ్ జిగా మార్చింది. ఈ చట్టానికున్న పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ.. కాంగ్రెస్ బుధవారం దేశవ్యాప్త ఆదోళనలకి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బుధవారం కర్ణాటక కాంగ్రెస్ నేతలు బెలగావిలోని సువర్ణ సౌధలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట గాంధీజీ చిత్రపటాలు చేతబూని నిరసన తెలిపారు. అలాగే నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్‌తోపాటు పలువురు కాంగ్రెస్ సీనియర్‌నేతలపైనా ఛార్జిషీటును నమోదు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యకు వ్యతిరేకంగానూ కాంగ్రెస్ ఆందోళనల్ని చేపట్టింది. కాగా, ఈ ఆందోళనలో పాల్గొన్న డి.కె శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జవహర్‌లాల్ నెహ్రూ స్థాపించిన నేషనల్ హెరాల్డ్ దేశానికే గర్వకారణం అని అన్నారు.అలాగే ఇడినుద్దేశించి.. నేను ఒకే ఒక్క ప్రశ్నని అడుగుతున్నాను. వారు ఇప్పటికీ ఎఫ్ఐఆర్ కాపీని నాకు ఎందుకు అందించలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇమేజ్ నేడు దెబ్బతిన్నది అని ఆయన మీడియాతో చెప్పారు.

## అహ్మదాబాద్‌లోని 10 స్కూళ్లకు బాంబు బెదిరింపులు



అహ్మదాబాద్ : గుజరాత్ రాజధాని అహ్మదాబాద్ నగరంలో పది పాఠశాలలకు బుధవారం బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఈరోజు మధ్యాహ్నం 1.11 సమయంలో స్కూళ్లను బాంబులతో పేల్చేస్తామని ఈరోజు ఉదయం 8.35 గంటల సమయంలో ఈ బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పాఠశాలల్ని క్షుణంగా తనిఖీ చేయగా.. ఎలాంటి బాంబులు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. థాల్టేలోని జెబర్ స్కూల్, ఉద్గమ్ స్కూల్, గురుకుల్ రోడ్‌లోని మహారాజ అగ్రసేన్ స్కూల్, మకర్బాలోని డిఎవి ఇంటర్నేషనల్ స్కూల్, వస్త్రపూర్‌లోని నిర్మాణ్ స్కూల్, విజాల్‌పూర్‌లోని జైడల్ స్కూల్, అదలాజ్‌లోని డివైన్ స్కూల్, డివైన్ చైల్డ్ స్కూల్, కాలోల్‌లోని ఆవిష్కార్ స్కూల్, బోడక్దేవ్‌లోని అహ్మదాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్, బోపాల్‌లోని న్యూ తులిప్ స్కూల్, డిపిఎస్‌లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. కేవలం స్కూళ్లకే కాదు.. అదేవిధంగా సబర్మతి జైల్లో కూడా బాంబులు పేలుతాయని గుర్తుతెలియని వ్యక్తులు ఆ మెయిల్స్‌లో హెచ్చరించారు. అదేవిధంగా కేంద్ర హౌమంత్రి అమిత్ షా, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోరు పేర్లను కూడా మెయిల్స్‌లో ప్రస్తావించినట్లు అధికారులు వెల్లడించారు.

## పల్లెంత తుళ్లింత కావాలిలె!

### ధనుర్మాసం ఉత్సవాలు ఆరంభం
### గ్రామాల్లో ఇక సంక్రాంతి సందడి
### ఆలయాల్లో ప్రత్యేక పూజలు
### ఆకట్టుకోనున్న రంగవల్లులు
### కోనసీమ ప్రత్యేకతగా ప్రభల ఉత్సవం
### దేశ విదేశాల నుంచి స్వగ్రామాలకు
### రానున్న తెలుగువారు



ఆలమూరు/బిక్కవోలు: తెలుగు సంస్కృతికి, సనాతన సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు, గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలిచే మకర సంక్రాంతి పండగకు పల్లె సీమలు ముస్తాబవుతున్నాయి. మార్గశిర కృష్ణ పక్ష ద్వాదశి, మూల కార్తీ రోజైన మంగళవారం మ్యధ్యాహ్నం 1.23 గంటలకు సూర్యుడు ృధనురాశిలో ప్రవేశించడంతో శ్రీమహా విష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన ధనుర్మాసం ప్రారంభమయ్యింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ధనుర్మాసాన్ని నెల పట్టుట లేదా నెలగంట అంటారు. జనవరి 14న జరిగే భోగి పండగ వరకూ నెల రోజుల పాటు ఈ ధనుర్మాసం ఉంటుంది. విష్ణాలయాల్లో ధనుర్మాస పూజలు చేసేందుకు దేవదాయశాఖ ఏర్పాట్లను పూర్తి చేసింది. కోనసీమ జిల్లాలోని వివిధ గ్రామాల్లో ఉన్న విష్ణాలయాల్లోని దేవతామూర్తులు ప్రతి రోజూ పల్లకిలో ఊరేగింపుగా వెళ్లి భక్తులకు దర్శనివ్వనున్నారు.

### సంప్రదాయ కళల కోలాహలం సంక్రాంతి

ధనుర్మాసం ప్రారంభం కావడంతో సంప్రదాయ కళల కోలాహలం గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభం కానుంది. తెల్లవారుజామున ఇంటి ముంగిట ఆడపడుచుల రంగు రంగుల హరివిల్లులు, హరిదాసు కీర్తనలతో మేలుకొలుపు, సంప్రదాయ పిండివంటలతో లోగిళ్లు కళకళలాడనున్నాయి. సంక్రాంతిని పురస్కరించుకుని ముగ్గుల పోటీలు, కోడి, ఎడ్ల పందేలను నిర్వహించేందుకు పల్లెలు సమాయత్తం అవుతున్నాయి. భోగి పండగను పురస్కరించుకుని చిన్నారులు ఆవు పేడను సేకరించి భోగి పిడకలను తయారు చేసే పనిలో నిమగ్నమవుతున్నారు. ఏడాదికోసారి వచ్చే కొమ్మదాసులు, గంగిరెద్దుల వారు, కోయదాసులు వంటి కళాకారులు గ్రామాల్లో సందడి చేయనున్నారు. సంప్రదాయ కళలుగా భావిస్తున్న కోడిపందేలను పోలీసుల కళ్లు గప్పి ఏవిధంగా నిర్వహించాలనే ఆలోచనలో పందెం రాయుళ్లు ఉన్నారు. ఇప్పటికే పందెం కోళ్లను జీడిపప్పు, బాదం పప్పు వంటి పౌష్టికాహారంతో ఇంటి ఆవరణలో పెంచుతున్నారు.

### పాకశాలలుగా పల్లె లోగిళ్లు

సంక్రాంతి నెల ప్రారంభం కావడంతో గ్రామాల్లోని లోగిళ్లు పిండివంటల తయారు చేస్తూ పాకశాలలుగా మారనున్నాయి. ఇంటికి వచ్చే కొత్త అల్లుళ్లు, దేశ విదేశాల నుంచి వచ్చే కుటుంబ సభ్యులు, బంధువులకు తెలుగు సంప్రదాయ వంటకాలైన సున్నుండలు, గజ్జికాయలు, జంతికలు, గవ్వలు, పోకుండలు తయారు చేసేందుకు మహిళలు సమాయత్తమవుతున్నారు. రైతులకు పంట చేతికందడంతో సంక్రాంతిని మరింత ఉత్సాహంగా జరుపుకునేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. సంక్రాంతికి నూతన వస్త్రాలు కొనుగోలు చేయడంతో పాటు తమ లోగిళ్లను సుందరంగా అలంకరించే పనిలో నిమగ్నమవ్వనున్నారు. ఇతర దేశాల్లో కాని, రాష్ట్రాల్లో కాని నివసించే తెలుగు ప్రజలు స్వగ్రామానికి రావడం ఆనవాయితీగా వస్తోంది. ఇప్పటికే విమానం, రైలు, బస్ టికెట్లు బుక్ అయిపోయాయి.

### పోటాపోటీగా ప్రభల ఉత్సవాలు

సంక్రాంతి పండగను పురస్కరించుకుని రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా కోనసీమలోని సుమారు 15 మండలాల్లో ప్రభల తీర్థ మహెూత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఏకాదశ రుద్రులుగా భావించే ప్రభల ఉత్సవాలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే ఈ ప్రభల ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. ఈ ప్రభలను పండగ మూడురోజుల పాటు ఊరేగించి పొలిమేరలు దాటిస్తే ఆ గ్రామానికి శుభం కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే గ్రామాలు, పట్టణాల్లో పోటీ పడి ప్రభల ఉత్సవాలను జరుపుతున్నారు. బాణసంచా పేలుళ్లు, కోలాటాలు, బ్యాండుమేళాలు వంటివి ఏర్పాటు చేసి ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు.

### గొబ్బెమ్మకు పూజలు

పండగ నెల ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి ఇంటి ముందు ఉదయాన్నే కళ్లాపు చల్లి అందమైన ముగ్గులు వేసి వాటి మధ్యన గొబ్బెమ్మను పెట్టి పూజిస్తారు. తెలుగు సంప్రదాయం ప్రకారం గొబ్బెమ్మలను గోదాదేవి, లక్ష్మీ దేవి, గౌరీ మాతగా భావిస్తారు. గోవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ముగ్గుల మధ్యలో ఉంచి గుమ్మడి, తంగేడు, గురుగు పూలు, పసుపు కుంకుమ సమర్పించి పూజిస్తారు. ధనుర్మాసం పొడవునా గొబ్బెమ్మను పూజించడం ఆనవాయితీ.

## నిర్లక్ష్యం మంటలు!

ఎక్కడ ఎలాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నా నిర్లిప్తంగా, నిమిత్తమాత్రంగా మిగిలిపోతున్న వ్యవస్థలున్నచోట మరో ఘోరం జరిగిపోయింది. గోవాలోని అర్పోరా గ్రామ సమీపంలో ఆదివారం వేకువజామున ఒక నైట్ క్లబ్‌లో చెలరేగిన మంటల్లో చిక్కు కుని, పొగతో ఊపిరాడక 25 మంది కన్నుమూశారు. మరో ఆరుగురు గాయపడ్డారు. రెండేళ్లుగా ఎలాంటి అనుమతులూ, లైసెన్సులూ లేకుండా అక్కడ వ్యాపారం సాగు తున్నా నిమ్మకు నీరెత్తినట్టున్న ప్రభుత్వం ఇప్పుడు సంతాపం ప్రకటించి, నష్టపరిహారం వాగ్దానం చేసింది. ఈ క్లబ్ నిర్మాణాన్ని గ్రామ పంచాయతీ సకాలంలో పసిగట్టి 2023 డిసెంబర్‌లో నోటీసులు జారీచేసింది. పర్యావరణపరంగా అది అత్యంత సున్నితమైన ప్రాంతం గనుక అక్కడ ఎలాంటి నిర్మాణాలూ జరపరాదని తెలిపింది. 2024 ఏప్రిల్‌లో దాన్ని కూల్చేయాలంటూ నోటీసులిచ్చింది. అటుతర్వాత ఏం జరగాలో అదే జరిగింది. స్థల యజమాని పంచాయతీరాజ్ డిప్యూటీ డైరెక్టర్ వద్ద అప్పీల్ చేశాడు. ఆ వెంటనే స్టే జారీ అయింది. మొన్న ఆగస్టులో బీజేపీ సభ్యుడు సంకల్ప్ అమోంకర్ దీన్ని అసెంబ్లీలో లేవనెత్తారు. ఉప్పు మడులు, పంటపొలాలు ఉన్నచోట యథేచ్ఛగా, చట్టవిరుద్ధంగా నైట్ క్లబ్‌లు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. కానీ జరిగిందేమీ లేదు. అధికారులపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ అంటున్నారు. మంచిదే. కానీ శాసనసభలో ప్రస్తావనకొచ్చి మూణ్ణెల్లు దాటుతున్నా చేసిందేమిటి? మంటలు ఆర్పడానికొచ్చిన అగ్నిమాపక వాహనాలు 400 మీటర్ల అవతలే నిలిచి పోవాల్సి వచ్చిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉన్నదో ఊహించవచ్చు. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకున్నా చాలాసేపు నిస్సహాయంగా ఉండిపోవాల్సి వచ్చింది. శనివారం రాత్రి 11.30 ప్రాంతంలో డీజేల హెూరుమధ్య బెల్లీ డ్యాన్స్ కార్యక్రమం సాగు తుండగా మంటలు అంటుకున్నాయి. ఆ సమయంలో బాణాసంచా కాల్చడం, అలంకరణ కోసం పైకప్పుపై వెదురు, ఫైబర్, గడ్డి వగైరాలతో చేసిన నిర్మాణంపై ఆ నిప్పు రవ్వలు పడటం వల్ల ప్రమాదం జరిగిందని చెబుతున్నారు. ఆ సమయానికి బయటకు పోయేందుకు ఉన్న ఒకే ఒక తోవ ఇరుగ్గా ఉండటంతో బయటపడటం కష్టమైందనీ, దాంతో కొందరు బేస్‌మెంట్‌వైపున్న మెట్లు దిగార నీ, అటు వెళ్లినవారంతా దట్టమైన పొగ వ్యాపించటంతో ఊపిరాడక చనిపోయారనీ ప్రత్యక్ష సాక్షుల కథనం. క్లబ్ నిర్మించాక అగ్నిమాపక సిబ్బంది, ఇతర అధికారులు దాన్ని సందర్శించి ఉంటే ఇలాంటి విషాదాన్ని ముందే ఊహించేవారు. ఎక్కడెక్కడ వెలుపలికి పోయే మార్గాలుండాలో, మంటలు ఆర్పటానికి తోడ్పడే పరికరాలను



ఎక్కడ అందుబాటులో ఉంచాలో సూచించేవారు. మంటల కారణంగా విద్యుత్ నిలిచిపోయాక ఆ ప్రాంతమంతా గాఢాంధకారం అలుము కుని తొక్కిసలాట చోటుచేసుకుందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. గోవాలో క్లబ్‌ల కొచ్చేవారిలో అత్యధిక శాతం యువత. విదేశీయులతోపాటు వేర్వేరు రాష్ట్రాల్లో కార్పొరేట్ సంస్థల్లో పనిచేసేవారు వారాంతంలో బృందాలుగా గోవాకు వస్తుంటారు. ఎంతో బంగారు భవిష్యత్తుగల ఈ యువత కారణంగా కోట్లాది రూపాయల వ్యాపారం సాగించే క్లబ్‌లు కనీస రక్షణ చర్యలు తీసుకోవటంలో విఫలం కావటం, పన్నుల రూపంలో ఆదాయాన్ని ఆర్జించే ప్రభుత్వం కూడా పట్టనట్టు వ్యవహరించటం దుర్మార్గం. ఇలాంటి క్లబ్బుల్లో అడపా దడపా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ఉదంతాలు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో బయటపడుతున్నాయి. అయినా ముందు జాగ్రత్తలు లేవు. పాశ్చాత్య విష సంస్కృతిని అరువు తెచ్చుకుని వ్యాపారం సాగించటం ఈ బాపతు క్లబ్బుల బతుకుతెరువు. మద్యం ఏరులై పారే, జూదం చోటుచేసుకునే ఇలాంటి వాటిని నడవనీయరాదన్న ఉన్నతాశయం ప్రభుత్వాలకు ఎటూ ఉండటం లేదు. కనీసం వాటిని నియంత్రించటమైనా తమ బాధ్యతగా భావించకపోవటం విషాదకరం. క్లబ్బులే కాదు... ఆకాశాన్ని తాకే భవంతులు సైతం ఎలాంటి ప్రమాణాలూ పాటించకుండానే నిర్మాణ మవుతున్నాయి. అసలు మన దేశంలో అగ్నిమాపక వ్యవస్థ అత్యంత నాసిరకమైనది. అగ్నిమాపక కేంద్రాలు తక్కువ. అక్కడి సిబ్బంది వాడే పరికరాలు, వాహనాలు చాలా భాగం కాలం చెల్లినవి. కనీసం తాజా ఉదంతమైనా పాలకుల కళ్లు తెరిపిస్తుందా? ఆ రంగం సమూల ప్రక్షాళనకు పురిగొల్పుతుందా?

## ఇండిగో బ్లాక్‌మెయిలింగ్

ప్రయాణికులపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ తరచు వార్తల్లోకెక్కే 'వివాద'యాన సంస్థ ఇండిగో... తనకు నచ్చని నిబంధనలు అమల్లోకి రావటాన్ని జీర్ణించుకోలేక వారం రోజులపాటు దేశంలో పౌర విమానయానాన్ని దాదాపు స్తంభింపజేసింది. కనీవినీ ఎరుగని రీతిలో దేశవ్యాప్తంగా మూడు వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయి, వేలాదిమంది ప్రయాణికులు దారీతెన్నూ తోచక ఇబ్బందులు పడ్డారు. కనీసం ప్రత్యామ్నాయాలు వెదుక్కుందామన్నా లగేజీ ఆచూకీ దొరక్క నరకయాతన అనుభవించారు. వారం గడుస్తున్నా యథాపూర్వ స్థితి ఇంకా ఏర్పడలేదు. కాకపోతే కాస్త మెరుగైంది. ఈ పాపంలో కేంద్ర ప్రభుత్వానికీ వాటా ఉంది. ఇండిగో ధిక్కరణను పసిగట్టలేని అమాయకత్వం క్షంతవ్యమేనా? తక్కువ చార్జీలతో ప్రయాణికులను ఆకట్టుకుని, సామర్థ్యాన్ని మెరుగుపర్చుకుంటూ, ఎవరికీ అందని స్థాయిలో విస్తరించుకుంటూ పోయిన ఇండిగో ఆ రంగంలో గుత్తాధిపత్యాన్ని నెలకొల్పింది. గత పాతికేళ్లలో మూతబడిన జెట్ ఎయిర్‌వేస్, ఎయిర్ సహారా, ఎయిర్ డెక్కన్, కింగ్‌ఫిషర్ వగైరా 9 సంస్థలు ఇండిగో చకచకా ఎదగటానికి దోహదపడ్డాయి. పర్యవసానంగా పౌర విమానయాన రంగంలో ఇండిగో 61 శాతం వాటాను సాధించగలిగింది. మరో సంస్థ ఎయిరిండియా 30 శాతం దగ్గర నిలిచింది. పోటీదారులందరినీ దాటుకుని శరవేగంతో దూసుకుపోవటం, లాభార్జన అదే స్థాయిలో పెరగటం, స్వల్ప కాలంలోనే సమర్థవంతమైన సంస్థగా పేరు తెచ్చుకోవటం, ఏటా పది కోట్ల మంది ప్రయాణికులను చేరేయటం ప్రశంసించదగ్గ విజయమే కావొచ్చు. కానీ గగనతలంలో 35,000 అడుగుల ఎత్తున ఎగిరే విమానాలతోపాటే దాని అహంకారమూ పడగలెత్తింది. విమానయాన రంగాన్ని శాసిస్తున్న తనకు విధివిధానాలు నిర్దేశించటానికి పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ఎవరన్న స్థాయికి చేరుకుంది. అందుకే ఉద్దేశపూర్వకంగా ధిక్కారాన్ని ప్రదర్శించింది. 'కేవలం అవగాహన లేమి వల్లా, ప్రణాళికల రూపకల్పనలో జరిగిన లోటుపాట్ల వల్లా' సర్వీసులకు అంతరాయం ఏర్పడిందన్న ఇండిగో ప్రకటన ఉత్త వంచన. ఎందుకంటే దేశీయ విమాన సర్వీసుల్ని ఎడా పెడా రద్దు చేసిన ఆ సంస్థ... అంతర్జాతీయ సర్వీసుల్లో కేవలం 10 శాతానికి మాత్రమే కోతపెట్టింది. ఆ సర్వీసులు ఇష్టానుసారం రద్దు చేస్తే భారీ మొత్తాల్లో జరిమానా లుంటాయి మరి. డీజీసీఏ ఏర్పరిచిన




నిబంధనలు ఇప్పటివి కాదు. గత ఏడాది మొదట్లోనే... అంటే దాదాపు రెండేళ్లనాడే ఆ ప్రతిపాదనలు రూపుదిద్దుకున్నాయి. లాభార్జన కోసం తక్కువ మందితో ఎక్కువ సర్వీసులు నడిపే ధోరణి ప్రమాదకరమన్న ఉద్దేశంతో విధించిన పరిమితులవి. వారంలో పైలెట్లకుండే విశ్రాంతి సమయాన్ని 36 గంటలనుంచి 48 గంటలకు పెంచటం, రాత్రి వేళల్లో పైలెట్లు పనిచేసే సమయాన్ని 10 గంటలకు పరిమితం చేయటం, ఒక పైలెట్ వారానికి రెండుసార్లకు మించి నైట్ ల్యాండింగ్‌లు చేయరాదన్న నిబంధన అందులో భాగమే. ఇవన్నీ గత నెల 1 నుంచి అమలు చేయాలని కోరింది. ఈ ఏడాది కాలంలో ఇండిగో ఇందుకోసం సాగించిన కసరత్తేమీ లేదు. పైగా ఒకరి పైలెట్లను మరొకరు తీసుకోరాదని వేరే సంస్థలతో లాలూచీకి దిగి పనిగంటలు పెంచింది. సిబ్బంది వేతనాలను స్తంభింపజేసింది. ఇతర సంస్థలన్నీ దారిలోకి వచ్చినప్పుడు ఇండిగోకు మాత్రమే ఏమిటి సమస్య? గండం గట్టెక్కటానికి గత్యంతరం లేక డీజీసీఏ తన నిబంధనలు సడలించుకోవాల్సి వచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా ఏర్పరిచిన నిబంధనలకే దిక్కులేకపోవటం విషాదం కాదా? బ్లాక్‌మెయిలింగ్‌కు లొంగటం కాదా? ప్రతిదానికీ ప్రైవేటు మంత్రం జపించే పాలకులకు ఇండిగో వ్యవహారం కనువిప్పు కావాలి. సంక్షోభ సమయాల్లో టిక్కెట్ ధరలు పెంచి ప్రయాణికుల జేబులు కొల్లగొడు తున్నా పట్టనట్టుండే ధోరణి ఇండిగో వంటి సంస్థలకు కొమ్ములూ కోరలూ తెచ్చింది. ధిక్కరణకు పురిగొల్పింది. ఉన్న రెండు ప్రధాన విమానయాన సంస్థల్ని సరిచేతగానితనం ఈ పర్యాటక సీజన్‌లో దేశం గా పర్యవేక్షించలేని కేంద్ర విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు పరువు తీసింది. ఈ వ్యవహారంలో జవాబుదారీతనాన్ని నిగ్గు దేల్చి కేంద్రమంత్రితో సహా బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలి.

# కామెరాన్ గ్రీన్‌పై కోట్లాభిషేకం

**ఐపీఎల్ వేలంలో రూ. 25.20 కోట్లకు సొంతం చేసుకున్న కోల్‌కతా**

**లీగ్ చరిత్రలో అత్యధిక మొత్తం అందుకోనున్న విదేశీ ఆటగాడిగా రికార్డు**

**పతిరణ కోసం కూడా రూ.18 కోట్లు వెచ్చించిన కేకేఆర్**

**వేలంలో 77 మందిని ఎంచుకున్న ఫ్రాంచైజీలు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మినీ వేలంలో ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ పంట పండింది. ఊహించినట్లుగా అతను అత్యధిక విలువ పలికాడు. అయితే అంచనాలకు మించి రికార్డు స్థాయిలో రూ. 25.20 కోట్లకు కోల్‌కతా నైట్‌రైడర్స్ గ్రీన్‌ను సొంతం చేసుకోవడం విశేషం. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన విదేశీ ఆటగాడిగా గ్రీన్ నిలిచాడు. వేలానికి ముందు చేతిలో భారీ మొత్తం ఉన్న కేకేఆర్ అదే తరహాలో దానిని ఖర్చు కూడా చేసింది. లంక పేసర్ పతిరణ కోసం రూ. 18 కోట్లు చెల్లించడంతో పాటు ముస్తఫిజుర్ రహమాన్‌ను కూడా రూ. 9.20 కోట్లు ఇచ్చి తమ జట్టులోకి తీసుకుంది. భారత్‌కు ఒక్క మ్యాచ్ కూడా ఆడని 'అన్‌క్యాప్డ్' ప్లేయర్లు ప్రశాంత్ వీర్, కార్తీక్ శర్మ కోసం చెన్నై రూ. 14.20 కోట్ల చొప్పున, కశ్మీర్ పేసర్ ఆఖిబ్ నబీ కోసం ఢిల్లీ రూ.8.40 కోట్లు వెచ్చించడం మంగళవారం వేలంలో హైలైట్‌గా నిలిచిన అంశం. ఓవరాల్‌గా 10 ఫ్రాంచైజీలు కలిపి వేలంలో మొత్తం 77 మంది ఆటగాళ్లను ఎంపిక చేసుకున్నాయి. వీరిలో 29 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు.

అబుదాబి: ఐపీఎల్-2026 కోసం 10 జట్లలో ఉన్న ఖాళీలు పూరించేందుకు నిర్వహించిన మినీ వేలం ఆసక్తికరంగా సాగింది. ఎప్పటిలాగే కొందరు ఆటగాళ్లకు ఊహించని విధంగా అసాధారణ ధర దక్కగా... మరికొందరిని తక్కువ మొత్తానికి జట్లు ఎంచుకున్నాయి. ఇప్పటికే తమకంటూ గుర్తింపు ఉన్న పలువురు క్రికెటర్లు ఎవరూ పట్టించుకోకపోవడంతో 'అన్‌సోల్డ్'గా మిగిలిపోయారు. మెగా వేలంతో పోలిస్తే సాధారణంగా ఆయా జట్ల వద్ద ఎక్కువ మొత్తం అందుబాటులో లేకపోవడంతో పాటు తక్కువ మంది ఆటగాళ్లను తీసుకోవాల్సి ఉండటంతో 'సప్లయ్-డిమాండ్' సూత్రం ప్రకారం సహజంగానే కొందరికి భారీ మొత్తాలు దక్కాయి. ఓవరాల్‌గా 359 మంది ఆటగాళ్లు వేలానికి రాగా, అన్ని జట్లూ కలిపి ఇందు కోసం మొత్తం రూ. 215.45 కోట్లు ఖర్చు చేశాయి.

గ్రీన్ వేలం సాగిందిలా...

వేలంలో నాలుగో ఆటగాడిగా గ్రీన్ పేరు వచ్చింది. ముంబై ముందుగా మొదలు పెట్టగా, ఆ తర్వాత రాజస్తాన్, కోల్‌కతా జత కలిశాయి. రాజస్తాన్, కేకేఆర్ కలిసి దీనిని రూ.13.60 కోట్ల వరకు తీసుకెళ్లాయి. అయితే చెన్నై రూ.13.80 కోట్లు చెప్పడంతో మళ్లీ పోటీ మొదలైంది. రాజస్తాన్ రేసు నుంచి తప్పుకోగా... రెండు జట్ల మధ్య పోటీ సాగింది. చివరకు రూ.25.20 కోట్ల వద్ద కేకేఆర్ ఖాయం చేసుకుంది. పతిరణ కోసం ముందుగా ఢిల్లీ ఆసక్తి చూపించినా, లక్నో, కేకేఆర్ కలిసి పెద్ద మొత్తానికి తీసుకెళ్లాయి. ఆఖరికి పతిరణ కూడా నైట్‌రైడర్స్‌తోనే చేరాడు. ముందుగా పేరు వచ్చినప్పుడు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ లివింగ్‌స్టోన్‌ను ఎవరూ తీసుకోలేదు. అయితే మళ్లీ చివర్లో వచ్చినప్పుడు అతని కోసం మూడు జట్లు కేకేఆర్, లక్నో, సన్‌రైజర్స్ పోటీ పడగా రూ.13 కోట్లతో రైజర్స్ గెలుచుకుంది.

### అన్‌క్యాప్డ్ ఆటగాళ్ల జోరు...

భారీ సిక్సర్లతో ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆకట్టుకున్న రాజస్తాన్‌కు చెందిన వికెట్ కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మ కోసం రూ. 30 లక్షలతో ముంబై బిడ్డింగ్ మొదలు పెట్టింది. అయితే ముంబై, లక్నో తప్పుకున్న తర్వాత కేకేఆర్, చెన్నై వేలాన్ని ముందుకు తీసుకెళ్లాయి. గత ఏడాది చెన్నై టీమ్‌తో కలిసి అతను ప్రాక్టీస్ చేశాడు. రూ.13 కోట్ల వద్ద ముగుస్తున్న దశలో సన్‌రైజర్స్ అడుగు పెట్టింది కానీ చివరకు కార్తీక్ చెన్నై చెంతకే చేరాడు. జడేజా తరహాలో లెఫ్టార్మ్ స్పిన్, దూకుడుగా బ్యాటింగ్ చేయగల ఉత్తరప్రదేశ్ ఆల్‌రౌండర్ ప్రశాంత్ వీర్ కోసం కూడా పోటీ బాగా నడిచింది. మొత్తం ఆరు జట్లు అతడిని తీసుకునే ప్రయత్నంలో విలువను పెంచుతూ వెళ్లడం విశేషం. ఆఖరికి ప్రశాంత్‌ను సీఎస్‌కే తమ జట్టులోకి తీసుకుంది. గత కొంత కాలంగా దేశవాళీ క్రికెట్‌లో సంచలన



బౌలింగ్ ప్రదర్శన కనబరుస్తున్న కశ్మీర్ పేస్ బౌలర్ ఆఖిబ్ నబీ కోసం కూడా జట్లు పోటీ పడ్డాయి. మొదటి నుంచి ఎక్కువ ఆసక్తి కనబరిచిన ఢిల్లీ చివరి వరకు హైదరాబాద్‌తో పోటీ పడి నబీని సొంతం చేసుకుంది.

### అమ్ముడుపోయిన ఆటగాళ్లు వీరే

చెన్నై: కార్తీక్ శర్మ (రూ.14.20 కోట్లు), ప్రశాంత్ వీర్ (రూ.14.20 కోట్లు), రాహుల్ చహర్ (రూ.5.20 కోట్లు), మాట్ హెన్రీ (రూ.2 కోట్లు), అకీల్ హొసీన్ (రూ.2 కోట్లు), మాథ్యూ షార్ట్ (రూ.1.50 కోట్లు), జాక్ ఫౌల్క్స్ (రూ.75 లక్షలు), సర్ఫరాజ్ ఖాన్ (రూ.75 లక్షలు), అమన్ ఖాన్ (రూ.40 లక్షలు).

ఢిల్లీ: ఆఖిబ్ నబీ (రూ.8.40 కోట్లు), నిసాంక (రూ.4 కోట్లు), జేమీసన్ (రూ.2 కోట్లు), ఎన్‌గిడి (రూ.2 కోట్లు), డకెట్ (రూ. 2 కోట్లు), మిల్లర్ (రూ. 2 కోట్లు), పృథ్వీ షా (రూ. 75 లక్షలు), సాహిల్ పరాఖ్ (రూ.30 లక్షలు).

గుజరాత్: హోల్డర్ (రూ.7 కోట్లు), బాంటన్ (రూ. 2 కోట్లు), అశోక్ శర్మ (రూ.90 లక్షలు), ల్యూక్‌వుడ్ (రూ.75 లక్షలు), పృథ్వీరాజ్ (రూ. 30 లక్షలు).

కోల్‌కతా: గ్రీన్ (రూ. 25.20 కోట్లు), పతిరణ (రూ.18 కోట్లు), ముస్తఫిజుర్ (రూ.9.20 కోట్లు), తేజస్వి సింగ్ (రూ.3 కోట్లు), రచిన్ రవీంద్ర (రూ.2 కోట్లు), ఫిన్ అలెన్ (రూ.2 కోట్లు), సీఫెర్ట్ (రూ.1.50 కోట్లు), ఆకాశ్‌దీప్ (రూ.1 కోటి), రాహుల్ త్రిపాఠి (రూ. 75 లక్షలు), ద కా్రమా (రూ.30 లక్షలు), సార్థక్ రంజన్ (రూ.30 లక్షలు), ప్రశాంత్ సోలంకి (రూ.30 లక్షలు), కార్తీక్ త్యాగి (రూ.30 లక్షలు).

లక్నో: ఇన్‌గ్లిస్ (రూ.8.60 కోట్లు), ముకుల్ చౌధరీ (రూ.2.60 కోట్లు), అక్షత్ రఘువంశీ (రూ.2.20 కోట్లు), నోర్జే (రూ. 2 కోట్లు), హసరంగ (రూ. 2 కోట్లు), నమన్ తివారి (రూ.1 కోటి).

ముంబై: డి కాక్ (రూ.1 కోటి), మయాంక్ రావత్ (రూ. 30 లక్షలు), అథర్వ అంకోలేకర్ (రూ. 30 లక్షలు), మొహమ్మద్ ఇజ్‌హార్ (రూ. 30 లక్షలు), దానిశ్ మాలేవర్ (రూ. 30 లక్షలు).

పంజాబ్: ద్వార్‌షుయిస్ (రూ.4.40 కోట్లు), కనోలీ (రూ.3 కోట్లు), నిషాద్ (రూ. 30 లక్షలు), ప్రవీణ్ దూబే (రూ. 30 లక్షలు).

రాజస్తాన్: రవి బిష్ణోయ్ (రూ.7.20 కోట్లు), మిల్నే (రూ.2.40 కోట్లు), రవి సింగ్ (రూ.95 లక్షలు), సుశాంత్ మిశ్రా (రూ.90 లక్షలు), కుల్దీప్ సేన్ (రూ.75 లక్షలు), బ్రిజేశ్ శర్మ (రూ. 30 లక్షలు), పేరాల అమన్‌రావు (రూ. 30 లక్షలు), విఘ్నేశ్ (రూ. 30 లక్షలు), యశ్‌రాజ్ (రూ. 30 లక్షలు).

బెంగళూరు: వెంకటేశ్ అయ్యర్ (రూ. 7 కోట్లు), మంగేశ్ యాదవ్ (రూ.5.20 కోట్లు), డఫీ (రూ.2 కోట్లు), కాక్స్ (రూ.75 లక్షలు), కనిష్క్ (రూ. 30 లక్షలు), విహాన్ (రూ. 30 లక్షలు), విక్కీ (రూ. 30 లక్షలు), సాత్విక్ (రూ. 30 లక్షలు).

హైదరాబాద్: లివింగ్‌స్టోన్ (రూ.13 కోట్లు), జేక్ ఎడ్వర్డ్స్ (రూ.3 కోట్లు), సలీల్ అరోరా (రూ.1.50 కోట్లు), శివమ్ మావి (రూ.75 లక్షలు), ఫులెట్రా (రూ. 30 లక్షలు), ప్రఫుల్ (రూ. 30 లక్షలు), అమిత్ కుమార్ (రూ. 30 లక్షలు), ఓంకార్ (రూ. 30 లక్షలు), సాకిబ్ హుస్సేన్ (రూ. 30 లక్షలు), శివాంగ్ కుమార్ (రూ. 30 లక్షలు).

### వేలంలో అత్యధిక విలువ పలికిన టాప్ ఆటగాళ్లు

1. కామెరాన్ గ్రీన్ (కోల్‌కతా) రూ. 25.20 కోట్లు
2. పతిరణ (కోల్‌కతా) రూ. 18 కోట్లు
3. కార్తీక్ శర్మ (చెన్నై) రూ.14.20 కోట్లు
4. ప్రశాంత్ వీర్ (చెన్నై) రూ. 14.20 కోట్లు
5. లివింగ్‌స్టోన్ (హైదరాబాద్) రూ. 13 కోట్లు
6. ముస్తఫిజుర్ (కోల్‌కతా) రూ. 9.40 కోట్లు
7. జోష్ ఇన్‌గ్లిస్ (లక్నో) రూ. 8.60 కోట్లు
8. ఆఖిబ్ నబీ (ఢిల్లీ) రూ. 8.40 కోట్లు
9. రవి బిష్ణోయ్ (రాజస్తాన్) రూ. 7.20 కోట్లు
10. జేసన్ హోల్డర్ (గుజరాత్) రూ. 7 కోట్లు
11. వెంకటేశ్ అయ్యర్ (బెంగళూరు) రూ. 7 కోట్లు

# ఐరన్ తక్కువగా ఉందా..? అయితే ఈ ఆహారాలను తీసుకోండి..

# రక్తం కూడా వృద్ధి చెందుతుంది..




ఆరోగ్యంగా జీవించాలంటే మన శరీరానికి ఎన్నో పోషకాలు అవసరమవుతూ ఉంటాయి. మన శరీరానికి అవసరమయ్యే పోషకాలల్లో ఐరన్ కూడా ఒకటి. శరీరానికి ఆక్సిజన్ ను సరఫరా చేయడంలో, శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో, మెదడు పనితీరును మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో ఇలా అనేక రకాలుగా ఐరన్ మనకు సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ లోపించడం వల్ల మనం రక్తహీనతతోపాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన కూడా పడాల్సి వస్తుంది. ఈ మధ్య కాలంలో మనలో చాలా మంది శరీరానికి కావల్సిన ఐరన్ ను పొందడానికి ఐరన్ సప్లిమెంట్స్ ను వాడుతున్నారు.

**పాలకూర, కోడిగుడ్లు..**

అయితే సప్లిమెంట్స్ కు బదులుగా ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా శరీరానికి కావల్సినంత ఐరన్ ను పొందవచ్చు. ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో పాలకూర ఒకటి. దీనిని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత ఐరన్ లభిస్తుంది. అలాగే పప్పుదినుసులను తీసుకోవడం వల్ల కూడా శరీరానికి కావల్సిన ఐరన్ తో పాటు ప్రోటీన్ కూడా లభిస్తుంది. అదేవిధంగా కోడిగుడ్డులో కూడా ఎక్కువ మొత్తంలో ఐరన్ ఉంటుంది. కోడిగుడ్డును తీసుకోవడం వల్ల ఐరన్ తో పాటు శరీరానికి కావల్సిన ఇతర పోషకాలు కూడా లభిస్తాయి. శరీరానికి కావల్సిన శక్తిని అందించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి మనకు ఎంతగానో సహాయపడతాయి.

**చేపలు, చికెన్..**




ఐరన్ ఎక్కువగా ఉండే ఆహారాల్లో సాల్మన్ చేపలు కూడా ఒకటి. వీటిలో ఐరన్ తో పాటు ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. ఇక చికెన్ లో కూడా తగిన మొత్తంలో ఐరన్ ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల ఐరన్ తో పాటు ప్రోటీన్ కూడా లభిస్తుంది. చికెన్ తోపాటు మటన్ వంటి ఆహారాల్లో కూడా ఎక్కువ మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఐరన్ లోపంతో బాధపడే వారు కినోవా ధాన్యాన్ని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. వీటిలో అధిక మొత్తంలో ఐరన్ తో పాటు అమైనో యాసిడ్లు కూడా ఉంటాయి. కినోవా ధాన్యాన్ని ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభించడంతో పాటు బరువు కూడా అదుపులో ఉంటుంది.

**శనగలు..**

సోయాటోఫులో కూడా అధిక మొత్తంలో ఐరన్ ఉంటుంది. మాంసాహారం తీసుకోని వారు సోయాటోఫును తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ఐరన్ లభిస్తుంది. ఇక శనగలల్లో కూడా అధిక మొత్తంలో ఐరన్ ఉంటుందని చెప్పవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. ఈ విధంగా ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన ఐరన్ సహజంగా లభిస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. రక్తహీనత సమస్యలు రాకుండా ఉంటాయి.

# మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే అరికెలు..
## వీటిని తినకపోతే మీరు ఈ లాభాలను కోల్పోతారు..



ఆరోగ్యంగా ఉండేందుకు ప్రస్తుతం చాలా మంది మిల్లెట్స్‌ను తింటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. చిరు ధాన్యాలు అనగానే చాలా మంది రాగులు, జొన్నలు, సజ్జలు అని గుర్తుంచుకుంటారు. కానీ వీటిల్లో ఇంకా అనేక రకాలు ఉన్నాయి. అవి కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇక చిరు ధాన్యాల్లో ఒకటైన అరికెలను కూడా మనం తినవచ్చు. వీటినే కోడో మిల్లెట్స్ అని కూడా పిలుస్తారు. పూర్వం అరికెలను కూడా ఎక్కువగానే తినేవారు. వీటితో జావ, ఉప్మా, అన్నం వంటివి వండి తినవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అనేక పోషకాలను మనకు అందిస్తాయి. ఈ క్రమంలోనే అరికెలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

**జీర్ణ వ్యవస్థకు..**

అరికెలను తినడం వల్ల ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అరికెలు ప్రీబయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. అంటే వీటిని తింటుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. షుగర్ ఉన్నవారికి కూడా ఇవి ఎంతో మేలు చేస్తాయి. అరికెల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇది షుగర్ ఉన్నవారికి ఉపయోగపడే విషయం. అలాగే టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు వీటిని తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంటుంది.

**గుండె ఆరోగ్యానికి..**

అరికెలను తింటుంటే యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. వీటిల్లో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అరికెలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. అందువల్ల వీటిని తింటుంటే ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. వీటి వల్ల కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మోకాళ్ల నొప్పులను సైతం తగ్గించుకోవచ్చు. అలాగే ఔట్ ఉన్నవారు ఉపశమనం పొందవచ్చు.

**కొలెస్ట్రాల్ స్థాయిలకు..**

అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. వీటిని తింటే మెగ్నిషియం అధికంగా లభిస్తుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. రక్త సరఫరా నియంత్రణలో ఉండేలా చేస్తుంది. అరికెలలో ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. దీని వల్ల హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా అరికెలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# అసలు ఎందుకీ వేలం?..
# పన్నెండు ప్రాథమిక అంశాలు

క్రికెట్ వర్గాల్లో ప్రజలు ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 వేలమే హాట్‌టాపిక్. అబుదాబి వేదికగా మంగళవారం వేలం పాటకు రంగం సిద్ధమైంది. అన్ని ఫ్రాంఛైజీలలో కలిపి మొత్తం 77 ఖాళీలు ఉండగా.. 359 మంది క్రికెటర్లు పోటీలో ఉన్నారు. ఇంతకీ అసలు ఈ వేలంపాట ఎందుకు నిర్వహిస్తారు? ఆటగాళ్లను మార్చుకోకుండా.. ఆక్షన్ ద్వారానే ఎందుకు కొనుగోలు చేస్తారు? బిడ్డింగ్ ఎలా జరుగుతుంది? తదితర పన్నెండు ఆసక్తికర అంశాలు ఈ సందర్భంగా తెలుసుకుందాం!

ఎందుకీ ఐపీఎల్ వేలం?

లీగ్‌లో భాగమైన పది ఫ్రాంఛైజీలు.. వచ్చే సీజన్‌కు గానూ తమ జట్లను నిర్మించుకోవడం, పటిష్టం చేసుకోవడం కోసం బిడ్లు వేస్తాయి. తమ పర్సులో ఉన్న మొత్తం ద్వారా వేలంలో అందుబాటులో ఉ?న్న ఆటగాళ్లను కొనుగోలు చేస్తాయి.

వేలం ఎవరు నిర్వహిస్తారు?

భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈ వేలాన్ని నిర్వహిస్తుంది. ఇండిపెండెంట్ ఆక్షనీర్ వేలంపాట పాడతారు. నిబంధనలకు అనుగుణంగా బిడ్లను పూర్తి చేసేలా చూసుకుంటారు. తొలుత పురుషులు మాత్రమే ఐపీఎల్ ఆక్షనీర్లగా ఉండగా.. గత కొంతకాలంగా మల్లికా సాగర్ ఆక్షనీర్‌గా సత్తా చాటుతున్నారు.

వేలానికి బదులు సింపుల్‌గా ఆటగాళ్లను మార్చుకోవచ్చా?

ఫ్రాంఛైజీ మధ్య పోటీతత్వం, సమాన అవకాశాలు దక్కాలంటే వేలం నిర్వహణ తప్పనిసరి. పర్సులో అధిక మొత్తం కలిగిన ఫ్రాంఛైజీలు తొలుత టాప్ ప్లేయర్లందరినీ సొంతం చేసుకుంటే.. మిగతా ఫ్రాంఛైజీల జట్లకు నష్టం వాటిల్లే అవకాశం ఉంటుంది. అందుకే వేలం ద్వారానే ఆటగాళ్లను సొంతం చేసుకోవడం జరుగుతుంది. అయితే, ట్రేడింగ్ ద్వారా వేలానికి ముందు ఆటగాళ్లను మార్చుకునే వెసలుబాటు కూడా ఉంటుంది. తమ దేశ క్రికెట్ బోర్డుల అనుమతితో ఆయా దేశాల ఆటగాళ్లు ఐపీఎల్ వేలంలో కనీస ధరతో తమ పేరును నమోదు చేసుకుంటారు. ఈ క్రమంలో ఫ్రాంఛైజీలు తమకు ఆసక్తి ఉన్న ప్లేయర్ల జాబితాను సమర్పించిన తర్వాత.. అధికారికంగా ఆటగాళ్లు వేలం బరిలో నిలుస్తారు. రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరు ఆక్షన్ పూల్‌లోకి రాలేరు.

కనీస ధర అంటే ఏమిటి?

ఓ ఆటగాడు తన స్థాయికి తగిన రీతిలో కనీస ధరతో వేలంలో నమోదు చేసుకుంటాడు. అన్‌క్యాప్డ్ ప్లేయర్లు సాధారణంగా రూ. 20 లక్షలతో వేలంలోకి వస్తారు. నిజానికి వేలంలో వివిధ స్లాబులు ఉంటాయి. అయితే, కనీస ధర ఎక్కువగా ఉన్న ఆటగాళ్లు (సాధారణంగా రూ. 2 కోట్లతో స్టార్లు మాత్రమే ఉంటారు) సెలక్షన్ గ్యారెంటీ అనేమీ ఉండదు. ఫామ్ దృష్ట్యా ఫ్రాంఛైజీలు ఒక్కోసారి కనీస ధర అత్యంత తక్కువగా ఉన్న ఆటగాళ్లను కూడా కొనుగోలు చేస్తాయి. అదే విధంగా తమ జట్టుకు అవసరమైన నైపుణ్యాలు కలిగి ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తాయి. అంతేకాదు ఆటగాడి వయసు కూడా ఇక్కడ కీలకమే.

బిడ్డింగ్ వర్క్ ఎలా జరుగుతుంది?

ఆక్షనీర్ ఆటగాడి పేరు చదవగానే.. సదరు ప్లేయర్‌పై ఆసక్తి ఉన్న ఫ్రాంఛైజీలు తమ పెడల్స్‌ను ఎత్తుతాయి. ఆటగాడిని దక్కించుకోవాలని భావిస్తే ఇతర ఫ్రాంఛైజీలతో పోటీపడుతూ ధరను పెంచుతూ పోతాయి. ఆఖరికి మిగతా వారితో పోలిస్తే అధిక ధర పలికిన ఫ్రాంఛైజీకే ప్లేయర్ దక్కుతాడు.

పర్సు విలువ సమానమేనా?

లీగ్‌లోని ప్రతి ఫ్రాంఛైజీ పర్సు విలువ సమానంగానే ఉంటుంది. తమకు కేటాయించిన మొత్తం నుంచే ఫ్రాంఛైజీలు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అంతకంటే ఒక్క రూపాయి కూడా ఎక్కువ ఖర్చు పెట్టడానికి వీల్లేదు. అదే విధంగా విదేశీ ప్లేయర్ల సంఖ్యకు కూడా ఓ పరిమితి ఉంటుంది.

రిటెన్షన్, రిలీజ్‌లు!

వేలానికి ముందు తాము అట్టిపెట్టుకోవాలనుకునే ఆటగాళ్ల జాబితాను ఫ్రాంఛైజీలు నిర్ణీత గడువులోగా సమర్పిస్తాయి. అదే విధంగా.. తమకు అవసరం లేదనుకున్న ఆటగాళ్లను వేలంలోకి వదులుతాయి. ఈ క్రమంలో పర్సులో మిగిలిన మొత్తం ఆధారంగా వేలంలో తమ వ్యూహాలను అమలు చేస్తాయి. అయితే, రిలీజ్ చేసిన ఆటగాడిని తిరిగి దక్కించుకునేందుకు రైట్ టు మ్యాచ్ (%=వీ%) నిబంధన ద్వారా ఫ్రాంఛైజీలకు వెసలుబాటు ఉంటుంది. అంటే.. తాము వదిలేసిన ఆటగాడు సరసమైన ధరకే తిరిగి తమకు దొరికే క్రమంలో.. ఇతర ఫ్రాంఛైజీ ఎంత మొత్తమైతే చెల్లిస్తుందో అదే ధరకు అతడిని తిరిగి తాము కొనుగోలు చేసుకోవచ్చు.

మినీ వేలం అంటే?

జట్లలో స్వల్ప మార్పుల నిమిత్తం నిర్వహించేదే మినీ వేలం. రీషఫిల్‌లో భాగంగా ఫ్రాంఛైజీలు డెత్ ఓవర్ బౌలర్లు, పవర్ హిట్టర్లు, మణికట్టు స్పిన్నర్లు.. వంటి కచ్చితమైన నైపుణ్యాలున్న కొంతమంది ఆటగాళ్ల కోసం పోటీపడతాయి.

అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు కూడా భారీ మొత్తం ఎలా?

అద్భుతమైన నైపుణ్యాలు కలిగి ఉండి.. తమ జట్టులో ఇమిడిపోతాడనుకుంటే అన్‌క్యాప్డ్ ప్లేయర్లను సైతం ఫ్రాంఛైజీలు భారీ మొత్తం వెచ్చించేందుకు వెనుకాడవు. ముఖ్యంగా ఇలాంటి యువ ఆటగాళ్లపై ఫ్రాంఛైజీలు ఎక్కువ ఆసక్తి చూపిస్తాయి. తద్వారా వారిని తమ జట్టులో దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం భాగం చేసుకునే వీలు కలుగుతుంది.

ఇందుకు రాజస్తాన్ రాయల్స్ గతేడాది మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీ అనే పద్నాలుగేళ్ల పిల్లాడిని రూ. 1.10 కోట్లకు కొనడం నిదర్శనం. అందుకు తగ్గట్లే విధ్వంసకర శతకంతో ఈ చిచ్చరపిడుగు సత్తా చాటాడు.

అమ్ముడుపోకుండా ఉంటారెందుకు?

ఫామ్‌లేమి, ఆటలో నిలకడలేకపోడం.. కనీస ధర అర్హత కంటే అధికంగా ఉందని ఫ్రాంఛైజీలు భావించడం వల్ల కొంతమంది ఆటగాళ్లు అమ్ముడుపోకుండా మిగిలిపోతారు. ఆటగాడి వయసు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కూడా ఆటగాళ్ల కొనుగోలు అంశాన్ని ప్రభావితం చేశాయి.

మరి ఆ ఆటగాడి పరిస్థితి ఏమిటి?

తొలి రౌండ్లలో అమ్ముడుపోకుండా మిగిలి పోయిన ఆటగాడు.. ఫ్రాంఛైజీల ఆసక్తి దృష్ట్యా తదుపరి ఆక్సిలెరేటెడ్ రౌండ్‌లో వేలంలోకి వస్తారు. అప్పటికీ అమ్ముడుపోకుండా ఉంటే.. ఎవరైనా ఆటగాడు గాయపడితే అతడి స్థానంలో వీరిని ఏ ఫ్రాంఛైజీ అయినా రీప్లేస్‌మెంట్‌గా తీసుకుంటుంది. అదీ జరగదలేదంటే.. ఆసారికి సదరు ప్లేయర్ ఐపీఎల్‌లో భాగం కాదు. ఇక ఐపీఎల్ మ్యాచ్‌లకు ఎంత క్రేజ్ ఉందో.. వేలానికి కూడా అంతే ఆదరణ ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తమ అభిమాన ఆటగాడు, జట్ల కూర్పు తదితర అంశాల దృష్ట్యా క్రికెట్ ప్రేమికులు వేలం పూర్తయ్యేవరకు స్క్రీన్లకే అతుక్కుపోతారనడంలో అతిశయోక్తిలేదు.



CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Ranganaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889